RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 354 | ఎడిటర్ : బి. వెంకటేశం | మంగళవారం, ఏప్రిల్, 1, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## మతాల మధ్య... కేంద్రం చిచ్చు



### నల్ల బ్యాడ్జీలతో రంజాన్ ప్రార్థనలు చేసిన ముస్లింలు

**కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో ముస్లింల నిరసన**

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టనున్న వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన

మతాల మధ్య కేంద్రం చిచ్చు పెడుతోందని మండిపాటు

**హైదరాబాద్,మార్చి,31,తెలంగాణ పత్రిక:**
తెలంగాణ వ్యాప్తంగా రంజాన్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపు కుంటున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలో ఈద్గాల వద్ద ముస్లింలు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రార్థనలు చేశారు. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ వారు ఈ విధంగా నిరసనను వ్యక్తం చేశారు. కేంద్రం తీసుకురావా లనుకుంటున్న వక్ఫ్‌వ్యతిరేక బిల్లును దేశంలోనిరాజకీయ పార్టీలు వ్యతిరేకించాలనిఈ సందర్భంగా వారుకోరారు. మతాల మధ్యచిచ్చు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. వక్ఫ్ బోర్డు ఆస్తులను స్వాధీనం చేసుకునే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. చంద్రుగొండ,మహ్మద్ నగర్, తిప్పనపల్లి ఈద్గాల వద్ద ఈ మేరకు ముస్లింలు నిరసన వ్యక్తం చేశారు.

## తెలంగాణ కేబినెట్ విస్తరణకు

# సర్వం సిద్ధం..!

**- కొత్త మంత్రుల ఎంపికపై ఉత్కంఠ**
**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్ భేటీ**

**హైదరాబాద్,మార్చి,31,తెలంగాణ పత్రిక:**
తెలంగాణ తెలంగాణలో కేబినెట్ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే ఆశావహుల జాబితాను కాంగ్రెస్ హైకమాండ్‌కు పంపినట్లు సమాచారం. హైకమాండ్ పరిశీలన అనంతరం తుది నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను ప్రత్యేకంగా కలుసుకుని మంత్రివర్గ విస్తరణపై అధికారికంగా సమాచారం అందించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ ప్రక్రియలో భాగంగా వచ్చే నెల 3వ తేదీన నలుగురు కొత్త మంత్రులు కేబినెట్‌లో చేరే అవకాశముందని తెలుస్తోంది. ఇక, కేబినెట్ విస్తరణపై కాంగ్రెస్ శ్రేణుల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది.
ముఖ్యంగా,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిచేసిన వ్యాఖ్యలు మరిన్ని అనుమానాలకుతావిస్తున్నాయి. సోమవారం తెలంగాణ నుంచి ఫిలిప్పీన్స్ కు బియ్యం ఎగుమతులను ప్రారంభించిన ఆయన, కేబినెట్ విస్తరణపై మీడియా ప్రశ్నించగా,తనకు ఈవిషయమై ఎలాంటిసమాచారం లేదని షాకింగ్ వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ విస్తరణను అధిష్టానం ఖరారు చేసినవేళ,స్వయంగా ఓ మంత్రి దీనిపై అవగాహన లేదని చెప్పడం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కొత్తగా మంత్రివర్గంలోకి చేరే నేతల విషయానికొస్తే, కాంగ్రెస్ వర్గాల సమాచారం మేరకు నలుగురికి అవకాశం లభించే అవకాశముంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి సుదర్శన్ రెడ్డి, నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మహబూబ్ నగర్ జిల్లా నుంచి వాకిటి శ్రీహరి, ఆదిలాబాద్ జిల్లా నుంచి గడ్డం వివేక్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. అయితే, తుది నిర్ణయానికి ముందు వీరి జాబితాలో మార్పులు చోటుచేసుకుంటా యా? లేక హైకమాండ్ ఇప్పటికే ఖరారు చేసిన అభ్యర్థులను ప్రకటిస్తుందా? అనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. ఇక, కేబినెట్‌లో ప్రాతినిధ్యం కల్పించే విషయంలో భౌగోళిక సమతుల్యత పాటించాలనే ఆలోచనలో పార్టీ ఉన్నట్లు తెలుస్తోంది.



### రాజీవ్ యువ వికాసం పథకం

## దరఖాస్తుల గడువు పొడిగింపు..!

**ఏప్రిల్ 14వ తేదీ వరకు గడువు పొడిగింపు**
**ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని భట్టివిక్రమార్క ఆదేశం**
**వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, సీఎస్,కలెక్టర్లు**



**హైదరాబాద్,మార్చి,31,తెలంగాణ పత్రిక:**
తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు శుభవార్త తెలిపింది. ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'రాజీవ్ యువ వికాసం' పథకం దరఖాస్తు గడువును పొడిగించింది. గతంలో ఏప్రిల్ 5వ తేదీవరకు ఉన్న గడువును ఏప్రిల్ 14 వరకు పొడిగిస్తూ ని ర్ణయం తీసుకుంది. ఈ పథకం అమలు తీరుపై ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టివిక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారుల తో మాట్లాడారు. పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మంత్రి శ్రీధర్ బాబు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పలువురు కలెక్టర్లు పాల్గొన్నారు. రాజీవ్ యువ వికాసంపథకం కింద లబ్ధిదా రులకు ప్రయోజనంచేకూర్చే ఒదుకు ప్రభుత్వం యూనిట్ల విలువ ఆధారంగా రుణాలను మూడు కేటగిరీ లుగా విభజించింది. కేటగిరీ-1కింద రూ. 1లక్ష, కేటగిరీ-2 కింద రూ. 2 లక్షలు, కేటగిరీ-3 కింద రూ.3 లక్షల రుణాలను అంద జేయ నుండగా,వరుసగా 80 శాతం, 70 శాతం, 60 శాతం రాయితీ లభిస్తుంది.



## ఢిల్లీలో విద్యుత్ కోతలు పెరిగాయి..

**- బీజేపీపై మాజీ సీఎం ఫైర్**

**న్యూఢిల్లీ,మార్చి 31:**
దేశ రాజధాని ఢిల్లీలో కొత్తగా ఏర్పడిన బీజేపీ ప్రభు త్వంపై ఆమ్ ఆద్మీ పార్టీ నాయకురాలు, మాజీ ముఖ్యమంత్రి అతిషి తీవ్ర విమర్శలు గుప్పించారు. కమలం సర్కార్ వచ్చిన వెంటనే హస్తినాలో విద్యుత్ కోతలు ప్రారంభమయ్యాయని అన్నారు. ఆప్ ప్రభుత్వ హయాంలో ఢిల్లీ ప్రజలు ఇన్వర్టర్లు, జనరేటర్లను మరచిపోయారని పేర్కొన్నారు. కానీ, బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఢిల్లీలో చాలా సేపు కరెంట్ కోతలు కొనసాగుతున్నాయని చెప్పుకొచ్చింది. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయి.. దీని వల్ల విద్యుత్ డిమాండ్ కూడా పెరుగుతుందని ప్రభుత్వం గుర్తించ డం లేదని అతిషి ఎద్దేవా చేసింది.అయితే, గత సంవత్సరం ఈ రికార్డు 8,656 మెగావాట్లకు చేరు కోగా.. ఈసారి దీని డిమాండ్ తొమ్మిది వేల మెగావాట్లకు మించి చేరుకుంటుందని మాజీ సీఎం అతిషి తెలిపింది.

### మయన్మార్ భూవిలయం.. ప్రార్థనలు చేస్తూనే 700 మంది సజీవ సమాధి

థాయ్‌లాండ్: గతవారం మయన్మామర్ , థాయ్‌లాండ్‌లో సంభవించిన భారీ భూకంపాలు పెను విషాదాన్ని మిగిల్చిన సంగతి తెలిసిందే. మయన్మార్‌లో భూవిలయానికి సంబంధించి మరిన్ని విషయాలు వెలుగు లోకి వచ్చాయి. రంజాన్ శుక్రవారం వేళ ముస్లింలు పార్థనలు చేస్తుండగా ఈ విపత్తు చోటు చేసుకోవడంతో దేశ వ్యాప్తంగా 700 మంది శిథిలాల కింద సజీవ సమాధి అయినట్టు తెలుస్తోంది. ఈమేరకు అక్కడి ముస్లిం ఆర్గనైజేషన్ సోమవారం వివరాలు వెల్లడించింది. మయన్మార్ లోని రెండో పెద్ద నగరమైన మాండలేలో గత శుక్రవారం 7.7 తీవ్రతతో భూకంపం సంభవించిన సంగతి తెలిసిందే.



### హెచ్‌సీఏ వివాదంపై...

# సీఎం సీరియస్..

## విజిలెన్స్ విచారణకు ఆదేశం

**హైదరాబాద్,మార్చి,31,తెలంగాణ పత్రిక:**
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, సన్ రైజర్స్ హైదరాబాద్యాజమాన్యం మధ్య నెలకొన్న వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. యాజమాన్యాన్ని వేధింపులకు గురిచేసినపై సీరియస్ అయ్యారు. ఈ అంశంపై ఇప్పటికే వివరాలు సేకరించిన సీఎం.. దీనిపై విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. దర్యాప్తు తర్వాత కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇలాంటి చర్యలను ఉపేక్షించేది లేదని మండిపడ్డారు. ఇదిలా ఉండగా.. 'పన్నెండేళ్లుగా హెచ్‌సీఏతో కలిసి పనిచేస్తున్నాం.. కానీ, గత రెండు సీజన్ల నుంచి తమకు చాలా వేధింపులు ఎదురవుతున్నాయి. ఒప్పందం ప్రకారం ఉప్పల్ స్టేడియంలో మ్యాచ్ జరిగే సమయంలో హెచ్‌సీఏకు 10శాతం (3900) కాంప్లిమెంటరీ టికెట్లు కేటాయిస్తున్నాం.. 50సీట్ల సామర్థ్యం ఉన్న ఎఫ్12ఏ కార్పొరేట్ బాక్స్ టికెట్లు కూడా ఇస్తున్నాం.



దీనిపై తర్వాత మాట్లాడుకుందామని చెప్పినా వినడం లేదు. టికెట్లు ఇస్తేగానీ బాక్స్‌లు తెరవమంటూ బెదిరింపులకు గురిచేస్తున్నారు. ఈ వేధింపులు భరించడం మా వల్ల కాదు.. హైదరాబాద్ నుంచి వెళ్లిపోతాం' అంటూ ఇటీవల సన్ రైజర్స్ జనరల్ మేనేజర్ శ్రీనాథ్ లేఖ విడుదల చేశారు. తాజాగా దీనిపై సీఎం రేవంత్ స్పందిస్తూ విచారణకు ఆదేశించారు.

### హెచ్‌సియూ భూములు అమ్మడానికి

# ప్రభుత్వానికి ఎందుకు ఆరాటం



## సెంట్రల్ యూనివర్సిటీ వల్ల ఆ ప్రాంతం చాలా అభివృద్ధి చెందింది: కేటీఆర్

**హైదరాబాద్,మార్చి 31,తెలంగాణ పత్రిక:**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వివాదం రాజకీయ మలుపు తీసుకుం టోంది. ఈ అంశంపై విద్యార్థుల ఆందోళనలతో పాటు రాజకీయ నాయకుల ప్రస్తావ నలు పెరుగుతున్నాయి. తాజాగా, తెలంగాణ భవన్‌లోవిద్యార్థులతో మాజీ మంత్రి కేటీఆర్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో విద్యార్థులు తమ ఆందోళనలను వ్యక్తం చేయగా, కేటీఆర్ ప్రభుత్వ వైఖరిపై విమర్శలు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, భూములు అమ్మడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అంత ఆరాటపడు తుంది?"అని ప్రశ్నించారు. ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, "సెంట్రల్ యూనివ ర్సిటీ వల్ల ఆ ప్రాంతం అభివృద్ధి చెందింది. కానీ, ఇప్పుడు ప్రభుత్వం వేలం వేయాల ని చూస్తోంది" అని పేర్కొన్నారు. 2003లో అప్పటి ప్రభుత్వం అనే సంస్థకు ల్యాండ్ కేటాయించిందని కేటీఆర్ గుర్తు చేశారు. స్పోర్ట్స్ సిటీ అభివృద్ధి కోసం అప్పట్లో భూమి ఇచ్చారని, కానీ ఇప్పుడు వేలం వేయాలనుకోవడం సరైన విధానం కాదని ఆయన అ భిప్రాయపడ్డారు. "ఫ్యూచర్ సిటీ కోసం 45 వేల ఎకరాలను అమ్ముతామని చెబుతున్నారు, మరి ఈ 400 ఎకరాలను వదిలేస్తే ఏమవుతుంది?" అని ప్రశ్నించారు.

## తెలంగాణలో ఏప్రిల్ నుంచి వృద్ధులకు ఐదు లక్షల ఆరోగ్య బీమా..

**- రాష్ట్రంలో అందుబాటులోకి రానున్న కేంద్ర ప్రభుత్వ పథకం**
**- ఆధార్ కార్డులో 70 ఏండ్ల వయసు ఉంటే చాలు**
**- ఆరోగ్యశ్రీ, పీఎంజేఏవై ద్వారా లబ్ధిపొందుతున్నవారూ అర్హులే**

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 31, తెలంగాణ పత్రిక): ఆయుష్మాన్ భారత్ వయో వందన స్కీమ్ ఏప్రిల్ నుంచి రాష్ట్రంలో అమలులోకి రానుంది. ఈ పథకం ద్వారా70 ఏండ్లు పైబడిన వృద్ధులకు కేంద్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల వరకు ఆరోగ్య బీమా అందించనుంది. ఈ స్కీమ్ అమలుకు సంబంధించి రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు నెట్ వర్క్ హాస్పిటల్స్ కు తాజాగా ఆదేశాలు జారీ చేశారు. ఆర్థిక పరిమితులతో ఎలాంటి సంబంధం లేకుండా ఆధార్ కార్డులో ఉన్న వయసు ఆధారంగా కుటుంబంలోని వయోవృద్ధులు ఐదు లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం పొందవచ్చు. ట్రీట్మెంట్, సర్జరీలు, హాస్పిటాలిటీ, మెడిసిన్ ఖర్చులన్నీ కలిపి ఐదు లక్షల దాకా ఫ్రీగా అందుతాయి. సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ (సీజీహెచ్ఎస్) లేదా ఇతర ప్రభుత్వ హెల్త్ స్కీమ్‌ల ద్వారా ప్రయోజనం పొందుతున్న వారు సైతం ఆయుష్మాన్ వయో వందనకు అర్హులే అవుతారు. ప్రైవేట్ హెల్త్ ఇన్సూరెన్స్ ఉన్నవారు ఈ స్కీమ్ కింద కూడా ప్రయోజనం పొందొచ్చు. ఆయుష్మాన్ వయో వందన పథకాన్ని దేశంలో చాలా రాష్ట్రాలు ఇప్పటికే అమలు చేస్తున్నాయి. ఏప్రిల్ 1నుంచి తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలులోకి రానుంది.

**- వయసు ఒక్కటే ప్రామాణికం..**

ఈ స్కీమ్ కు వయసు ఒక్కటే ప్రామాణికంగా తీసుకుంటున్నారు. 70 ఏండ్లు పైబడిన సీనియర్ సిటిజన్స్ ఆయుష్మాన్ భారత్ వయో వందన కార్డు పొందడానికి అర్హులు. ఆయుష్మాన్ మొబైల్ యాప్ ద్వారా ఈకేవైసీ పూర్తి చేయాల్సి ఉంటుంది. లేదంటే నెట్ వర్క్ హాస్పిటల్స్ ఆరోగ్య మిత్ర సిబ్బందికి ఆధార్ కార్డు వివరాలు అందిస్తే రిజిస్టర్ చేసి కార్డును అందిస్తారు. పీఎంజేఏవై కింద కేవలం ఆర్థికంగా



వెనుకబడిన వారికి మాత్రమే ఇన్సూరెన్స్ కవరేజ్ పొందడానికి వీలుండగా, ఆయుష్మాన్ భారత్ వయో వందన స్కీమ్ ద్వారా 70 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయసున్న వారు ఎవరైనా ప్రయోజనం పొందొచ్చు.

**- ఆయుష్మాన్ భారత్ లో 416 నెట్ వర్క్ హాస్పిటల్స్..**

ఆయుష్మాన్ వయో వందన కార్డులు ఉన్నవారు ప్రభుత్వ హాస్పిటల్స్, ఎంప్యానెట్ అయి ఉన్న ప్రైవేట్ హాస్పిటల్స్‌లో ఫ్రీగాచికిత్స పొందొచ్చు. ఇప్పటికే ఉన్న రోగాలకు కూడా చికిత్స పొందొచ్చు. డయాబెటిస్, హైపర్ టెన్షన్ వంటి తీవ్రమైన రోగాలకూ ఈ స్కీమ్ ద్వారా ట్రీట్‌మెంట్ తీసుకోవచ్చు. రాష్ట్రంలో 416 ప్రైవేట్ హాస్పిటల్స్ ఆయుష్మాన్ భారత్ స్కీమ్‌తో ఎంప్యానెల్ అయి ఉన్నాయి. ఈహాస్పిటల్స్ లో వయో వందన కార్డు కలిగినవారు వైద్య సేవలను పొందవచ్చు. హైదరాబా ద్ జిల్లాలోనే 66 ప్రైవేట్ హాస్పిటల్స్ ఉండగా,రంగారెడ్డి జిల్లాలో 49, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో 47 హాస్పిటల్స్ నెట్ వర్క్ లో ఉన్నాయి. రాష్ట్రం మొత్తంగా 1017 ప్రభుత్వ హాస్పిటల్స్ లో కూడా ఈ సేవలను సీనియర్ సిటిజన్స్ పొందవచ్చు.

## ఏడుపాయల వన దుర్గామాత ను దర్శించుకున్న జిల్లా కలెక్టర్ దంపతులు..

మెదక్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 31,, (తెలంగాణ పత్రిక),: ఆదివారం ఏడుపాయల వనదుర్గా మాత అమ్మవారిని దర్శించుకోవడానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులకు ఆలయ అర్చకులు వేదమంత్రాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం అమ్మవారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.మన పండుగలు ఆచారాలు సంప్రదాయాల వెనుక ఎంతో శాస్త్రీయత దాగి ఉంటుందని ఉగాది పండుగ ఇది వసంతకాలం రాకను కూడా ప్రభావితం చేస్తుందనిఆరోగ్యపరంగా చూస్తే వసంత ఋతువు ప్రారంభంలో వచ్చే కొన్ని రకాల వ్యాధులకు విరుగుడు ఈ వేపపువ్వ వేసి చేసిన ఉగాది పచ్చడి. వసంత ఋతువు ప్రారంభంలో వచ్చే ఈ ఉగాది పండుగను ప్రధానంగా ప్రకృతి పండుగగా తెలుగు ప్రజలు భావిస్తారని తెలిపారు. అదనపు కలెక్టర్ నగేష్ కుటుంబ సమేతంగా ఏడుపాయల వనదుర్గ అమ్మవారిని



దర్శించుకున్నారు అమ్మవారి దర్శనానంతరం తీర్థ ప్రసాదాల స్వీకరించి ఆలయ విశిష్టత గురించి నిర్వాహకులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు...

## ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు



సదాశివపేట,మార్చి 31,( తెలంగాణ పత్రిక )సదాశివపేట పట్టణంలోని పి. ఎం. ఆర్ గణేష్ మండపంలో ఏర్పాటు చేసిన శ్రీ విశ్వవసునామ సంవత్సర ఉగాది ని పురస్కరించుకొని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పులి మామిడి రాజు ఆధ్వర్యంలో శ్రీ ఈశ్వర మార్కండేయ దేవస్థానం పురోహితులు శ్రీ మహేశ్వర్ అర్చకుల వారిచే పంచాంగ శ్రవణం నిర్వహించడం జరిగింది. ఈ సంవత్సరం అన్ని రంగాల వారు అభివృద్ధి చెందుతారని, ఆదివారము నాడు ఉగాది వచ్చి న్నందున సూర్యుడు అధిపతిగా, రాజుగా ఉంటాడని, మంత్రిగా చంద్రుడు ఉండడం వలన తెల్లని పంటలు అనగా పత్తి గాని, కుసుమలు, నువ్వులు, అదేవిధంగా ఎర్రని దాన్యములు గోధుమలు, కందులు, ఆవాలు లాంటి పంటలు సమృద్ధిగా పండుతాయని వివరించారు. బంగారం ధరలు పెరుగు తాయన్నారు. సకాలంలో వర్షాలు పడతాయన్నారు. రాజకీయంగా కేంద్రంలో గాని, రాష్టంలో గాని బాగుంటుందని, దేశ కీర్తి ప్రతిష్టలు మరింతగా పెరుగుతాయని, క్రీడలలో, పరిశోధనలలో భారతదేశం మరింత ప్రఖ్యాతి చెందుతుందన్నారు. తదుపరి పులిమామిడి రాజు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి విశ్వసునామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో 12వ వార్డు ప్రజలు, ఉషా కిరణ్ యూత్ సభ్యులు మరియు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు:- జిల్లా యస్.పి.



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్, 31 తెలంగాణ పత్రిక :జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు ఏప్రిల్ 1వ తేది నుండి 30 వరకు జిల్లా వ్యాప్తంగా 30, 30 (ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున పోలీసుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు వివిధ ప్రజా సంఘాల నాయకులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజాధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా జిల్లా ఎస్పి సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబం ధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## మంగళపర్తి ఈద్గా వద్ద ఘనంగా రంజాన్ వేడుకలు



వెల్దుర్తి మార్చ్ 31 తెలంగాణ పత్రికమెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మంగల్ పర్తి ఈద్గా వద్ద సోమవారం ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తున్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా 40 రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలు ఆదివారం నెలవంక దర్శనం ఇవ్వడంతో సోమవారం రంజాన్ పండుగ నిర్వహిస్తున్నారు. మండల పరిధిలోని మన్నేవారి జలాల్పూర్, అందుల పల్లి, యశ్వంత్ రావు పేట గ్రామాలకు చెందిన ముస్లింలు మంగల్ పర్తి ఈదుగా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిస్తున్నారు. మత పెద్దల సమక్షంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన అనంతరం ఒకరికి ఒకరు ఆ లింగణం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రతి సంవత్సరం రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని ఈద్గా అధ్యక్షులు మహమ్మద్ షఫీ, ఉపాధ్యక్షులు హిమాముద్దీన్ తెలిపారు

## నిరుపేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్



చిన్నకోడూరు, మార్చి 31, (తెలంగాణ పత్రిక): సీఎం సహాయనిది నుండి అందించే ఆర్థిక సహాయం నిరుపేద కుటుంబాలాకు వరం లాంటిదని చిన్నకోడూరు మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ అన్నారు. చిన్నకోడూరు మండలంలోని కమ్మర్లపల్లి గ్రామానికి చెందిన బైకెన్ లచ్చవ్వకు సీఎం సహాయనిది చెక్కును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే నిరుపేద కుటుంబలు అభివృద్ధి చెందుతాయానీ కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సందబోయిన పర్శరాం, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఉడుత ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ నాయకులు నముండ్ల వినోద్, జక్కుల నాగరాజు, కాల్వ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవీరభద్రేశ్వర జాతర మహోత్సవ ఆహ్వాన పత్రిక, గోడ పత్రిక ఆవిష్కరణ



రాయికోడ్ తెలంగాణ పత్రిక మార్చ్ 31 రాయికోడ్ మండలకేంద్రమైన రాయికోడ్ లో కొలువుదీరిన శ్రీభద్రకాళినాడు సమేత వీరభద్రేశ్వర జాతర మహోత్సవాన్ని ఏప్రిల్ 17వ తేదీ గురువారం నుండి 22వ తేదీ మంగళవారం వరకు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్ రావు(సతీష్),కార్యనిర్వహణాధికారి శివరుద్రప్ప తెలిపారు, ఈ సందర్భంగా ఆదివారం జాతర మహోత్సవ కార్యక్రమ వివరాల ఆహ్వాన పత్రిక, గోడ పత్రిక ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్ రావు(సతీష్),ఆలయ మాజీ చైర్మన్ నాట్కరి మణయ్య మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్ మండల పార్టీ అధ్యక్షులు చేవెళ్ల మాజీ వరం వైస్ చైర్మన్ తుకారాం మరియు గ్రామ పెద్దలు,యువకులు విజేందర్ రెడ్డి అశోక్ మామయ్య మాణిక్యం ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

## కేసీఆర్... మైనారిటీల అభ్యున్నతికి కృషి

### - మాజీ మంత్రి , స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 31 (తెలంగాణ పత్రిక): గత పదేళ్లలో హిందువుల అభ్యున్నత కోసం మాజీ ముఖ్యమంత్రి ఏ విధంగా కేసీఆర్ పాటుపడ్డారో ... మైనారిటీల అభ్యున్నతి కోసం కేసీఆర్ అంతే పాటుపడ్డారని మాజీ మంత్రి , స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా హిందూ సోదరులు ముస్లిం సోదరులను అలయ్ బలాయ్ చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ అన్ని వర్గాలు పైకి వచ్చేలా ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. రంజాన్ పండుగ హిందూ , ముస్లిం అనే భేదాభిప్రాయాలు లేకుండా చేసుకోవాలి. ...నిన్న ఉగాది పండుగ రోజు ముస్లింలు హిందువుల ఇండ్లలోకి వచ్చి బక్షాలు తిని ఉగాది శుభాకాంక్షలు తెలిపారని చెప్పారు. ఎన్నో యేండ్ల నుంచి మన దేశం గాని మన రాష్ట్రం గాని మతాలకతీతంగా సోదర భావంతో ఒకరి పండుగల్ని ఒకరు ఒకరి సంప్రదాయాన్ని మరొకరు గౌరవిస్తూ ఎంతో సఖ్యతతో జీవించినటువంటి ప్రాంతం... కొంతమంది



కొన్ని శక్తులు రెచ్చగొట్టేటటువంటి ప్రయత్నం చేస్తున్నప్పటికీ అందరూ ఓపికతో , శాంతితో , సౌభాగ్యంతో కలిసి మెలసి ఈ దేశ రాష్ట్ర అభి వృద్ధి కోసం సోదర భావంతో అందరం కలిసి కృషి చేయాలని కోరుకుంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి ముస్లిం సోదరులకు రంజాన్ మాజీ మంత్రి హరీష్ రావు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## గుర్తుతెలియని కారు ఢీకొని వ్యక్తి మృతి

తుర్కపల్లి ,మార్చి 31( తెలంగాణ పత్రిక)గుర్తుతెలియని కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తూటి రామయ్య గ్రామంలోని ప్రధాన రోడ్డుపై నడుచుకుంటూ వెళుతుండగా గుర్తు తెలియని కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుమారుడు తూటి జహంగీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తక్యుద్దీన్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## ఉగాది స్పెషల్ నిరుపేదలకు అనాధలకు దిక్కులేని వారికి రోజువారి అన్నదానంలో



జహీరాబాద్ తెలంగాణ పత్రిక మార్చ్ 31జహీరాబాద్ అన్నదాన సేవా సమితి ఉగాది స్పెషల్ నిరుపేదలకు అనాధలకు దిక్కులేని వారికి రోజువారి అన్నదానంలో భాగంగా చపాతీలు, భక్షాలు ఉగాది స్పెషల్ పచ్చడి పెరుగు పాలకూర పప్పు అన్నం రెండు పూటలకు సరిపోయే అన్నం ఇవ్వడం జరిగినది ఎవరికైనా ఆరోగ్యం బాగా లేనప్పుడు వారికి గోలీలు ఇవ్వడం జరుగుతున్నది అదే విధంగా ఇంట్లో నుండి బయటకు వచ్చే స్థితిలో లేని వారికి ఇంట్లోనే వెళ్లి ఇవ్వడం జరుగుతున్నది వైద్య సహాయం చేయడం జరుగుతున్నది దసరా వంటి పర్వదినాలలో వస్త్ర దానం చలికాలంలో దుప్పట్లు ఎవ్వరూ దిక్కులేనివారు కాబట్టి చనిపోతే దహన సంస్కారాలు కూడా అన్నదాన సేవా సమితి వాళ్లే చేస్తారు జైశ్రీరామ్

## నాడు ఆహార భద్రత చట్టం అమలు

### - నేడు పేదలకు సన్న బియ్యం పంపిణీ కాంగ్రెస్ ప్రభుత్వ ఘనత- నేడు పేదలకు సన్న బియ్యం పంపిణీ కాంగ్రెస్ ప్రభుత్వ ఘనతే- ఉగాది, రంజాన్ పర్వదినాన అమలు- మైనార్టీల సంక్షేమానికి కట్టుబడిన కాంగ్రెస్ సర్కార్- సిద్దిపేట డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సా రెడ్డి

గజ్వేల్ ప్రతినిధి, మార్చి 31,(తెలంగాణ పత్రిక):యూపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ ఆదేశాలతో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆహార భద్రతా చట్టం అమలు చేయగా, నేడు రాష్ట్రంలోని పేదలందరికీ సన్న బియ్యం పంపిణీ కాంగ్రెస్ ప్రభుత్వ ఘనతేనని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు.రంజాన్ పర్వదిన సందర్భంగా మైనార్టీలకు పండగ శుభాకాంక్షలు తెలుపుతూ,సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అట్టడుగు నిలిచిన మైనార్టీల అభ్యున్నతికి కట్టుబడి పని చేస్తున్నట్లు స్పష్టం



చేశారు. కాగా రాష్ట్ర చరిత్రలో సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మకం కానుండగా,దివంగత ప్రధాని ఇందిరాగాంధీ వెట్టి చాకిరి విముక్తి పథకం,ఆలాగే కూడు,గుడ్డ,ఇల్లు లక్ష్యంతో పేదలను తీర్చిదిద్దినట్లు స్పష్టం చేశారు.సామాజిక న్యాయం లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తూ పథకాలను నేరుగా వర్తింపజేస్తున్నట్లు చెప్పారు. అయితే గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో బియ్యం మాఫియా ఇష్టారాజ్యంగా మారగా,సాక్షాత్తు అప్పటి ఎమ్మెల్యేలు సీఎంఆర్ ధాన్యం, బియ్యాన్ని పక్కదారి పట్టించినట్లు ఆరోపించారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం రూ 10665 కోట్లు వెచ్చిస్తూ,2 కోట్ల 85 లక్షల మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరుస్తున్నట్లు స్పష్టం చేశారు.అంతేకాకుండా అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు త్వరలోనే అందించనున్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో పేదలకు గూడు కల్పించే లక్ష్యంతో రూ 5 లక్షల వ్యయంతో ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు.6 గ్యారంటీల అమలు, పంట రుణమాఫీ వంటి సాహసోపేత నిర్ణయాలతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజల మన్ననలు పొందుతుండగా,ఉగాది,రంజాన్ పర్వదిన సందర్భంగా పేదలందరికీ సన్నబియ్యం పంపిణీ చేపట్టడం పట్ల పేదల నుండి హర్షం వ్యక్తం అవుతుందని అన్నారు.అలాగే గజ్వేల్ పట్టణంలో మజీద్ కమిటీ చైర్మన్ మతీన్, ఇతర మైనార్టీ పెద్దలు, ముస్లిం సోదరులకు ఆయన రంజాన్ పండగ పర్వదన శుభాకాంక్షలు తెలిపారు.

## సంగారెడ్డి హాస్టల్ గడ్డ ఈద్గా ను సందర్శించి, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్. 31 తెలంగాణ పత్రిక : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి హాస్టల్ ఈద్గాను సందర్శించిన, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఈ సందర్భంగా ఈద్గా పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లు ఎస్పీ పరిశీలించారు. ఈకార్యక్రమంలో సంగారెడీ డియస్పీ సత్తయ్య గౌడ్, సంగారెడ్డి టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్, రూరల్ ఇన్స్ స్పెక్టర్ క్రాంతి కుమార్, స్పెషల్ పార్టీ సిబ్బంది వున్నారు.

## తెలంగాణ రేషన్ షాపుల్లో సన్నబియ్యం

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 31, (తెలంగాణ పత్రిక):తెలంగాణ సర్కార్ రేషన్ కార్డు లబ్ధిదారులకు గుడ్ న్యూస్ చెప్పింది. నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా దొడ్డు బియ్యం స్థానంలో రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఇప్పటికే అన్ని చౌక ధరల దుకాణాలకు సన్న బియ్యం చేరాయని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రారంభిస్తారని పొన్నం వెల్లడించారు. దేశంలోనే మొదటిసారి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. హుస్నాబాద్‌లో నివిసిస్తున్న వారు హైదరాబాద్ లో కూడా బియ్యం తీసుకోవచ్చని తెలిపారు. ఏప్రిల్ నెలలో రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ జరుగుతుందని పొన్నం స్పష్టం చేశారు.

## పేకాట స్థావరంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్, గజ్వేల్ పోలీసుల దాడి రూ. 5,990 వేలు, 04 మొబైల్ ఫోన్లు, స్వాధీనం

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 31, (తెలంగాణ పత్రిక): పేకాట స్థావరంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్, గజ్వేల్ పోలీసులు దాడి చేసి రూ.5,990 లు, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అక్కారం గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, గజ్వేల్ పోలీసులు వెళ్లి రైడ్ చేసి నలుగురుని అదుపులోకి వారి వద్ద నుండి 5,999 వేల రూపాయలు, నాలుగు మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్నారు. గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. పేకాట ఆడిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. మెతుకు శ్రీరాములు తండ్రి నర్సయ్య, పుట్ట రామరాజు తండ్రి నారాయణ, తిగుల్ వెంకట్ రాధాకృష్ణారెడ్డి తండ్రి ఉపేందర్ రెడ్డి, బోయిని స్వామి తండ్రి నర్సయ్య వీరందరి నివాసం గ్రామం గణేష్ పల్లి, మండలం మర్కుక్, గజ్వేల్ నియోజకవర్గం, సిద్దిపేట జిల్లాగా పోలీసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, గజ్వేల్ పోలీసులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో, ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన



కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే, లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన వంటేరు నరేందర్ రెడ్డి



గజ్వేల్ టౌన్, మార్చి 31,(తెలంగాణ పత్రిక):రంజాన్ పర్వదినం సందర్భంగా గజ్వేల్ -ప్రజ్ఞాపూర్ పట్టణంలో ముస్లిం సోదరులకు మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని ఈద్గా వద్ద శుభాకాంక్షలు తెలిపిన వంటేరు నరేందర్ రెడ్డి ని ముస్లిం మత పెద్దలు సన్మానించారు.

# సంపాదకీయం

## కాలిపోయింది నోట్ల కట్టలా? న్యాయమా?

ఢిల్లీ హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికార నివాసంలో అగ్నిప్రమాదం జరిగినప్పుడు కట్టలకొద్ది కాలిపోయిన నోట్లు కనిపించాయనే కథనాలు దేశంలో సంచలనం కలిగించాయి. న్యాయ వ్యవస్థలో అవినీతి పెరిగిపోతున్నదనే అభిప్రాయాలు అనేక సార్లు వ్యక్తమవుతున్నా కొన్ని ఉదాహరణలు కనిపిస్తున్నా కోర్టు ధిక్కారం గురించిన సంకోచాలు, వ్యవస్థపై గౌరవం కారణంగా ఒక పరిధికి మించి అది చర్చకు రాలేదు. కానీ ఇప్పుడు మీడియాలో ఒక్కసారిగా ఈ ఉదంతం బయటికి రావడం, దానిపై నేరుగా భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా జోక్యం చేసుకుని ముగ్గురు హైకోర్టు సిజెలతో కమిటీని నియమించి విచారణ ప్రక్రియ ప్రారంభించడం, తగలబడినట్టు చెప్పబడే నోట్ల కట్టలను అత్యున్నత న్యాయస్థానమే పోస్టు చేయడం ఇవన్నీ సంచలనం కలిగించాయి. ఈ తరహా ఘటనలు గతంలో ఎప్పుడూ జరిగి వుండలేదన్నది వాస్తవం. ఇది న్యాయవ్యవస్థలో, నివేదించే మీడియాలో, పార్లమెంటులో రాజకీయ వర్గాల్లో అన్ని విధాల చర్చనీయమైంది. ఎప్పుడూ న్యాయ వ్యవస్థపై వ్యాఖ్యల్లో ముందుండే రాజ్యసభ చైర్మన్ ఉప రాష్ట్రపతి జగదీప్ ధంకర్ దీనిపైనా తీవ్రంగా స్పందించడమే గాక అన్ని పార్టీలతో చర్చించే బాధ్యత బిజెపి అధ్యక్షుడూ కేంద్రమంత్రి జె.పి. నడ్డాకు అప్పగించారు. అయితే గమనించాల్సినదేమంటే ఇప్పటికీ ఈ విషయమై న్యాయ వ్యవస్థ అంతర్గత పరిధిలో విచారణ ప్రక్రియ తప్ప మరే దర్యాప్తు మొదలు కాలేదు. జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలని కోరుతూ మాథ్యూ జె.నెడుంపర అనే సీనియర్ న్యాయవాది సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ ఓకా ధర్మాసనం కొట్టి వేసింది. విచారణ గురించిన వివరాలు తెలియరాకుండా దీన్ని చేపట్టడం తొందరపాటే అవుతుందని వ్యాఖ్యానించింది. అదే సమయంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఒక మీడియా సదస్సులో పాల్గొంటూ సిజెఐ అనుమతి లేకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేసే ప్రశ్న ఉత్పన్నం కాదని ప్రకటించారు. మరోవైపున సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు మేరకు కేంద్రం జస్టిస్ వర్మను ఆయన మాతృ స్థానమైన అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసింది. కాని వర్మకు న్యాయపరమైన బాధ్యతలు అప్పగించవద్దని అంతకు ముందు ఢిల్లీ హైకోర్టు సిజెను ఇప్పుడు అలహాబాద్ హైకోర్టు సిజెను కూడా ఆదేశించారు. సంచలన వార్తలు వచ్చాక అత్యున్నత జోక్యం తర్వాత కూడా జరుగుతున్నదేమిటనేది గానీ, ఏం చేయబోతున్నారనేది గాని స్పష్టత లేని పరిస్థితి ఏర్పడింది. జస్టిస్ వర్మ ఉదంతంలో కోర్టుల మల్లగుల్లాలు ఒకటైతే పాలక బిజెపి స్పందనలు మరో కోణంలో ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. ఎందుకంటే గతంలోనూ కొన్ని అవినీతి ఆరోపణలూ, తీవ్ర వివాదాలు వచ్చిన ఉదాహరణలు వున్నాయి. కానీ నేరుగా చర్య తీసుకున్న సందర్భాలు దాదాపు లేవు. ఎందుకంటే పైకి ఏమి చెప్పినా పాలక వర్గాలు ఎప్పుడూ న్యాయ వ్యవస్థను తమ గుప్పిట్లో పెట్టుకోవడానికే పాకులాడతాయి. చట్టం వ్యవస్థపై ఆధారపడి వుంటుంది గానీ వ్యవస్థ చట్టంపై ఆధారపడి వుండదని కారల్ మార్క్స్ చెప్పిన మాట ఎప్పుడూ మర్చిపోకూడదు. దీర్ఘకాలం పాలించిన కాంగ్రెస్ హయాంలో ఒక విధంగా న్యాయ వ్యవస్థ ఒత్తిడికి గురైతే బిజెపి హయాంలో అది మరింత బాహాటంగా కళ్లకు కడుతున్నది. నిబద్ధ న్యాయ వ్యవస్థ (కమిటెడ్ జ్యుడిషియరీ) వుండాలనేది ఇందిరా గాంధీ తరచూ చెప్పిన మాట. ఆఖరుకు ఆమె ప్రకటించిన ఎమర్జెన్సీ రాజ్యానికి కూడా అప్పటి సుప్రీం కోర్టు ఆమోద ముద్ర వేసింది. ఎప్పుడూ ఆ విషయాన్ని వల్లించే బిజెపి హయాంలో ఇది మరింత దారుణంగా తయారైంది. పి.వి నరసింహారావు హయాంలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.రామస్వామిని అభిశంసించేందుకు పార్లమెంటు చర్యలు తీసుకున్నా నాటి ప్రభుత్వం బయటపడేసింది. సిజెఐగా పనిచేసిన జస్టిస్ బాలకృష్ణన్‌పై ఆరోపణలు వస్తే కేంద్రం ఏ చర్యా తీసుకోలేదు. తర్వాత ఆయనకు మానవ హక్కుల కమిషన్ చైర్మన్ పదవి దక్కింది. బిజెపి హయాంలో కోల్‌కతా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సౌమిత్ర ఛటర్జీని కూడా అభిశంసించిన పరిస్థితి ఏర్పడితే ఆయన రాజీనామా చేసి బయటపడ్డారు. సిజెఐగా వుండగానే జస్టిస్ రంజన్ గొగోరు పాలనా నిర్వహణ తీరుపై సహచర న్యాయమూర్తులే తీవ్రంగా తిరగబడినా– ఆయనపై వ్యక్తిగత ఆరోపణలు వచ్చినా సురక్షితంగా పదవీ కాలం పూర్తి చేసుకుని కొద్ది రోజులలోనే మోడీ సర్కారు నామినేషన్‌తో రాజ్యసభకు వెళ్లారు. ఇప్పటికే కార్పొరేట్ శక్తులు కాషాయ నేతలూ న్యాయ వ్యవస్థను అదుపులోకి తెచ్చుకోవాలని చూస్తున్న నేపథ్యంలో ఉన్నత న్యాయమూర్తులే ఆరోపణలకు గురవుతున్న స్థితిలో రాజ్యాంగ స్ఫూర్తితో ఈ సవాలును ఎదుర్కొనవలసి వుంటుంది. వివిధ పాలక పార్టీల నేతలూ ప్రభుత్వాలు ఆ యా సమయాల్లో తమ అనుకూలతను బట్టి న్యాయవ్యవస్థ క్రియాశీలతపైన ఆగ్రహం వ్యక్తం చేస్తుంటారు. లేదా కొనియాడుతుంటారు. న్యాయమూర్తులు కూడా పరిపరి విధాల స్పందిస్తుంటారు. నీతివంతమైన న్యాయమూర్తులు అనేకమంది ప్రజాస్వామిక స్ఫూర్తి, విశ్వసనీయత, ప్రజల పట్ల నిబద్ధత కోసం కృషి చేస్తుంటారు కూడా, అయితే పాలకవర్గ వ్యవస్థ తన వ్యూహాలకు అనుగుణంగానే అడుగులు వేస్తుంటుంది. ఇదే రాజ్యాంగ మౌలిక స్వభావం గురించిన ప్రస్తావన వచ్చినపుడు ఇదే ధంకర్ కోర్టులపై దాడి చేయడం చూశాం. ఎప్పుడు ఎలాంటి వివాదం వచ్చినా న్యాయమూర్తుల నియామకం కేంద్రం చేతుల్లోకి తీసుకోవడమే పరిష్కారమన్నట్టు మాట్లాడేవారిని చూస్తుంటాం. చూడటమే కాదు, నిజంగానే న్యాయమూర్తుల నియామకం జాప్యం చేస్తూ ముప్పుతిప్పలు పెట్టడం వాస్తవం. ఈ విషయంలో మాజీ సిజెఐ డి.వై.చంద్రచూడ్ ధర్మాసనం గత సెప్టెంబరులో చేసిన వ్యాఖ్యలు, ఇచ్చిన ఆదేశాలు కోర్టు ఆగ్రహాన్ని వెల్లడించాయి సీనియర్ న్యాయమూర్తులతో కూడిన కొలీజియం సిఫార్సు చేసిన పేర్లను పక్కన పెట్టడానికి కారణం ఏమిటి అని ఆయన కేంద్రాన్ని నిలదీశారు. ఎడతెగని ఆలస్యం చేసి గుండు గుత్తగా వెనక్కు పంపితే ఏమని అర్థం చేసుకోవాలని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఢిల్లీ హైకోర్టుకు జస్టిస్ సురేష్ కుమార్, పంజాబ్–హర్యానా హైకోర్టుకు జస్టిస్ శాంతాబాయి, జమ్మూ కాశ్మీర్ లడక్ హైకోర్టుకు జస్టిస్ తషి రబ్బాన్‌ను పంపించాలంటూ చేసిన సిఫార్సులను వెనక్కు తీసుకోవడానికి కూడా న్యాయస్థానం సిద్ధపడింది. మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తిగా జాన్ సత్యంను సుప్రీంకోర్టు కొలీజియం 2022 ఫిబ్రవరిలో సిఫార్సు చేసింది. 2023 జనవరిలో పునరుద్ఘాటించింది. అయినప్పటికీ ఇవి జరగలేదు. జార?ండ్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.సారంగి పేరును ఆలస్యంగా ఖరారు చేయడంవల్ల ఆయన 15 రోజులు మాత్రమే సిజెగా పని చేసి దిగిపోవాల్సి వచ్చింది! 2024 ప్రారంభంలో చేయడం కూడా చాలాసార్లు చూశాం. కనుక న్యాయమూర్తుల నియామక అధికారం కేంద్రానికి అప్పగించడమే పరిష్కారమన్న వాదనలోనూ వాస్తవికత లేదు. న్యాయ విషయాలన్నిటిపైనా ఒక కమిషన్ ఆధ్వర్యం వహించాలన్న మౌలిక ప్రతిపాదనను కేవలం న్యాయమూర్తుల నియామకాలకు పరిమితం చేస్తూ ఎన్‌జాక్ (నేషనల్ కమిషన్ ఫర్ జుడిషియల్ అపాయింట్‌మెంట్స్) మోడీ సర్కారు తీసుకొచ్చిన బిల్లును సుప్రీంకోర్టు కొట్టివేసింది. న్యాయవ్యవస్థ స్వతంత్రతనూ ప్రజాస్వామిక నియామక ప్రక్రియనూ సమతుల్యం చేయడం చాలా అవసరమనేది నిర్వివాదాంశం. న్యాయమూర్తులలో యాభై శాతం మంది అవినీతిపరులున్నారని సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఖట్జూ ఒకసారి వ్యాఖ్యానించారు.

## సన్రైజ్ వాకర్స్ ఆధ్వర్యంలో బ్రహ్మాండంగా ఉగాది సంబరాలు....




మెదక్ జిల్లా ప్రతినిధి, 31 మార్చ్,, (తెలంగాణ పత్రిక):: సన్రైజ్ వాకర్స్ మెదక్ ఆధ్వర్యంలో విశ్వవసు నామ సంవత్సర ఉగాది సంబరాలు మెదక్ ఆర్డిఓ కార్యాలయములో బ్రహ్మాండంగా జరిగినవి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రమాదేవి రెవెన్యూ డివిజనల్ అధికారి మెదక్ విచ్చేసి సన్రైజ్ వాకర్స్ ఉద్దేశించి ఉగాది శుభాకాంక్షలు తెలియజేసి, సన్రైజ్ వాకర్స్ మిత్రులకు స్వయానా సోదరిగా ప్రతి ఒక్కరికి పచ్చడి భక్షాలు పండ్లు పంపిణీ చేసి వాకర్స్ ఉద్దేశించి మాట్లాడుతూ నూతన సంవత్సరముగా మెదక్ ప్రజలకు అన్ని రంగాలలో లాభాలు జరిగి ఆరోగ్యవంతంగా ఉండాలని మరియు ఒక వ్యక్తిగా, అధికారిగా నా పరిధిలో ఎలాంటి అంశాలు ఉన్నా చట్ట ప్రకా రము మరియు మానవత దృక్పథంతో సహాయం చేస్తానని మరియు బాల్య వివాహాలు జరగకుండా చూడాలని వాకర్స్ మిత్రులను కోరినారు, ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాజీ టీఎన్జీవోఎస్ అధ్యక్షులు శ్యామ్ రావు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ చట్టం పట్ల అందరము అవగాహన తెచ్చుకుని తల్లిదండ్రులకు ఏదైనా కష్టం వస్తే రెవెన్యూ డివిజనల్ అధికారి గారికి దరఖాస్తు చేస్తే అట్టి విషయంలో ట్రిబ్యునల్ లోని చట్టపరంగా చర్యలు తీసుకుని న్యాయము చేసేటట్లు కృషి చేస్త నాని తెలియజేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా టిఎన్జీవో అధ్యక్షులు నరేందర్వాకర్స్ అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేసి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు అభినందించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిపిటిఎఫ్ అధ్యక్షులు యాదగిరి ప్రముఖ న్యాయవాది సుభాష్ గౌడ్, కిరాణా వర్తక సంఘం నాయకులు శబరి శ్రీనివాస్ పోస్టల్ ఎంప్లాయిస్ నాయకులు మల్లగౌడ్ మెడికల్ షాప్స్ అసోసియేషన్ నాయకులు సంగమేశ్వర్రిటైర్డ్ ఎల్ఐసి ఉద్యోగి సత్యనారాయ ణరిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి యాద గౌడ్ మాట్లాడుతూ ఉగాది పచ్చడి వితరణ కార్యక్రమం ఆర్డిఓ కార్యాలయంలో జరుపుకోవడం పట్ల వాకర్స్ అందరూ చాలా సంతోషము వ్యక్తం చేసినారు. వాకర్స్ అందరూ ఈ సందర్భంగా మెదక్ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని తీర్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో నాయకులు శివాజీ, మనోహ ర్ ప్రముఖ వ్యాపారి నాగమల్లి లింగం మాచర్ల బిక్షపతి నాగమల్లి మాణిక్యం సిద్ధిరాములు రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి రెడ్డి బీడీ ఫ్యాక్టరీ అధినేత మల్లారెడ్డి, ప్రముఖ కార్పెంటర్ బ్రహ్మచారి ఇరిగేషన్ ఎంప్లాయిస్ మాజీ నాయకులు సిద్ధిరాములు సీనియర్ పాత్రికేయులు మురళి ప్రముఖ స్వర్ణకారులు వెంకటేశం లతోపాటు సుమారు 55 మంది తో పాటు ఇతరులు పాల్గొన్నారు.

## మెదక్ పట్టణంలోని పలు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు...

### - పవిత్ర ఉపవాస దీక్షలతో రంజాన్ మాసం పూర్తిచేసుకోవడం విశేషం.. - మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్...

మెదక్ జిల్లా ప్రతినిధి,, మార్చి 31,(తెలంగాణ పత్రిక):: మతసామరస్యాలకు ప్రతీక రంజాన్ పండుగ అని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. సోమవారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మెదక్ పట్టణంలోని నవాపేట, గాంధీనగర్ లోని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ కు పూలగుచ్ఛం అందజేసి స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్రంగా నలపై రోజుల పాటు ఉపవాస దీక్షలతో ఉంటూ రంజాన్ మాసం ను పూర్తిచేసుకోవడం విశేషం అని ఆయన అన్నారు. అనంతరం ముస్లీం మత పెద్దలకు కార్యకర్తలకు, నాయకులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అరునార్తి రమణ బొజ్జ పవన్, తాజా మాజీ మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, తాజా మాజీ కౌన్సిలర్ లు దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, దాయర రాజలింగం, బట్టి జగపతి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హఫీజ్ మొల్సాబ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మేడి మధుసూదన్ రావు, సమీ, లక్ష్మీనారాయణ గౌడ్, దుర్గప్రసాద్, నిఖిల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉమర్, తాహేర్, అంజద్, మైసన్, రిజ్వాన్ బాని డిజె రితీష్, మున్నా శివరామక్రిష్ణ, శ్రీను లతో పాటు ముస్లీం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రంజాన్ వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన మహమ్మద్ అజామ్ అలీ



తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్ 31) రాయికోడ్ మండలం యూసఫ్పూర్ గ్రామం లో రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ముస్లింల మత గ్రంథమైన 'ఖురాన్' ఈ మాసంలోనే ఆవిర్భవించిందని చెప్పుకుంటారు అందుకే రంజాన్ మాసాన్ని ముస్లింలు అత్యంత పవిత్ర మాసంగా భావిస్తారు సమస్త మానవాళికి మార్గనిర్దేశంగా ఖురాన్ గ్రంథాన్ని అందించినందుకు కృతజ్ఞతతో ముస్లింలు నెలరో జులు విధిగా ఉపవాసాలు ఆచరిస్తారు ముఖ్యంగా పేదలకు నిరుపేదలకు సహాయం చేస్తారు దాన ధర్మాల ద్వారా పేదలను ఆదుకోవాలని సమాజంలో సత్ప్రవర్తనను ప్రోత్సహించాలని ఇస్లాం మతం బోధిస్తుంది. జకాత్: రంజాన్ నెలలో ముస్లింలు తమ సంపాదనలో కొంత భాగాన్ని పేదలకు దానం చేయడాన్ని "జకాత్" అంటారు. సదకా: దాన ధర్మాలు చేయడం ద్వారా దేవుని ఆశీర్వాదాలు లభిస్తాయని ముస్లింలు నమ్ముతారుఫిత్రా: రంజాన్ పండుగ రోజున ఉపవాస దీక్షలు చేసిన వారు తమ పొరపాట్లను క్షమించుకోవడానికి పేదలకు సహాయం చేయడానికి "ఫిత్రా" అనే దాన ధర్మాన్ని చేస్తారు ఇతరులకు సహాయం రంజాన్ పండుగ రోజున ముస్లింలు తమ కుటుంబం స్నేహితులు మరియు సమాజంలోని పేదలకు ఆహారం దుస్తులు మరియు ఇతర అవసరమైన వస్తువులను దానం చేస్తారు దాన ధర్మాల ప్రాముఖ్యత:రంజాన్ నెలలో చేసే దాన ధర్మాలు అన్నిటికంటే ఉత్తమమైనవని ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) పేర్కొన్నారు ఈ సమయంలో దానధర్మాలకు పెరిగిన విలువ మరియు గుణించబడిన ప్రతిఫలాలను ఇది సూచిస్తుంది

## మత సమరస్యాలకు ప్రతీక రంజాన్...

### రంజాన్ పండుగను పురస్కరించుకుని, నర్సాపూర్, దౌల్తాబాద్ పట్టణంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక నమాజ్ ప్రార్థన కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్.. నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజి రెడ్డి గార్లు పాల్గొన్నారు..

మెదక్ జిల్లా ప్రతినిధి, మార్చి 31,,(తెలంగాణ పత్రిక):: ఈ సందర్భంగా వారు ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసి, పండుగ శుభాకాంక్షలు తెలిపారు..రంజాన్ అనేది నిస్వార్థతకు, ఉపవాసానికి, ఆధ్యాత్మిక నియమ నిష్టలకు ప్రాతినిధ్యం వహించే పవిత్రమైన సమయం. ఈ నెల మనలో సహనాన్ని పెంపొందించి, దయా కరుణలు నింపుతుంది. అన్ని మతాల మధ్య సౌహార్దం భౌతికాభివృద్ధి కన్నా మానవత్వం ప్రధానమని ఈ పండుగ గుర్తు చేస్తుంది.. మీ కుటుంబాల్లో ఆనందం, శాంతి,ఆయురారోగ్యాలు నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ముస్లిం పెద్దలను మతగురువులను కలిసి పరస్పర శుభాకాంక్షలు మార్చుకున్నారు.మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గుప్త, నర్సాపూర్ మాజీ ఎంపీపీలు జ్యోతి సురేష్ నాయక్ శ్రీనివాస్ గౌడ్ నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం నర్సాపూర్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ రషిద్ నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్ హకీమ్ రియాజ్ నర్సాపూర్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్ దాడిగా నరేష్ సుధీర్ గౌడ్, నగేశ్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.



## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు



తెలంగాణ పత్రిక ప్రతిని (మార్చ్ 31)రాయికోడ్ మండలం యూసఫ్పూర్ గ్రామం లో రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు రంజాన్ అంటే మనలోని చెడు ను రూపుమాపేదని భావం సంవత్సరంలో పదకొండు నెలలు మా కోసం ఈ ఒక్క మాసం అల్లాహ్ కోసం జీవిస్తామని ముస్లింలు సగర్వంగా చెప్పుకునే దే రంజాన్ మాసం మానవాళికి ఇస్లాం ఒక నూతన మార్గాన్ని జీవన విధానాన్ని పరిచయం చేసింది 'ఖురాన్' గ్రంథం ఆ మహా గ్రంథం ఆవిర్భవించిన మాసమే రంజాన్ మహమ్మద్ ప్రవక్త ద్వారా అల్లాహ్ ఖురాన్ గ్రంథాన్ని మానవాళికి అందజేశారనేది ముస్లింల ప్రగాఢ విశ్వాసంఅత్యంత పవిత్రంగా నిష్టతో నెల రోజులపాటు ఉపవాసాలు ఆచరించిన తర్వాత అందరి దృష్టి మళ్ళీ నెలవంక వైపు వెళుతుంది రోజా ప్రారంభానికి ముందే ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఆకాశంలో నెలపొడుపు కోసం వేయి కళ్ళతో ఎదురు చూడటం అనాదిగా వస్తున్నదే ఈద్ కు ముందు రోజు కూడా అదే తహతహ ఆత్రుత ఇక నెలవంక కనిపిస్తే ప్రతి ఇంట్లో సందడే సందడి ఆనందాలకు అవధులే ఉండవు తెల్లవారుజాము నుంచే ఉపవాస దీక్షలో ఉన్నప్పటికీ ఏదైనా కారణంతో రోజా పాటించకపోయినా ప్రతి ముస్లిం ఈద్ ప్రార్ధన చేయాల్సిందే తెల్లవారుజామున లేచి ఉదయం ప్రార్థనలు పూర్తి చేసుకోవాలి ఆ తర్వాత ఇంట్లో పిల్లలు పెద్దలు అంతా కొత్త దుస్తులు ధరిస్తారు తమ ఆర్థిక పరిస్థితిని బట్టి ఉన్నంతలో తీపి పదార్థాన్ని తయారు చేసుకుని వాటిని భుజించిన తర్వాత ఈద్గాకు వెళ్లి సామూహిక ప్రార్థనల్లో పాల్గొంటారు అయితే ఇక్కడ ఓ విషయాన్ని గుర్తించాలి ప్రతి ముస్లిం సమాజ్ కు ముందే ఫిత్రా (తన స్థాయిని బట్టి రెండు పూటలా భోజనానికి సమానమైన ధనాన్ని నిరుపేదలకు దానమివ్వాలి) చేయాలి ప్రతి ముస్లిం ఈ విషయాన్ని తప్పక పాటించడం జరుగుతుంది

## వీరశైవ లింగాయత్ సమాజం వారి ఆధ్వర్యంలో ఘనంగా అల్లమా ప్రభు జయంతి, ఉగాది వేడుకలు





సదాశివపేట, మార్చి 31,( తెలంగాణ పత్రిక ) స్థానిక బసవేశ్వర మందిరంలో వీరశైవ లింగాత్ సమాజం వారి ఆధ్వర్యంలో అల్లమా ప్రభు జయంతి, ఉగాది వేడుకలు వేడుకలు నిర్వహించారు , అధ్యక్షులు గంధిగా రాజు మాట్లాడుతూ అల్లమా ప్రభు మహా శివ భక్తుడని కొనియాడారు, అందరికీ ఈ నూతన తెలుగు సంవత్సరంలో సుఖసంతోషాలతో ఉండాలని అందరికీ మంచి జరగాలని అన్నారు ఈ కార్యక్రమం లో కార్యనిర్వహక అధ్యక్షులు అన్మిశెట్టి జయప్రకాశ్, ప్రధాన కార్యదర్శి సిద్దికేర్ వినోద్, కోశాధికారి అమరాధి రాచన్న, జిల్లా ఉపాధ్యక్షులు వీర మహేందర్ అడ్వకేట్, సమాజ సభ్యులు రాచప్ప, రమేష్, రవి, సురేష్ , శేఖర్, శేఖర్, సతీష్, రవణప్ప, సోమశేఖర్, షాబాద్ వీరన్న, విశ్వనాథ్, ప్రవీణ్,లోకేష్,మల్లేశం, వీరు,వైద్య నాథ్,నర్సింల,నాగు, మరియు మహిళా సభ్యులు అన్నపూర్ణ, కవిత, అన్నపూర్ణ,శశికళ, శిరీష, పల్లవి ,సంధ్యా ,రమా ,స్వాతి, సావిత్రి, నర్మదా, శిరీష ,పల్లవి, లలిత సమాజ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కు ఘన సన్మానం:పిఆర్టియు మిర్యాలగూడ



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మార్చి 31:నూతనంగా ఎన్నిక కాబడిన ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ని సన్మానిస్తున్న మిర్యాలగూడ పిఆర్టియు రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఎటువంటి సమస్యలు ఉన్నాగాని తీర్చడానికి ముందంజలో ఉంటాను అని తెలిపినారు ఉపాధ్యాయులందరూ కూడా మీ యొక్క విధి నిర్వహణలో శక్తి వంచన లేకుండా కృషి చేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మండల విద్యాధికారులు బాలు నాయక్, రవి నాయక్ మాజీ జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, గౌతమ్, మిర్యాలగూడ డివిజన్లోని మండల అధ్యక్ష కార్యదర్శులు రాంరెడ్డి, కిషోర్, వెంకట్ రెడ్డి, అశోక్, ప్రభాకర్ రెడ్డి ,నిరంజన్ రెడ్డి, సత్యనారాయణ, రమేష్ ,సైదిరెడ్డి, శ్రీనివాసచారి, సైదిరెడ్డి, రంగారెడ్డి మరియు మిర్యాలగూడ డివిజన్లో ఉన్న రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు పాల్గొన్నారు.

## పేదలకు సన్నబియ్యం పథకం చరిత్రలో నిలిచిపోయే అంశం

### బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్

తెలంగాణ పత్రిక,హైదరాబాద్ మార్చి 31: దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు పట్టెడు అన్నం పెట్టాలి అనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన "పేదలకు సన్న బియ్యం" అందుకు అభినందనీయం అంటూ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మార్గ నిర్దేశంలో,రాష్ట్ర పౌర సరఫరా శాఖ మాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆచరణాత్మకతకు బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అభినందనలు అన్నారు.సోమవారం నాడు ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ గత ప్రభుత్వాలు దొడ్డు బియ్యం సరఫరా చేస్తే ఆ దొడ్డు బియ్యం తినలేక పస్తులు ఉన్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయని, దొడ్డు బియ్యాన్ని బయట వ్యక్తులకు అమ్ముకొని వచ్చిన డబ్బులతో ఈ సంకల్పంతో పేద ప్రజల ఆకలి తీర్చాలి అని ముఖ్యమంత్రి భావించడం అభినందనీయం అన్నారు. పది సంవత్సరాలు పాలన చేసిన భారత రాష్ట్ర సమితి ఈ పథకం గురించి ఆలోచన చేయకపోవడం దురదృష్టకరమని ఎద్దేవా చేశారు. గతంలో వరి సాగు చేస్తే ఉరి అన్న ముఖ్యమంత్రి ఆయన ఫామ్ హౌస్ లో మాత్రం వరి పండించుకొని క్వింటాలు 4వేల రూపాయలు పొందిన విషయాన్ని ప్రజలు మరిచిపోరని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి 15 నెలల కాలంలో దాదాపు హామీలన్నీ అమలు చేస్తూ వచ్చిందని వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు అందజేయడం ప్రభుత్వ ఆలోచనలో ఉన్నాయని పేదలకు రేషన్ కార్డుల పై సన్నబియ్యం ఇచ్చే పథకం చరిత్రలో నిలిచిపోయే అంశమని "పేదలకు పట్టెడు అన్నం పెట్టాలి" అని నిజం చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు.



# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## - ప్రభుత్వ భూములు కాపాడకుండా అమ్మడం వెనుకు ఆంతర్యం ఏమిటి - హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలి - నియంతలాగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి - నిర్బందాన్ని ప్రయోగిస్తూ అక్రమ అరెస్టులు చేస్తే ఊరుకునేది లేదు- చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం




చేర్యాల, మార్చి 31, (తెలంగాణ పత్రిక):హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులని అక్రమంగా అరెస్టు చెయ్యడాన్ని తీవ్రంగా ఖండిస్తూ చేర్యాల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కార్యదర్శి తాడూరి భరత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గత ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని లేకుండా చేసిందని, నియంతృత్వాన్ని, అహంకారాన్ని ప్రదర్శించిందని ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు అంతకంటే ఎక్కువగా తెలంగాణ రాష్ట్రంలో నిర్బంధాన్ని, అహంకారన్ని ప్రదర్శిస్తున్నారని వారన్నారు. దానిలో భాగంగానే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములని కర్పొరేట్ సంస్థలకు వేలం వేయాలనే నిర్ణయాన్ని తీసుకున్నారన్నారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గత పది రోజులుగా విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారు. ఈ ఆందోళనలు చేస్తున్న విద్యార్థుల పట్ల అలాగే యూనివర్సిటీ భూములు తీసుకోవద్దని డిమాండ్ చేస్తున్న సమాజం పట్ల అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మత్రి శ్రీధర్ బాబు అత్యంత జుగుప్సాకరమైన రీతిలో వ్యవహరించి వాఖ్యలు చేశారని వారు అన్నారు. ఈ రోజు ఆ నాలుగు వందల ఎకరాలలో ఏమీ లేదని నిరూపించుకోవటం కోసం అక్కడున్న ఫారెస్టును తొలగించి భూములన్నింటినీ హద్దులు లేకుండా చెరిపివేయాలే పేరుతో జీవవైవిధ్యాన్ని దెబ్బతీసేందుకు, మొక్కలను తొలగించటం కోసం జేసీబీలను బుల్డోజర్లను తీసుకుని వచ్చారన్నారు. ఈ సందర్భంగా పోలీసు బలగాలను దింపి, బారికేట్లను ఏర్పాటు చేయటంతో విద్యార్థులు తమ భూములను కాపాడుకోవటం కోసం ఆందోళన చేస్తున్న వారిని అరెస్టు చేసి సుమారు 60 మందికి పైగా రాయదుర్గ్, మాధాపూర్, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లకు తరలించారని వారు తెలియజేశారు. వారితో పాటు మరో 200 మందిని అరెస్టు చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇది అత్యంత అవమానకరమైన ఘటనని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని ఎవరైనా వచ్చి ముఖ్యమత్రిని కలసి సమస్యలు చెప్పుకోవచ్చని అసెంబ్లీలో ప్రకటించిన రేవంత్ రెడ్డి ఈ రోజు విద్యార్థులని చూడకుండా అమ్మాయిలని చూడకుండా గాయాలు చేసి, లాక్కుని పోయి, నిర్బందాన్ని ప్రయోగించారని వారు అన్నారు ఈ విధంగా నిర్బంధాన్ని ప్రయోగించడం ముమ్మాటికి సిగ్గుచేటని వారన్నారు పోలీసులు పిడిగుద్దులు గుద్దుతూ వ్యాన్లలో ఎత్తేవేస్తూ ఈరోజు అరెస్టు చేయటాన్ని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కమిటీగా తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ చర్యలు చేయటమంటేనే ప్రజాస్వామ్యం లేకుండా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నట్లు అనిపిస్తుంది అని వారు అన్నారు. తక్షణమే ఈ చర్యలను రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో దింపిన పోలీస్ బలగాలను తక్షణమే వెనక్కి పిలిపించాలని వారు అన్నారు. జేసీబీ, బుల్డోజర్లను అక్కడి నుండి తక్షణమే ఖాళీ చేయించాలి అనివారు కోరారు. హెచ్సీయూకు చెందిన భూముల వేలాన్ని అపాలని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కమిటీ కోరుతుంది. తక్షణమే అరెస్టు చేసిన విద్యార్థులను బేషరతుగా విడిదల చేయాలని లేని పక్షంలో విద్యార్థుల తరపున ముఖ్యమత్రి ఇంటిని కూడా ముట్టడిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ ఘటనలనీ, నిర్బంధాలనీ, నియంతృత్వాన్ని ప్రజాస్వామిక వాదులు, మేధావులు, విద్యార్థులు ఖండించాని ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ కమిటీ కోరుతుంది అరెస్టైన వారిలో ఎస్ఎఫ్ హెచ్సీయూ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు లెనిన్, పంకజ్ నాయకులు మోహిత్, అనన్య, అథయ్ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి నిహాద్ తదితరులు ఉన్నారని తెలియజేశారు. వెంటనే అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గా సీఎం రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడియ్యడానికి కూడా వెనకాడమని తెలియజేశారు.ఎస్ఎఫ్ఐ నాయకులు లెనిన్ రాజ్, సంజు, రాజు, భరత్, చరణ్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

## మత సమరస్యాలకు ప్రతీక రంజాన్...



మెదక్ జిల్లా ప్రతినిధి, మార్చి 31,, (తెలంగాణ పత్రిక):: ఈ సందర్భంగా వారు ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసి, పండుగ శుభాకాంక్షలు తెలిపారు..రంజాన్ అనేది నిస్వార్థతకు, ఉపవాసానికి, ఆధ్యాత్మిక నియమనిష్టలకు ప్రాతినిధ్యం వహించే పవిత్రమైన సమయం. ఈ నెల మనలో సహనాన్ని పెంపొందించి, దయా కరుణలు నింపుతుంది. అన్ని మతాల మధ్య సౌహార్దం భౌతికాభివృద్ధి కన్నా మానవత్వం ప్రధానమని ఈ పండుగ గుర్తు చేస్తుంది.. మీ కుటుంబాల్లో ఆనందం, శాంతి,ఆయురారోగ్యాలు నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ముస్లిం పెద్దలను మతగురువులను కలిసి పరస్పర శుభాకాంక్షలు మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గుప్త, నర్సాపూర్ మాజీ ఎంపీపీలు జ్యోతి సురేష్ నాయక్ శ్రీనివాస్ గౌడ్ నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం నర్సాపూర్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ రషిద్ నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు అశోక్ గౌడ్ హకీమ్ రియాజ్ నర్సాపూర్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్ దాడిగా నరేష్ సుధీర్ గౌడ్ నగేశ్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

## దివ్యాంగునికి చలనపీట అందజేత



వరంగల్ జిల్లా (తెలంగాణ పత్రిక) గీసుకొండ మండల కేంద్రానికి చెందిన కర్ణకంటి బాలరాజు అనే నిరుపేద దివ్యాంగునికి, స్థానిక పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ చైర్మన్ ఆనంద్ సా మానవత్వంతో స్పందించి చలన పీట ను ప్రత్యేకంగా తయారుచేయించి అందజేశారు. ఈకార్యక్రమంలో వీరితోపాటు ఆలయ అర్చకులు ప్రదీప్ త్రిపాఠి, ప్రభుత్వ ఉపాధ్యాయులు కర్ణకంటి రాంమూర్తి పాల్గొన్నారు.

## ఈద్గ ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర...



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి,31 (తెలంగాణ పత్రిక): ముస్లిం సోదరులకు,వారి కుటుంబ సభ్యులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. ముస్లింల పవిత్రదినం రంజాన్ పండుగ సందర్భంగా భూపాలపల్లి బాంబులగడ్డలోని ఈద్గలో నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రార్ధన కార్యక్రమంలో పాల్గొన్ని ముస్లిం సోదరీ సోదరులకు వారి కుటుంబ సభ్యులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపి,మీ కష్ట నష్టాలల్లో, ముస్లిం మైనారిటీ ప్రజల అభ్యున్నతిలో బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటదని తెలిపారు.

## నిండుకుండలా మారిన చెక్ డ్యాం

### - ఫలించిన ప్రణవ్ కృషి - నీటి విడుదల పట్ల హర్షం వ్యక్తం చేసిన రైతులు







కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(మార్చి 31)రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఓడితల ప్రణవ్ తెలియజేశారు. వంగపల్లి,నేరెళ్ళ,శనిగరం,గోపాల్ పూర్ గ్రామాల్లో ఉన్న రైతులు పంట పొలాలు చివరి దశలో ఉన్న సాగునీరుకు ఇబ్బంది పడుతున్నారని ప్రణవ్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ప్రణవ్ అక్కడికి స్వయంగా వెళ్లి చెక్ డ్యాములు పరిశీలించారు.చేతికొచ్చిన పంట నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఓడితలప్రణవ్ వెంటనే స్పందించి సంభందిత ఎస్సారెస్పీ అధికారులతో మాట్లాడి నీటి విడుదలకు కృషి చేసిన ప్రణవ్ కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.ఆయకట్టు పరిధిలో ఉన్న గ్రామాలతో పాటు చెక్ డ్యాం నింపడం వల్ల బావుల్లో సమృద్ధిగా నీరు ఉంటుందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు



తెలంగాణ పత్రిక ప్రతిని (మార్చ్ 31)కొల్చారం/మండల కేంద్రమైన కొల్చారం రంగంపేట్ సంగయ్యపేట్ ఘనపూర్ అప్పాజీపల్లి గ్రామాలలో రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు రంజాన్ అంటే మనలోని చెడు ను రూపుమాపేదని భావం సంవత్సరంలో పదకొండు నెలలు మా కోసం ఈ ఒక్క మాసం అల్లాహ్ కోసం జీవిస్తామని ముస్లింలు సగర్వంగా చెప్పుకునే దే రంజాన్ మాసం మానవాళికి ఇస్లాం ఒక నూతన మార్గాన్ని జీవన విధానాన్ని పరిచయం చేసింది 'ఖురాన్' గ్రంథం ఆ మహా గ్రంధం ఆవిర్భవించిన మాసమే రంజాన్ మహమ్మద్ ప్రవక్త ద్వారా అల్లాహ్ ఖురాన్ గ్రంథాన్ని మానవాళికి అందజేశారనేది ముస్లింల ప్రగాఢ విశ్వాసంఅత్యంత పవిత్రంగా నిష్టతో నెల రోజులపాటు ఉపవాసాలు ఆచరించిన తర్వాత అందరి దృష్టి మళ్ళీ నెలవంక వైపు వెళుతుంది రోజా ప్రారంభానికి ముందే ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఆకాశంలో నెలపొడుపు కోసం వేయి కళ్ళతో ఎదురు చూడటం అనాదిగా వస్తున్నదే ఈద్ కు ముందు రోజు కూడా అదే తహతహ ఆత్రుత ఇక నెలవంక కనిపిస్తే ప్రతి ఇంట్లో సందడే సందడి ఆనందాలకు అవధులే ఉండవు తెల్లవారుజాము నుంచే ఉపవాస దీక్షలో ఉన్నప్పటికీ ఏదైనా కారణంతో రోజా పాటించకపోయినా ప్రతి ముస్లిం ఈద్ ప్రార్ధన చేయాల్సిందే తెల్లవారుజామున లేచి ఉదయం ప్రార్ధనలు పూర్తి చేసుకోవాలి ఆ తర్వాత ఇంట్లో పిల్లలు పెద్దలు అంతా కొత్త దుస్తులు ధరిస్తారు తమ ఆర్థిక పరిస్థితిని బట్టి ఉన్నంతలో తీపి పదార్థాన్ని తయారు చేసుకుని వాటిని భుజించిన తర్వాత దర్గాకు వెళ్లి సామూహిక ప్రార్ధనల్లో పాల్గొంటారు అయితే ఇక్కడ ఓ విషయాన్ని గుర్తించాలి ప్రతి ముస్లిం సమాజ్ కు ముందే ఫిత్రా (తన స్థాయిని బట్టి రెండు పూటలా భోజనానికి సమానమైన ధనాన్ని నిరుపేదలకు దానమివ్వాలి) చేయాలి ప్రతి ముస్లిం ఈ విషయాన్ని తప్పక పాటించడం జరుగుతుంది ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## జమాలుద్దీన్ ఎండి అఫ్జల్ పాషా కు రంజన్ శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ దేవజు తిరుమల సదానందం



నర్సంపేట మార్చి 31 (తెలంగాణ పత్రిక) పవిత్రమైన రంజాన్ పర్వదినం సందర్భంగా.1వ వార్డు మాజీ కౌన్సిలర్ మిత్రులు ఎండి జమాలుద్దీన్ ఎండి అఫ్జల్ పాషా కు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.రంజాన్ పర్వదిన సందర్భంగా మన అందరిలో సోదర భావాన్ని పెంపొందించి,మనలో కొత్త ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షిస్తూ...1వ వార్డు ముస్లిం సోదర సోదరీమణులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు..1వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం.

## మండల కేంద్రంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా రంజాన్ వేడుకలు పిల్లలు,పెద్దల ఆత్మీయ ఆలింగనాలు



నార్సింగి మార్చ్ 31 తెలంగాణ పత్రిక :బుధవారం నెలవంక కనబడినాక ముస్లింల పవిత్ర మాసం రంజాన్ నెల ముగిసిన అనంతరం గురువారం ఈద్ ఉల్ ఫితర్ జరుపుకున్నారు. నెలవంక కనబడ్డ నాటి నుంచి మరుసటి నెల నెలవంక కనబడే వరకు ముస్లింలు రంజాన్ మాసం అంతా భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలు (రోజా), తరావీహ్, ఎతేకాఫ్, చివరి పది రోజులలో షబ్ ఎ ఖదర్ రాత్రి జగరణలు, దాన ధర్మాలు, ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ గడుపుతారు. ఇస్లాం పునాదులు ఐదు స్తంభాల పై ఉంటాయి. అల్లాహ్ యొక్క ముఖ్య ఆదేశాలైన ఐదు ముఖ్య సూత్రాలలో రోజా, జకాత్ రెండూ ఉన్నాయి. రోజా ప్రతి ముస్లిం, జకాత్ ధనిక వర్గం వారు తప్పక ఆచరించాలని అల్లాహ్ యొక్క ఆదేశం.రంజాన్ పండుగ కు ఈద్ ఉల్ ఫితర్ అని కూడా అంటారు. ఫితర్ అంటే దానం అని అర్థం. ప్రతి వ్యక్తి ధనిక పేద అందరూ రెండున్నర కిలోల ధాన్యం లేదా అంత మొత్తం పేద వారికి దానం చేయడం విధి,పండుగ నమాజ్ కు ముందు దానం చేయాలని నియమం.రంజాన్ పండుగ కు ముందు జకాత్ కూడా ఇస్తారు. జకాత్ ధనిక వర్గం వారు తప్పనిసరిగా ఇవ్వాలి. తమ సంపద లో నుంచి రెండున్నర శాతం అర్హులైన పేదలకు దానం చేయాలని ఇస్లాం మతం లో స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. ఫిత్రా, జకాత్ యొక్క ముఖ్య ఉద్దేశం డబ్బులు ఉన్నవారే కాకుండా పేదలు కూడా పండుగ ను సంతోషంగా జరుపుకోవడం. రంజాన్ నెల ముగింపు షవ్వాల్ నెల మొదటి రోజు ఈద్ గాహ్ లలో ప్రత్యేక నమాజ్ చేసి, ప్రార్థనలు చేసి, పెద్దల వద్ద పిల్లలు దీవెనలు తీసుకుంటూ అలయ్ బలయ్ తో శుభాకాంక్షలు తెలుపుతూ రంజాన్ ను జరుపుకుంటారు. ఈద్ నమాజ్ కొరకు ప్రతి ఈద్ గాహ్ లలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తారు. మండల కేంద్రంలోని నార్సింగి ఈద్ గాహ్ లో జామియా మస్జిద్ కమిటీ అధ్యక్షుడు చాంద్ ఖురేషి, కమిటీ సభ్యుడు అబ్దుల్ ఖాదర్, అకౌంటెంట్ సలీం షేక్ ల ఆధ్వర్యంలో ప్రార్థనల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జామియా మస్జిద్ ఇమామ్ అహ్మద్ రజా బోధనలు, ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన బోధిస్తూ సమానత్వం, సమన్యాయం, పరమత సహనం, సహాయ గుణం , దయాగుణం వంటి విషయాల గురించి వివరించారు. రంజాన్ నెలలో దైవ ప్రార్థనలో గడిపిన విధంగా ఎల్లప్పుడూ జీవితాన్ని గడపాలని, లోక పరలోక విజయం దైవిక మార్గంలో నే ఉన్నదని, ప్రవక్త ముహమ్మద్ చూపిన మార్గంలోనే నడవాలని, ఇస్లాం శాంతి ని కోరే మతమని అన్నారు. అనంతరం ప్రపంచ శాంతి, లోకంలో జరిలుగుతున్న అరాచకాలను అరికట్టాలని, సోదర భావాన్ని అందరిలో నింపాలని అల్లాహ్ ను ప్రార్థించారు. ఈ సందర్భంగా పండుగ జరుపుకుంటున్న ముస్లిం సోదరులకు పలు రాజకీయ పార్టీల నాయకులు ఈద్ గాహ్ ఆవరణలో శుభాకాంక్షలు తెలిపారు.

## బస్టాండుకు మైక్ సెట్ అందించిన గంటా రవీందర్...




పాలకుర్తి,మార్చి31(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కు మైక్ సెట్ అందించారు. ప్రయాణికులకు బస్సు వేళలు, బస్సులు ఎటువైపు వెళ్తాయో తెలియజేయడానికి మైక్ సెట్ అవసరమని కంట్రోలర్ కోరగానే మైక్ సెట్ అందించారు. నెల క్రితం చలివేంద్రం కూడా ఏర్పాటు చేశారు. ఐదు ఫ్యాన్లు, ట్యూబులు, ప్రయాణికులు కూర్చోవడానికి ఎనిమిది బెంచీలు కూడా గతంలో అందజేశారు. ఈ సౌకర్యాల ఏర్పాటుతో ప్రయాణికులు సంతోషిస్తున్నారని కంట్రోలర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లింగారెడ్డి, మహాత్మా హెల్పింగ్ హాండ్ సభ్యులు పోతుగంటి నర్సయ్య, తండ మల్లయ్య, దోపతి రాంరెడ్డి, శీల లింగయ్య, సురేష్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు..

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

పాలకుర్తి,మార్చి31(తెలంగాణ పత్రిక):మండల కేంద్రంలోని ఎస్ .సి కాలనీ కి చెందిన గాదెపాక లచ్చయ్య అనారోగ్యంతో ఈ నెల 21వ తేదీన మృతి చెందగా పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోం మల్లయ్య ఆదివారం లచ్చయ్య దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరమార్శించి క్వింటా బియ్యం అందించి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతుడి కుమారులు రమేష్, సునీత, మల్లేష్, అంజమ్మ, శ్రీధర్, శ్రీకాంత్, రాజీవ్కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మగాని నాగయ్య, పెనుగొండ రమేష్, బైరు భార్గవ్, ఎడవెల్లి సుభాష్, (రిటైర్)డాక్టర్ గద్దల యాకసోమయ్య, ఎడవెల్లి సునీల్ మహాజన్, పన్నీరు వెంకన్న, అంజిరావు, ఎడవెల్లి పురుషోత్తం,కొంగరి రాములు, రెహమాన్, బిజ్జాల సోమన్న, బొబ్బల శ్రీనివాస్,ఆకుల నాగరాజు, కత్తుల రాం చందర్, గాంధారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పవిత్ర రంజాన్ వేడుకలు

## -ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి-ఆధ్యాత్మికతకు రంజాన్ పవిత్రమైన మాసం- ముస్లింలందరికీ రంజాన్ శుభాకాంక్షలు: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి మార్చి 31(తెలంగాణ పత్రిక): పవిత్రమైన రంజాన్ పండుగను పురస్కరించుకుని, పాలకుర్తి పట్టణంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక నమాజ్ ప్రార్థన కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసి, పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..రంజాన్ అనేది నిస్వార్థతకు,ఉపవాసానికి, ఆధ్యాత్మిక నియమనిష్టలకు ప్రాతినిధ్యం వహించే పవిత్రమైన సమయం. ఈ నెల మనలో సహనాన్ని పెంపొందించి, దయా కరుణలు నింపుతుందని మతాల మధ్య సౌహార్దం, భౌతికాభివృద్ధి కన్నా మానవత్వం ప్రధానమని ఈ పండుగ గుర్తు చేస్తుంది.. ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు. మీ కుటుంబాల్లో ఆనందం, శాంతి, ఆయురారోగ్యాలు నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి, మతభేదాలు లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేరేలా నా కృషి కొనసాగుతుంది. అందరి ఆశీర్వాదాలతో ప్రజాసేవ నిరంతరం సాగుతుంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్లిం పెద్దలను, మతగురువులను కలిసి పరస్పర శుభాకాంక్షలు మార్చుకున్నారు. అనంతరం ప్రజలతో ముచ్చటించి, వారి అభిప్రాయాలు స్వీకరించారు..

# ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ డే వేడుకలు అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎం.ఈ.ఓ సారయ్య




తన అనుభవాలను వివరిస్తున్న దిశ ఆర్.సీ ఇంఛార్జి నాంపల్లి మురళీధర్

నర్సంపేట (తెలంగాణ పత్రిక):నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో శనివారం రోజు స్కూల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి కొర్ర సారయ్య హాజరయ్యారు.

జెడ్పిఎస్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల నివేదికను సీనియర్ ఉపాధ్యాయులు జీ.కిరణ్ సమర్పించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. తెలంగాణ జాగృతి కళాకారులు నెల్లుట్ల సుమన్ టీం కల్చరల్, ఫోక్, సినిమా సాంగ్స్ తో కార్యక్రమాన్ని రసవత్తరంగా కొనసాగించారు. ఆర్టిస్ట్ బొమ్మ శ్రీనివాస్ మిమిక్రీతో ఆకట్టుకున్నారు. మార్షల్ ఆర్ట్స్ లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఇటుకాలపల్లి జెడ్పిఎస్ఎస్ పాఠశాల పీ.ఎం శ్రీ పథకంలో ఎన్నిక కావడం పట్ల మండల విద్యాశాఖ అధికారి సారయ్య సంతోషం వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలలకుఉ దీటుగా విద్యా బోధన చేస్తున్నట్లు పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని ప్రశంసించారు. జెడ్పిఎస్ఎస్ ఇటుకాలపల్లి పాఠశాల మొదటి బ్యాచ్ టాపర్ నాంపల్లి మురళీధర్ పాఠశాలతో తనకున్న అనుభవాలను పంచుకున్నారు. ఇరవై ఏండ్ల కిందట ప్రభుత్వ పాఠశాల వసతులతో పోల్చితే ప్రస్తుతం చాలా మెరుగైనట్లు తెలిపారు. అప్పట్లో సిబ్బంది కొరతతో ఒక టీచర్ రెండు సబ్జెక్ట్స్ చెప్పే పరిస్థితి ఉండేదన్నారు. ప్రస్తుతం నిష్ణాతులైన బోధన సిబ్బంది ఉన్నట్లు గుర్తు చేశారు. మన ఊరు మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాల వంటి పలు పథకాలతో పాఠశాల స్వరూపం మారిపోయిందన్నారు. తరగతి గదుల్లో నూతన బెంచీలు, కంప్యూటర్ ల్యాబ్, తాగునీటి సౌకర్యం, టాయిలెట్స్ సహా పలు మౌలిక వసతులు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ మహేశ్వరి, కొన్కటి. గణేష్ (స్థల దాత), మేర్లు, శ్రీనివాస్, సున్నపు.కొమ్మాలు, కట్ల, సుధాకర్, భూక్య, వీరన్న, జమాండ్ల, చంద్రమౌళి, తాళ్ళ పెల్లి, అశోక్, బోరగాని కృష్ణ, బొడిగే వినయ్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మంగ్య, శ్రీనివాస్, డీ. రవీందర్, హార్షు, కిరణ్, ఏ. రవీందర్, కల్పనాదేవి, నాజ్ ఫాతిమీ, డానియల్ పాల్, సుధాకర్, ప్రతాప్, రఘుపతి, ప్రభాకర్, వెంకటయ్య, ఆండాళు, అరుణ, చందన, శ్రీలత, శ్రీనివాస్, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడ మండల మాకుల క్షేత్ర ఆలయ కార్య నిర్వహణ అధికారి మొండి వైఖరిని విడాలి

## విగ్రహ ప్రతిష్ఠ మ్యారామ యాడీ లేదా దండి మ్యరామ యాడీ లేదా జగదాంబ మాత మీరు మీద విగ్రహ ప్రతిష్ఠ చేయాలి మారెమ్మ కు లంబాడీలకు ఎలాంటి సంబంధం లేదు - జాదవ్ రమేష్ నాయక్






డోర్నకల్ మార్చి 31(తెలంగాణ పత్రిక) రాష్ట్రం లో ఎంతో మంది బంజారాలు బావ్ సింగ్ బావ పేరు మీద డోర్నకల్ నియోజక వర్గ మరిపెడ మండల మరిపెడ రెవిన్యూ గ్రామ పరిధి లో ఉన్న మాకులా తండా లో ఉన్న మాకుల పుణ్య క్షేత్రానికి దర్శించుకుంటారు ఇది మా గిరిజన లంబాడీల యొక్క తర తరాల నుండి జరుగుతున్న ఆనవాయితీ. మా బంజారాల యొక్క సప్త భవాని మాత లో ఒక్కటి అయిన మ్యారమా యాడీ ( జగదంబ మాత)ను కూడా ఈ రోజు మారేమ్మ గా మార్చాలి అని విగ్రహ ప్రతిష్ఠాపన చేస్తున్న విధానమును లంబాడీలు గా మేము ఖండిస్తున్నాం ఇప్పుడు ఆలయ కార్య నిర్వహణ అధికారి మొండి వైఖరిని వీడాలి అని కోరుతున్నాము. లేని యెడల విగ్రహ ప్రతిష్ఠాపన ను అడ్డుకుంటామని అని గిరిజన లంబాడీల తరుపున హెచ్చరిస్తున్నాము.అలాగే అందులో భాగంగానే మా యొక్క తండా లలో భావ్ సింగ్ అనే పేర్లు కనపడుతాయి, మాకుల క్షేత్రం లో ఉన్న ముల విరాట్ ను భావ్ సింగ్ బావ పేరు మీద దర్శించు కుంటున్నారు, కానీ కాల క్రమేణా ఆధిపత్య వర్గాల వారు దాని పేరు ను వేంకటేశ్వర స్వామి పేరు మీద మార్చి మమ్మల్ని మా యొక్క ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీస్తున్నారు,ఇప్పటి కి అయిన చూడవచ్చు మాకుళ పుణ్య క్షేత్రం లో ముల విరాట్ కి వేంకటేశ్వర స్వామి రూపానికి ఎలాంటి సంబంధం లేదు అనే విషయాన్ని గ్రహించాలి అయిన కూడా భావ్ సింగ్ బావ ను రూపు మార్చి , భావ్ సింగ్ బావ పేరు ను కనుమరుగు చేసే చర్యను అడ్డుకోవాల్సిన బాధ్యత బంజారాల మీద ఉంది.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే బీసీలకు న్యాయం

## -అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ- పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలనే డిమాండ్ తో హలోబీసీ..చలో ఢిల్లీ-ఢిల్లీ బయలుదేరే ముందు మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిసిన వేముల మహేందర్ గౌడ్

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి,31 (తెలంగాణ పత్రిక): కాంగ్రెస్ ప్రభుత్వంతోనే బీసీలకు అన్ని రకాలుగా న్యాయం జరుగుతుందని అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనన్న పిలుపు మేరకు.. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ ల నేతృత్వంలో చేపట్టిన హలో బీసీ..చలో ఢిల్లీ కార్యక్రమం సందర్భంగా ఢిల్లీ బయలుదేరే ముందు సోమవారం హన్మకొండలోని రాంనగర్ లో గల మంత్రి కొండా సురేఖ నివాసంలో బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి..పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు ఎన్నికల ముందు బీసీలకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు జనగణన చేపట్టి..శాసనసభలో బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింప చేశారన్నారు. ఆ బిల్లును



కేంద్రానికి పంపించడం జరిగిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెంటనే ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేసి..బీసీ రిజర్వేషన్ల బిల్లుకు చట్టబద్ధత కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదర్శంగా తీసుకుని జనగణనలో కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని మంత్రి డిమాండ్ చేశారు.

# స్వామి వారిని దర్శనం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు...

మంగపేట,మార్చి,31 (తెలంగాణ పత్రిక) మండలం లోని హేమచల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దేవస్థానం కు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి ఆధ్వర్యంలో వెళ్లి స్వామి వారిని దర్శనం చేసుకొని మే నెలలో రానున్న కల్యాణ మహోత్సవం కు కావాల్సిన వసతులు తెలుసుకోని భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు తగిన ఏర్పాట్లు ధనసరి అనసూయ సీతక్క దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని ఆలయ ప్రధాన అర్చకులు శేఖర్ అయ్యగారికి శాలువా తో సత్కరించారు ఈ కార్యక్రమం లో... జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు గుమ్మడి సోమయ్య,జిల్లా ఉపాధ్యక్షులు వల్లిపల్లి శివయ్య,జాతీయ మిర్చి టాస్పోర్ట్ డైరెక్టర్ నాసిరెడ్డి సంబశివారావు,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు,జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కాటబోయిన నర్సింహారావ్, జిల్లా కార్యదర్శి పూజారి సమ్మయ్య,మండల ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కారుపోతుల నర్సయ్య గౌడ్,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు పళ్ళికొండ యాదగిరి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ



హీదయతుల్లా,సింగల్ విండో డైరెక్టర్ గంటా సునీత రామారావు, సీనియర్ నాయకులు... సున్నం ఆనందం,వెంగల బుచ్చిరెడ్డి,గంగినేని శేషగిరి,తుమ్మల ముఖర్జీ, బోనుగు హనుమంతరావు, గడ్డం చిరంజీవి, ఎర్రంగారి సురేష్,నిమ్మల రాంబాబు, లక్ష్మన్,మరియు మండల సీనియర్ నాయకులు పాల్గొన్నారు....

# 17వ సారి రక్తదానం చేసిన అలువాల పృద్వి



మంగపేట ,మార్చి, 31 (తెలంగాణ పత్రిక):బ్లడ్ డోనర్ మరియు మోటివేటర్, సామాజిక సేవకుడు మరియు యువనేతాజీ ఫౌండేషన్ ప్రధాన సభ్యుడు వరంగల్, శివనగర్ కు చెందిన అలువల పృద్వి ఈరోజు రక్తదానం చేయడం జరిగింది. వరంగల్ లోని ఎంజీఎం బ్లడ్ బ్యాంకులో ఉగాది మరియు రంజాన్ పర్వదినాల సందర్భంగా 17వ సారి స్వచ్ఛందంగా రక్తదానం చేశాడు. అనంతరం యువ నేతాజీ ఫౌండేషన్ అధ్యక్షుడు కొత్తకొండ అరుణ్ కుమార్, కానిస్టేబుల్లు కన్నె రాజు, బొట్టు కమలాకర్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ ల చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకోవడం జరిగింది. తను రక్తదానం చేయడంతో పాటు ఎంతో మందిచే రక్తదానం చేయించడం, అనేక అనాధాశ్రమాలు మరియు వృద్ధాశ్రమాలలో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయించడం, అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం, వాట్సాప్ ఫేస్బుక్, యూట్యూబ్ మరియు ఇంస్టాగ్రామ్ ల ద్వారా ఎంతో మందిని చైతన్యవంతం చేసి అన్నదానం, రక్తదానం చేసేటట్లు స్ఫూర్తిని నింపే అలువాల పృద్విని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. పృద్వి వరంగల్ శివనగర్లో ఒక చిన్న టీ కొట్టు నడుపుతూ, చిన్నచిన్న పెయింటింగ్ లాంటి పనులు చేసుకుంటూ కూడా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తాడు. ఈ సందర్భంగా పృద్విని ఫౌండేషన్ సభ్యులు, కాలనీవాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజుకానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# భూపాలపల్లి నియోజకవర్గం ముస్లిమ్ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు చెప్పిన ఎమ్మెల్యే జీ.ఎస్సా.ర్...



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి,31 (తెలంగాణ పత్రిక): భూపాలపల్లి పట్టణం కేంద్రంలోని సి ఆర్ నగర్ లో గల ఈద్గాలో ముస్లిమ్ సోదరులు నమాజు కార్యక్రమంలో భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు లిశ్రీ గండ్ర సత్యనారాయణ రావు లి హాజరై ముస్లిం సోదరులకు, సోదరీమణులకు పవిత్ర రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం త్యాగం, ఉపవాసం, దైవభక్తి, సమానత్వం, సహనానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఈ పవిత్ర నెలలో ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో స్నేహసౌహార్దాలు మరింత బలపడాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం అందరికీ ఆనందాన్ని, శాంతిని, సుఖశాంతులను కలిగించాలని ఆకాంక్షిస్తూ, ఈ సందర్భంగా ప్రజలంతా ఐక్యతా సౌభ్రాతృత్వంతో ఉండాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, నియోజకవర్గంలోని ముస్లిం సోదరులకు అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తామని, ప్రభుత్వ పథకాలను వారికి మరింత చేరువ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలందరూ సుఖశాంతులతో, ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఎమ్మెల్యే కోరుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిమ్ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ మండలం నాయకులు పాల్గొన్నారు.

# యువత ఐక్యంగా ఉంటూ సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడాలి: ఏసీపీ నరసయ్య

## -బమ్మెర లో చలివేంద్రం ప్రారంభం



పాలకుర్తి,మార్చి31(తెలంగాణ పత్రిక): పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామంలో గల ఫ్రెండ్స్ పరపతి సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభోత్సవానికి వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య, ఎస్సై దూలం పవన్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బస్టాండ్ దగ్గర బొమ్మెరలో పోతన విగ్రహానికి పూలమాలవేసి అనంతరం చలివేంద్రం ప్రారంభించిన ఏసిపి .ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ.. యువత కలిసికట్టుగా ఉంటూ సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే మంచి పనులు చేయాలని ఆకాంక్షిస్తూ అలాగే ఇంత చక్కటి ఆలోచనతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన ఫ్రెండ్స్ పరపతి సంఘాన్ని మెచ్చుకున్న ఏసిపి నర్సయ్య , పాలకుర్తి ఎస్సై పవన్ కుమార్.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ పరపతి సంఘం సభ్యులు జంపాల రాజు, పెంతల సోమన్న జి రవి, పి అశోక్,ఏ అశోక్ డి అశోక్, బి పరశురాములు,ఎన్ బీమ, ఏ రవి,జే సంపత్,డి నరేష్, కే సురేష్, డి ఉపేందర్, బి మల్లేష్, జి శ్రీనివాస్, బి మదన్,బి అశోక్ గ్రామస్తులు ఎం ప్రశాంత్ ఆర్ సోమేశ్వర్, ఎం బుజెంధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి ముఖ్యులకు గ్రామస్తులకు యువకులకు మా ఫ్రెండ్స్ పరపతి సంఘం తరపున కృతజ్ఞతలలు తెలియజేశారు



# హలో బీసీ..చలో ఢిల్లీకి భారీగా తరలిన బీసీ సంఘం నేతలు

## -జెండా ఊపి బీసీ నేతలను కార్యోన్ముకుల్ని చేసి ఢిల్లీకి పంపిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరీ రవికృష్ణ గౌడ్

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి,31 (తెలంగాణ పత్రిక): రాహుల్ గాంధీ చేపట్టిన జూడో యాత్రలో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి విచ్చేసిన సందర్భంలో బీసీ కులస్తులకు ఇచ్చిన మాట ప్రకారం..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణన చేపట్టి..బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ..రాష్ట్ర అసెంబ్లీలో బీసీ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించడం హార్షనీయమని, ఆ బిల్లును రాష్ట్ర అసెంబ్లీ ఆమోదిస్తూ కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందని..కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి..ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లును ప్రవేశపెట్టి..ఆమోదింప చేయాలని, బీసీ రిజర్వేషన్ల బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ..బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హలో బీసీ..చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చి ఏప్రిల్ 2న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీల పోరు గర్జన చేపట్టడంతో..బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ నేతృత్వంలో 200 మంది బీసీ నేతలు ట్రైన్ లో ఢిల్లీకి తరలి వెళ్లారు. కాగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరీ రవికృష్ణ గౌడ్ జెండా ఊపి బీసీ సంఘం నేతలను కార్యోన్ముకుల్ని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన చేపట్టి..బీసీలపై తనకు ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నారన్నారు. అదేవిధంగా దేశ జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీల కులాలను లెక్కించమంటే బిజెపి నేతృత్వంలోని కేంద్ర



ప్రభుత్వం బీసీలపై వ్యతిరేకత ప్రదర్శిస్తుందని, కుక్కలను, నక్కలను, పిల్లులను లెక్కించే బిజెపి ప్రభుత్వం బీసీలపై కక్ష సాధింపు చర్యలు చేపడుతుందన్నారు. బీసీలపై బిజెపికి ఏమాత్రం ప్రేమ ఉన్న..జనగణనలో కులగణన చేపట్టాలని, బీసీల జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసి పంపించిన విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు చిర్ర రాజు గౌడ్, తెలంగాణ గౌడసంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోనగాని యాదగిరి గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు దాడి మల్లయ్య యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్గౌడ్, బీసీ విద్యార్థి సంఘం కేయూ ఇన్చార్జి నాగరాజు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసానికి గడువు పెంచాలి..



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు / ఇనుగుర్తి మార్చి 31: రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 20 వరకు గడువు పొడిగించాలని జిల్లా బీసీ నాయకులు బొమ్మెర సతీష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన ఇక్కడ మాట్లాడుతూ.. కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు మీ-సేవ నుంచి తీసుకోవడంలో సర్వర్ పని చేయక తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు. యువత దరఖాస్తుల కోసం మీసేవ ఆఫీసుల ముందు పడిగాపులుండాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. నిజంగా యువత ఉపాధి అవకాశాలు పొందాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే దరఖా చేసుకోవడానికి గడువు పెంచడంలో వెనుకాడ వద్దన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

### బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షణ-జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ( ఐపీఎస్)



తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 31:మునుగోడు రోడ్డు ప్రార్థన మందిరం ఈద్గాను సందర్శించి, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మునుగోడు రోడ్డు ఈద్గాను సందర్శించి ప్రార్థన లో పాల్గొని జిల్లాలో ప్రార్థన మందిరాలు వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకొనేందుకు జిల్లా వ్యాప్తంగా పటిష్ఠ పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగిందనీ జిల్లా ఎస్పి తెలిపారు. నెల రోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాసా దీక్షలు చేసి నేటితో ముగించుకోవడం జరుగుతుందని అన్నారు. రంజాన్ పర్వదినం పురస్కరించుకొని ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఆయుర్ఆరోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ముస్లిం సోదరులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి



గజ్వేల్ టౌన్, మార్చి 31, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణంలో ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని ఈద్గావద్ద సోమవారం ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి ముస్లిం సోదరులను కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మోహన్ అన్నగారి రాజిరెడ్డి, సమీర్ ఇర్షాద్, నాయకం శ్రీనివాస్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా, మామిడి కృష్ణ స్వామి, రాజలింగం గౌడ్, బుచ్చిరెడ్డిలతా, సాయిరాం జాలగామ గ్రామ అధ్యక్షులు నాయకం శ్రీనువాసు, మజీద్ కమిటీ అధ్యక్షులు మతిన్ భాయ్, రెండో వార్డ్ అధ్యక్షులు కప్ప భాస్కర్, ఆర్అండ్ఆర్ కాలనీ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## షబ్బీర్ అలీని కలిసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ



కామారెడ్డి, మార్చి 31,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) రంజాన్ పర్వదిన సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మజీద్ వద్ద జరిగిన రంజాన్ పండగ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ను సోమవారం కలిసి జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీలు రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన సిపిఐసుజాతనగర్ మండల నాయకులు

సుజాతనగర్ మండలం మార్చి 31 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,సుజాతనగర్ మండల వాస్తవ్యులు, సిపిఐ మండల నాయకులు బొడ్డు కేశవరావు - నాగమణి దంపతులు 31వ వివాహ వార్షికోత్సవంలో అడుగు పెడుతున్న సందర్భంలో వారి స్వగృహానికి వెళ్లి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందిలి సిపిఐ సుజాతనగర్ మండల కార్యదర్శి భూక్య దస్రు , జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి పాపారావు సుజాతనగర్ సిపిఐ సంయుక్త కార్యదర్శి కొమారి హనుమంతరావు ,ఏఐటీయూసీ మండల అధ్యక్షులు వీర్ల మల్లేష్ , మాజీ ఎంపిటిసి మూడ్ గణేష్ భూక్య శ్రీను , వీర్ల దుర్గ ప్రసాద్ దండు సురేష్ మండే నాగేశ్వరావు , కొమరి కృష్ణ భూక్య రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస పథకం గడువు

# ఏప్రిల్ 14 వరకు పొడగించిన రాష్ట్ర ప్రభుత్వం

### - అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

### - మున్సిపల్,మండల కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తు చేసుకోవాలి- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 31:రాజీవ్ యువ వికాస పథకం కింద దరఖాస్తు చేసుకునే తేదీని ఏప్రిల్ 14 వరకు పొడగించిన రాష్ట్ర ప్రభుత్వం.జిల్లాలోని నిరుద్యోగ ఎస్సి,ఎస్టి,బిసి, మైనారిటీ ,ఓబిసి, ఈ బీసీ యువత రాజీవ్ యువ వికాస్ పథకానికి మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ ప్రజా పాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తు చేసుకోవాలి- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకుగానుహా ఏప్రిల్ 14 లోగా మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారీలు రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు,అధికారులతో రాజీవ్ యువ వికాసం పై వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు.రాజీవ్ యువ వికాసం అమలలో భాగంగా నల్గొండ జిల్లాలో దరఖాస్తుల పరిస్థితినిహా జిల్లా కలెక్టర్ ఉప ముఖ్యమంత్రి కి వివరిస్తూ రాజీవ్ యువ వికాసం కింద ఇప్పటి వరకు 22,356 దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా స్వీకరించడం జరిగిందని తెలిపారు.నల్గొండ ,మిర్యాలగూడ ల నుండి ఎక్కువగా దరఖాస్తులు వచ్చాయని, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకించి రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించి ప్రజాపాలన సేవా కేంద్రాన్నిహా ఏర్పాటు చేశామని చెప్పారు.హా మాన్యువల్ దరఖాస్తులను స్వీకరించేందుకుగాను, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ కమిషనర్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో ఖాళీ దరఖాస్తు ఫారాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. అదేవిధంగా ఇప్పటివరకుహాహా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అన్ని దరఖాస్తుల ప్రింట్ కాపీలు తీసి సిద్ధంగా ఉంచుతామని తెలిపారు.హా రాజీవ్ యువవికాసం కిందహా స్వయంహా ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 లోగా దరఖాస్తు చేసుకునే విధంగాహాహా అన్ని గ్రామాలు, మండల, మున్సిపల్ కేంద్రాలలో విస్తృత ప్రచారం కల్పిస్తామని, అలాగే టామ్ టామ్ చేయిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.రాజీవ్ యువ వికాసం కింద జిల్లాలోని యువత స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 లోగా మండల,మున్సిపల్ ప్రజాపాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తు చేసుకోవాలని జిల్లాలోని నిరుద్యోగ ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓ బి సి ,ఈ బి సి యువతను కలెక్టర్ కోరారు.రాజీవ్ యువ వికాసానికి సంబంధించి సందేహాల నివృత్తికి గాను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో టోల్ ఫ్రీ నంబర్ 18004251442 ను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ నెంబర్ కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ పథకం అమలుకు నల్గొండ జిల్లాలో ఎస్ సి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ను నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు.అంతకుముందు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాజీవ్ యువ వికాస పథకంపై మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం సుమారు 10 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి నిరుద్యోగ ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనారిటీ, ఓబీసీ ,ఈ బీసీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్లు ఈ పథకంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అమలు చేయాలని, క్షేత్ర స్థాయి వరకు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి పథకం విధి విధానాలను స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. అలాగే జిల్లా మంత్రులు ,శాసనసభ్యులతో రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించి ఎప్పటికప్పుడు ప్రజలకు తెలిసే విధంగా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. యువత వారి కాళ్లపై వారు నిలబడి స్వయం ఉపాధి పొందెందుకు ఇది చక్కటి అవకాశం అని, అందువల్ల ఈ పథకంలో పని చేసే ప్రతి ఒక్కరు మనసుపెట్టి పనిచేయాలని, రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకునే తేదీని పొడిగించాలని క్షేత్రస్థాయి నుంచి వచ్చిన అభ్యర్థనలను దృష్టిలో ఉంచుకొని ఏప్రిల్ 14 వరకు దరఖాస్తు చేసుకునే తేదీని పొడగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ పథకం కింద అర్హత పొందిన లబ్ధిదారులకు జూన్ 2న సాంక్షన్ ఉత్తర్వులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం దశలవారీగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆన్లైన్లో దరఖాస్తుల ను స్వీకరించడంలో ఉన్నహా ఇబ్బందులను అధిగమించేందుకు గాను అన్ని మండల ప్రజా పాలన సేవా కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజాపాలన సేవా కేంద్రాలలో మాన్యువల్ గా దరఖాస్తులను స్వీకరించాలని ఆదేశించారు.



ఆన్లైన్ పోర్టల్ నుండి కేవలం ఖాళీ దరఖాస్తులు మాత్రమే డౌన్లోడ్ చేసుకోవాలన్నారు . ఇక పై ఎలాంటి అప్లికేషన్లను ఆన్లైన్లో అనుమతించవద్దని,హా ఇదివరకు ఆన్లైన్ ద్వారా స్వీకరించిన అన్ని దరఖాస్తులహా కాపీలను ప్రింట్ తీసి ఉంచుకోవడంతోపాటు ,డేటా ఎంట్రీ చేయాలని చెప్పారు . ఇకపై రాజీవ్ యువ వికాసం కింద దరఖాస్తు చేసుకునేవారు దరఖాస్తులను మండల ప్రజా పాలన సేవ కేంద్రాలలో తీసుకోవాలని, దరఖాస్తులను పూర్తిచేసి మండల ప్రజా పాలన కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాలలోని ప్రజాపాలన కేంద్రాలలో ఇవ్వాలని ఆయన పునరుద్ఘాటించారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ, ఓ బి సి, ఈ బీసీ యువతకు స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తున్నప్పటికీ అవి సరైన విధంగా అమలు కావటం లేదని, అందుకే రాజీవ్ యువ వికాస పథకాన్ని అమలు చేసేందుకు నిర్ణయించడం జరిగిందని, రాజీవ్ యువ వికాస పథకం లో నాణ్యతను ఏ విధంగా పెంపొందింప చేయాలో జిల్లా కలెక్టర్లు ఆలోచించాలని, ఈ పథకం కింద ఏర్పాటు చేసిన యూనిట్లు శాశ్వతంగా ఉపాధి పొందేలా ఉండాలని ,ప్రతి జిల్లాలో ఈ పథకాన్ని ప్రత్యేకంగా ప్రత్యేకంగా పర్యవేక్షించేందుకు అధికారిని నియమించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, సందీప్ కుమార్ సుల్తానియా, శ్రీధర్, తదితరులు సూచనలు, సలహాలు చేశారు.అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి, ఇతర అధికారులు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని

# హైదరాబాదులో ఏప్రిల్ 8న ధర్నా

### జయప్రదం చేయాలనిఅమ్మపురం గ్రామంలో న్యూడెమోక్రసీ పోస్టర్ ఆవిష్కరణ

డోర్నకల్ మార్చి 31(తెలంగాణ పత్రిక): చత్తీస్ ఘడ్ లో ఆదివాసులపై ఆదివాసి జాతి హననాన్ని ఆపాలని,నక్సలైట్లపై బూటకపు ఎన్కౌంటర్లను నిలిపివేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఏప్రిల్ 8న హైదరాబాద్ ధర్నా చౌక్ ఇందిరా పార్క్ దగ్గర జరుగు ప్రజాధర్నా ను జయప్రదం చేయాలని. కోరుతూ ఈరోజు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న, ప్రసంగిస్తూ జెల్ జంగిల్ జమీన్ హమారా హాయ్ అంటూ అడవిని అడవిలోని సహజ సంపదను రక్షించుకునేందుకు సాగిస్తున్న ఆదివాసీల వీరోచిత పోరాటంపై క్రూర మరణకాండము నిర్వహించాలని. అన్ని వర్గాల ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నామని వారన్నారు. ఆదివాసీల జీవిస్తున్న అటవీ ప్రాంతాల్లో చట్టాల విరుద్ధంగా తాము ప్రమాణం చేసిన రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ పాలన కొనసాగిస్తున్నారు.ఆదివాసీల సంపద అయిన అడవి పై కార్పొరేట్ శక్తుల కన్ను పడి ఆదివాసీల కాళ్ళ కింద ఉన్న 83 రకాల ఖనిజ సంపద ను దోచుకోవడం కోసం వారికి అడ్డుస్తున్న ఆదివాసీలను ఆదివాసుల కోసం పోరాడే వారిని ప్రశ్నించే వారిని క్రూర నిర్బంధంతో ఎన్కౌంటర్లు చేస్తూ



హతమారుస్తున్నారని వారన్నారు. ఆదివాసీల హక్కు అయినా ఐదవ షెడ్యూల్లో వారి పర్మిషన్ లేకుండా హక్కులను కాలరాస్తూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారిని హతమారుస్తున్నాయని వారి సంపదను దోచుకుంటున్నాయని ఆదాని అంబానీ కంపెనీలకు పర్మిషన్ ఇవ్వడం కోసం పదివేల సైన్యంతో గ్రామాలపై ఆదివాసీలపై దాడులు చేస్తూ హతమారుస్తున్నారని వీటిని వ్యతిరేకిస్తూ ప్రజలు ప్రజాస్వామికవాదులు పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దొనికె ఎల్లయ్య సోమయ్య ,నాగమ్మ ,సోమక్క, దర్గయ్య, ఏసోబు, లక్ష్మి, నారాయణ, ఉప్పలమ్మ, మంగమ్మ, ఉపేంద్ర, కేతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా. ముస్లిం సోదరులకు. రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన.కొత్తగూడెం డిఎస్పి. ఏ ఆర్ రెహమాన్. మరియు నాగ సీతారాములు.



కొత్తగూడెం ఆర్సి మార్చి 31 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. చుంచుపల్లి మండల కేంద్రంలోని. బోడ గుట్ట ప్రాంతంలోని. ఈద్గా ఆవరణలో. ముస్లిం సోదరులు కలిసి. రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన. కొత్తగూడెం డిఎస్పి. ఏఆర్ రెహమాన్. మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు. నాగ సీతారాములు. రంజాన్ పండుగ ముస్లిం మతస్తులకు అతిపెద్ద పండుగ నెలవంక దర్శనంతో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైంది, ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ మాసంలో ముస్లింలు కఠోర ఉపవాస దీక్షలో ప్రార్థనలో క్రమశిక్షణ పాటిస్తారని,ఆయన గుర్తు చేశారు రంజాన్ మాసం ఆదర్శవంతమైన జీవనానికి ప్రేరణ ఇస్తుందని వారు పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో. మైనార్టీ నాయకులు. నయన్ కురేసి. ఎస్ కే కమర్. ఎండి అక్బర్. తదితరులు పాల్గొన్నారు.

## మీడియా అండ్ కమ్యూనికేషన్స్

# అడ్వైజర్‌గా అల్లం నారాయణ

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 21, (తెలంగాణ పత్రిక): తెలంగాణ సమాచార పౌర సంబంధాల శాఖలో మరో కీలక పరిణామం.. మీడియా అండ్ కమ్యూనికేషన్స్ అడ్వైజర్‌గా ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్, సీనియర్ పాత్రికేయులు అల్లం నారాయణను నియమించనున్నట్టు తెలిసింది. ఈ మేరకు తెలంగాణ కాంగ్రెస్ సర్కారు నిర్ణయం తీసుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. అల్లం నారాయణకు కేబినెట్ ర్యాంకులో ఈ హోదాను ప్రకటించే అవకాశాలున్నాయి. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల తరపున కీలక పాత్ర పోషించిన ఆయనను సముచితంగా గౌరవించాలనే ఉద్దేశంతోనే సీఎం రేవంత్ సర్కారు భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఇటీవల ప్రొఫెసర్ కోదండరాం, అందెశ్రీ, సుద్దాల అశోక్ తేజలతో పాటు అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ వీసీగా ఘంటా చక్రపాణిలను ప్రజాపాలనలో సముచితంగా గౌరవించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో తెలంగాణ ఉద్యమంలో, మీడియా రంగంలో విశేష సేవలందించిన అల్లం నారాయణ అనుభవాన్ని ప్రజాపాలనలో భాగస్వామ్యం చేయాలని రాష్ట్ర సర్కారు మీడియా అండ్ కమ్యూనికేషన్స్



అడ్వైజర్‌గా నియమించాలని భావిస్తున్నట్టు సమాచారం. త్వరలోనే అధికారిక ప్రకటన కూడా చేయనున్నట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

## మహమ్మద్ ఆలీ షబ్బీర్ కి శుభాకాంక్షలు తెలియజేసిన విద్యార్థి సంఘాల నాయకులు



కామారెడ్డి, మార్చి 31,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)రంజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ కి టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు, తెలంగాణ జన సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కుంభాల లక్ష్మణ్ యాదవ్ లు సోమవారం కామారెడ్డి లోని షబ్బీర్ అలీ నివాసంలో శుభాకాంక్షలుతెలిపారు రాబోయే రోజుల్లో ఉన్నత పదవిని పొందాలని,ప్రజల శ్రేయస్సు కోసం మరింతగా కృషి చేసే శక్తిని ప్రసాదించాలని కోరుకున్నారు. దోమకొండ డిబిపేట దిక్కనూరు మండలాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు షబిరని కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## రంజాన్ సందర్భంగా. ముస్లిం సోదరులకు. రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన.కొత్తగూడెం శాసనసభ్యులు. కోనం నేని, సాంబశివరావు. మరియు.సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా.



కొత్తగూడెం ఆర్సి మార్చి 31 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. చుంచుపల్లి మండల కేంద్రంలోని. బోడ గుట్ట ప్రాంతంలోని. ఈద్గా ఆవరణలో. ముస్లిం సోదరులు కలిసి. రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన. కొత్తగూడెం శాసనసభ్యులు కోణం లేని సాంబశివరావు. మరియు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా. రంజాన్ పండుగ ముస్లిం మతస్తులకు అతిపెద్ద పండుగ నెలవంక దర్శనంతో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైంది, ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ మాసంలో ముస్లింలు కఠోర ఉపవాస దీక్షలో ప్రార్థనలో క్రమశిక్షణ పాటిస్తారని,ఆయన గుర్తు చేశారు రంజాన్ మాసం ఆదర్శవంతమైన జీవనానికి ప్రేరణ ఇస్తుందని వారు పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో. మైనార్టీ నాయకులు. నయన్ కురేసి. ఎస్ కే కమర్. ఎండి అక్బర్. తదితరులు పాల్గొన్నారు.



## ఓ విశ్వవసు నామ సంవత్సరమా విజయాలు చేకూర్చుమా

### తూముల శ్రీనివాస్

భద్రాద్రికొత్తగూడెంక్రైమ్ 31మార్చ్ (తెలంగాణ పత్రిక )
శ్రీక్రోధినామసంవత్సరంనకు
వీడ్కోలుచెబుతూ//
శ్రీవిశ్వవసునామసంవత్సరమునకు
స్వాగతాలు పలుకుతూ//
గడచిన గతం వద్దు
వర్తమానమే ముద్దు//
అవ్వాలిపకృతి
విలయతాండవవిపత్తులు రద్దు//
మానవులుఆశాజీవులు
వారిజీవితాలలోజి
వెలగాలి జ్యోతలు//
ప్రతి కుటుంబంలో
నిండుగా ఉండాలి
సుఖశాంతులు//
తగవులు లేని
కాపురాలుజి
తల్లిదండ్రులకు
మనశ్శాంతిలు//
పిల్లలకు సాగాలి
చదువు సంధ్యలు
పొందాలి ఉన్నతమైన ఉద్యోగ అవకాశాలు//
అభివృద్ధి చెందాలి అట్టడుగు వర్గాలు
వెతకాలి అందుకు మార్గాలు//
చదువుతూనే ఉండాలి పుస్తకాలు
పొందుతూనే ఉండాలి డిగ్రీ పట్టాలు//
తెలుగు బిడ్డలుగ సాధించాలి ఘనవిజయాలు//
అదే తెలుగు ఉగాది సంవత్సరానికి మనవిచ్చే
నిజమైన శుభాకాంక్షలు//



రచన– తూముల శ్రీనివాస్
కొత్తగూడెం, 9397025027

## హుస్నాబాద్ లో రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 31, (తెలంగాణ పత్రిక):రంజాన్ పర్వదినాన్ని పరిస్కరించుకొని హుస్నాబాద్ పట్టణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు.నాయకులు మాజీ ఎంపీటీసీ ఎండి హాసన్ , హుస్నాబాద్ 10టీవీ రిపోర్టర్ సాజిద్, ఉపాధ్యాయుడు సర్దార్ నివాసాలకు వెళ్ళి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. వారికి స్వీట్లు తినిపించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. రంజాన్ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ వారి ఇళ్ళకి రావడం పట్ల వారందరూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## సర్వమానవ సమానత్వానికి ప్రతీక రంజాన్

**- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**
**- ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 31, (తెలంగాణ పత్రిక):సామరస్యానికి సహృద్భావానికి సర్వ మానవ సమానత్వానికి కరుణ దాతృత్వానికి ప్రతీక పవిత్ర రంజాన్ పండుగ అని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. సోమవారం ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ నివాసానికి వెళ్లి రంజాన్ పర్వదినం సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ గొప్ప మాసంలో కఠోర ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద గొప్ప పండుగల్లో రంజాన్ ఒకటి అని కొనియాడారు. చెడు భావనల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్ అని అన్నారు. ఈ పవిత్ర మాసం దీక్షలు , ప్రేమ, దయ సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని వారు పేర్కొన్నారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని అన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ, దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. అల్లా దయతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఈ రంజాన్ పండుగ మానవాళికి ఇచ్చే సందేశమని పేర్కొన్నారు. కుల మతాలకతీతంగా ఒకరి పండుగలను మరొకరు సోదర భావంతో కలిసిమెలిసి జరుపుకునే సంస్కృతి మన తెలంగాణ వారిదని అన్నారు. ముస్లిం సోదరులు చేసే ప్రార్థనలు సఫలం కావాలని, అల్లా దీవెనలతో రాష్ట్ర ప్రజలకు సకల శుభాలు కలగాలని వారు ఆకాంక్షించారు. అలాగే మహమ్మద్ సుల్తాన ఉమర్ దంపతులు ఎస్ఆర్ ఫౌండేషన్ తరపునా చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఇలాంటి సామాజిక సేవలు ఆ అల్లాహ్ దయవల్ల మరిన్ని చేయాలని ఆ దేవుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ మీపై ఉండాలని కోరుకున్నారు. అనంతరం సుల్తాన ఉమర్ దంపతులు ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యలను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్, బిఆర్ఎస్ నాయకులు ఇప్ప దయాకర్, నర్ర రాజేందర్, అఫ్జలుద్దీన్, నందు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యాలకు ప్రతీగా నల్లగొండ జిల్లా మతాలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాలి

### మంత్రి - కోమటిరెడ్డి వెంకటరెడ్డి



తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 31: నల్గొండ జిల్లా మతసామరస్యానికి పెట్టింది పేరని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.రంజాన్ పండుగ సందర్భంగా ఆయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని మునుగోడు రోడ్డులో ఉన్న ఈద్గాలో పవిత్ర రంజాన్ సందర్భంగా ప్రార్థనలు జరిపిన ముస్లింలతో కలిసిన అనంతరం జిల్లాలోని ముస్లిం ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో ముస్లింల పాత్ర మరువలేనిదని అన్నారు.దేశాభివృద్ధికి ఎంతోమంది ముస్లింలు కృషి చేశారని, అందులో అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా, సైంటిస్ట్ గా చేసిన సేవలు మరువలేనివని అన్నారు .నల్గొండ జిల్లా మతసామరస్యానికి పేరని, హిందూ ముస్లింలు అందరూ కలిసి నల్గొండ పట్టణాన్ని అభివృద్ధి చేసుకొనేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. నల్గొండలో శాంతిభద్రతలు బాగుండాలని, హిందూ, ముస్లింలు అందరూ కలిసిమెలిసి ఉండాలని అన్నారు. నల్గొండ పట్టణంలోని దర్గాలు ఈద్గాల అభివృద్ధికి తాను గత 25 సంవత్సరాల నుండి కృషి చేస్తున్నానని తెలిపారు.ఇక్కడి ఈద్గా తెలంగాణలోనే అతిపెద్ద ఈద్గా అన్నారు. ఇటీవల నల్గొండలో నిర్వహించిన ఇస్తేమాలో సుమారు 40,50 వేల మంది పాల్గొన్నా ఎలాంటి సమస్య లేకుండా తాగునీరు, అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యంగా లతీఫ్ సాబ్ దర్గా కు ప్రతి సంవత్సరం నిర్వహించే ఉర్సు ,ఇతర ఉత్సవాల సందర్భంగా లక్షల మంది వస్తారని, పెద్దవారు, ముసలివారు గుట్ట ఎక్కలేరని, దీన్ని దృష్టిలో ఉంచుకొని లతీఫ్ సాబ్ దర్గాకు 100 కోట్ల రూపాయలతో ఘాట్ రోడ్ నిర్మిస్తున్నామని , టెండర్లు పూర్తయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. లతీఫ్ షాప్ గుట్ట నుండి బ్రహ్మంగారి గుట్ట వరకు రోప్ వే నిర్మిస్తున్నామని, బ్రహ్మంగారి గుట్టకు కూడా వేరే ఘాట్ రోడ్ వేయిస్తున్నామని, 500 కోట్లతో కొత్త బైపాస్ రోడ్ టెండర్లు వేయడం జరిగిందని, వారం రోజుల్లో పనులు మొదలవుతున్నాయన్నారు. నల్గొండలో ముస్లింల సంక్షేమం, అభివృద్ధి లో భాగంగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ, మెడికల్ కళాశాల, కలెక్టరేట్ తదితర ప్రభుత్వ సంస్థలలో ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిపై అర్హులైన ముస్లిం అభ్యర్థులను నింపేందుకు 10 శాతం రిజర్వేషన్ కల్పించేలా జిల్లా కలెక్టర్ కు ఇదివరకే ఆదేశించడం జరిగిందని ఆయన వెల్లడించారు. దీంతోపాటు పేద ముస్లింలకు ఇండ్లు కట్టించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, నల్గొండ పట్టణం సమీపంలో పేదవారికి ఇండ్ల నిర్మాణానికి భూమిని గుర్తించడం జరిగిందని, ప్లాట్లు లేని వారికి ప్లాట్లు ఇచ్చి ఐదు లక్షల రూపాయలతో ఇల్లు కట్టిస్తామని, ప్లాట్లు ఉంటే నేరుగా ఇల్లు కట్టించడం జరుగుతుందని ఆయన చెప్పారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ జిల్లాలో హిందూ, ముస్లిం‌లందరూ సోదర భావం తో ఉండాలని కోరుతూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మతసామరస్యానికి వేదిక 'కొత్తగూడెం నియోజకవర్గం'

**- బిన్నమతాలు, కులాల కలిసుంటేనే సమాజంలో శాంతి నెలకొంటుంది**
**- వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును సమిష్టిగా అడ్డుకుందాం**
**- రాజ్యాంగంలో రాసుకున్న హక్కులను తుడిపేసే హక్కు బీజేపీకి లేదు**
**- మోడీ నిర్ణయాలతో ముస్లిం హక్కులకు ప్రమాదం**
**- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**
**- రంజాన్ ప్రత్యేక ప్రార్ధనలల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే**

కొత్తగూడెం టౌన్ మార్చి31( తెలంగాణ పత్రిక)అనాదినుంచి మతసామరస్యానికి వేదికగా, ఇతర నియోజకవర్గాలకు ఆదర్శంగా కొత్తగూడెం నియోజకవర్గం నిలుస్తోందని, పండుగలన్నీ కులమాతలకతీతంగా జరుపుకుంటూ ఐక్యతను చాటడం హర్షణీయమని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. పవిత్ర రంజాన్ పండుగను సందర్భంగా సోమవారం బోడగుట్ట ఈద్గాలను సందర్శించి రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ భిన్న మతాలు, విభినన్న కులాల సమ్మేళనమే భారత దేశమని, అందరం కలిసుంటేనే సమాజంలో శాంతి నెలకొంటుందని, దేశం అభివృద్ధివైపు పయనిస్తుందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం కుటుంబాలు ఆచరించే ఫిత్రా, జకాత్ వంటి నియమాలు పేద వాడి ఆకలిని, శ్రమను గుర్తించే ఏర్పాటు చేసుకున్నవేనని, సంపాదనలో కొంతభాగాన్ని పేదల ఆకలితీర్చేందుకు కేటాయించడం మహోన్నతమైనది, మహమ్మద్ ప్రవక్త బోధనలు ఆచరిస్తే సమాజంలో శాంతి ఆవిష్కృతమవుతుందన్నారు. ముస్లింలకు రాంజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాలరాసే కుట్రలకు కేంద్రం పాల్పడుతోందని, అందులో భాగంగానే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు తెచ్చేందుకు పూనుకుందన్నారు. రంజాన్ మాసంలో ఈ బిల్లును తెరపైకి తెచ్చి ముస్లిం కుటుంబాలను ఆందోళనకు గురి చేస్తోందని విమర్శించారు.



వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా సమిష్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు దేశ లౌకిక, ప్రజాస్వామిక వ్యవస్థకు పెను ప్రమాదమని, రాజ్యంగా పరిరక్షణకు, లౌకిక వాదాన్ని కాపాడేందుకు దేశ ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఉర్దూఘర్ చైర్మన్ నయీమ్ ఖురేషి, ఈద్గాల అధ్యక్షులు ఫారూఖ్ ఏస్థాని, డిఎస్పీ రహామాన్, అబిద్ హుస్సేన్, జహంగీర్ షరీఫ్, రబ్ సహేబ్, యూసుఫ్, జావీద్ సాటే, బాసిత్, ఖాద్రి, యాకుబ్, కాంగ్రెస్ నాయకులు నాగా సీతారాములు, సిపిఐ నాయకులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, నేరెళ్ల శ్రీనివాస్, పి సత్యనారాయణాచారి పాల్గొన్నారు.

## ఉగాది కానుకగా సన్నబియ్యం పంపిణీ ప్రారంభం:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 31, (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్రంలోని పేదలకు అతి పెద్ద గుడ్ న్యూస్.. రేషన్ కార్డు కలిగిన ప్రతివారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది కానుక అందజేశారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి ఆయన సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. ఇప్పటివరకు శ్రీమంతులే తినే సన్నబియ్యం ఇకపై ప్రతి పేద కుటుంబానికి అందుబాటులోకి వస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, పోషక విలువలతో కూడిన సన్నబియ్యం అందించాలనే సంకల్పంతో ఈ పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 1957లోనే కాంగ్రెస్ రేషన్ కార్డు దుకాణాలను ప్రారంభించిందని, అనంతరం ఎన్టీఆర్ ప్రభుత్వం రూ.2 కే కిలో బియ్యం పథకాన్ని తెచ్చిందని గుర్తుచేశారు. పేదలకు తక్కువ ధరకే బియ్యం అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కృషి ఎన్టీఆర్ హయాంలో కూడా కొనసాగింది. ఇప్పుడు, తెలంగాణ ప్రజలకు మళ్లీ నాణ్యమైన బియ్యం అందించే బాధ్యతను మేము తీసుకున్నామని ఆయన వివరించారు.

రేషన్ బియ్యం దుర్వినియోగంపై తీవ్ర విమర్శలు:రేషన్ బియ్యం పేరుతో కొంతమంది మఫియాలు పెద్ద ఎత్తున అక్రమ దందాలకు పాల్పడుతున్నాయని సీఎం మండిపడ్డారు. ప్రభుత్వం ఉచితంగా బియ్యం ఇస్తుంటే, కొందరు దాన్ని రూ.10కి అమ్ముతున్నారన్నారు. మిల్లర్లు ఈ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి, రూ.50కి విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. పేదలకు రావాల్సిన సన్నబియ్యం, దొంగల చేతిలోకి వెళ్లడం బాధాకరం అని పేర్కొన్నారు.

ప్రతి పేదవాడికి పోషక ఆహారం అందించడం ప్రభుత్వ లక్ష్యం
ఇకపై తెలంగాణలో ఒక్క పేదవాడూ ఆకలితో ఉండకూడదు. అందరికీ పోషకాహారం అందించడమే మా సంకల్పం అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆహార భద్రతా చట్టాన్ని మరింత బలపర్చేందుకు ఈ చర్య తీసుకున్నామని చెప్పారు.

బిఆర్ఎస్ పాలనపై సీఎం ప్రశ్నలు:గత పది ఏళ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీపై ఎలాంటి చర్య తీసుకుందో ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించారు. మిల్లర్ల మాఫియాను అరికట్టే దమ్ము వాళ్లకు లేకపోయింది, కానీ మా ప్రభుత్వం మాత్రం ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు నిస్వార్థంగా కృషి చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ పేదలకు బియ్యం భద్రతను మెరుగుపర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం స్పష్టం చేశారు.



## రాజీవ్ యువ వికాస పథకం సద్వినియోగం చేసుకోవాలి : బట్టి విక్రమార్క



కామారెడ్డి , మార్చ్ 31,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి) రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 5, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జడ్పీ సీఈవో చందర్,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి దేవేందర్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ లాలూ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## దోమకొండలో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



కామారెడ్డి, మార్చి 31,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) రంజాన్ పర్వదినం సందర్భంగా సోమవారం కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో ని ముస్లిం సోదరులను కాంగ్రెస్ నాయకులు కలిసి రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు అనంతరెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులను కలిసి అలైబాలై తీసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షమ్మీ, నర్సారెడ్డి రామస్వామి గౌడ్, సీతారాం మధు దుర్గా రెడ్డి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గొంగిడిని కలిసిన మండల నాయకులు.



గుండాల, తెలంగాణ పత్రిక: యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు ప్రీమియర్ కంపెనీ యూనియన్ ఎన్నికలు జరగగా అధ్యక్షులుగా టిఆర్ఎస్ కె.వి అధ్యక్షులుగా గొంగిడి మహేందర్ రెడ్డి మూడోసారి అఖండ విజయం సాధించిన సందర్భంగా గుండాల బిఆర్ఎస్ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్యామల శ్రీశైలం, మూగల శ్రీనివాస్, రంగాల మల్లేష్, వంగాల రవి తదితరులు పాల్గొన్నారు.

## పొలాలకు వెళ్లి రోడ్డును మూసేస్తే ఊరుకోం

### రామేశ్వర్ పల్లి గ్రామస్తుల ఆగ్రహం

కామారెడ్డి, మార్చి 31,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు రామేశ్వరపల్లి గ్రామ శివారు సర్వేనెంబర్ 85లో నిర్మల సొసైటీ ఆఫ్ ది ఫ్రాన్స్ సిస్టర్ జీవధాన్ కాన్వెంట్ వారు నిర్మిస్తున్న భూమిలో ప్రహరీ గోడ విషయంలో రామేశ్వరపల్లి గ్రామానికి చెందిన రైతులు,రామేశ్వర పల్లి తాండ రైతులు పంట పొలాలకు వెళ్లే దారిలో ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని అడ్డుకుంటున్నారు. గత ఎన్నో సంవత్సరాలుగా 15 పిట్ల రోడ్డు ఉందని, మేము పంట పొలాలకు వెళ్లాలంటే ప్రహరీ గోడ నిర్మించి మా పంట పొలాల వద్దకు వెళ్ళనివ్వకుండా ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని రామేశ్వరపల్లి తండా ప్రజలు, రామేశ్వర్ పల్లి గ్రామ ప్రజలు అడ్డుకున్నారు. పంట పొలాలకు రైతులు వెళ్లే రోడ్డుపైన ప్రహరి గోడ నిర్మిస్తున్నారని రామేశ్వరపల్లి, తండా ప్రజలు జెసిబితో రోడ్డుపై ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని, తొలగించే ప్రయత్నం చేశారు, అట్టి విషయం దేవునిపల్లి పోలీసులకు తెలియడంతో వెంటనే దేవుని పల్లి పోలీసులు వచ్చి రైతులకు సర్ది చెప్పి ఏదైనా ఉంటే ఇరువర్గాల వారిని పిలిపించి మాట్లాడించేంతవరకు ప్రహరీ గోడ నిర్మించనీయకుండా బాధ్యత తీసుకుంటామని చెప్పడంతో రైతులు అక్కడనుండి వెళ్లిపోయారు,

## ప్రభుత్వ పాఠశాలకి మైక్ సెట్ అందజేత



కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 31 యూనిమోని కోరుట్ల బ్రాంచ్ మేనేజర్ కోడిపెల్లి నరేష్ మరియు టీమ్ కార్పొరేట్ సామాజిక బాధ్యత ప్రాజెక్ట్ (సిఎస్ఆర్ కార్యాచరణ)ను నెరవేర్చడానికి సాతారం ప్రభుత్వ పాఠశాలను సందర్శించి, విద్యార్థుల కోసం అహుజా బీటీఏ 800- పోర్టబుల్ పిఏ ఆమ్ప్లిఫైర్ -50 వాట్స్ యొక్క మైక్ సెట్ మరియు 150 నోట్‌బుక్‌లను విరాళంగా ఇచ్చారు.ఈ విలువైన సహకారానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంబటి భూమేశ్వర్ మరియు అతని సిబ్బంది సభ్యులు మరియు విద్యార్థులు తమ ఆనందాన్ని మరియు కృతజ్ఞతను వ్యక్తం చేశారు,యునిమోని ప్రస్తుతం అర్హులైన విద్యార్థులకు విదేశీ విద్య స్కాలర్‌షిప్‌లను సులభతరం చేస్తోంది, ఈ కార్యక్రమంలో యూనిమోని ఆఫీస్ సభ్యులు మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు



## ఆర్మీకి ఎంపికైన భూషణరావుపేట్ యువకుడు



కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 31 జగిత్యాల జిల్లా కథలా పూర్ మండల భూషన్ రావు పేట్ గ్రామానికి చెందిన ఏనుగు గంగారెడ్డి కుమారుడు ఏనుగు సంతోష్ రెడ్డి ఇటీవల ఆర్మీలో ఎంపిక కావడంతో చిన్న కుటుంబం నుంచి వచ్చి ఆర్మీలో దేశ సేవకోసం పనిచేయాలి కష్ట పడి పట్టుదలతో కుటుంబ ఆర్థిక పరిస్థితినీ సైతం తట్టుకొని ఆర్మీలో తన సంకల్పంతో సెలెక్ట్ కావడంతో అభినందిస్తూ శాలువాతో సత్కరించిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డిఈ కార్యక్రమం లో వారి వెంట భూషన్ రావు పేట్ గ్రామ మాజీ ఎంపీటీసీ కొండ ఆంజనేయులు, బద్ధం మహేందర్, గడ్డం శేఖర్ రెడ్డి, గడ్డం(దూలూరు )శేఖర్ రెడ్డి, పురుకుటపు గంగారెడ్డి, పుంద్ర జనార్ధన్ రెడ్డి, జావిడి తిరుపతి, బద్ధం మహిపాల్, సూరనేని వినోద్ .రావు తదితరులు ఉన్నారు.

## కామాక్షి దేవి ఏకాంమ్రే శ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



### - అమ్మవారిని దర్శించుకున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ సతీమణి మనాలి ఠాకూర్, కుమారులు ప్రతీక్, నితీష్

గోదావరిఖని:మార్చి 31( తెలంగాణ పత్రిక ప్రతినిధి)రామగుండం నియోజకవర్గంలోని జనగామ గ్రామంలో కామాక్షి దేవి మరియు ఏకామ్రేశ్వర స్వామి వారి కళ్యాణ బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ పవిత్ర కార్యక్రమానికి రామగుండం శాసనసభ్యులు శ్రీ మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ వారి కుమారులు ప్రతీక్, నితీష్ హాజరై అమ్మవారిని ప్రత్యేకంగా దర్శించుకుని ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం అమ్మవారి కళ్యాణ బ్రహ్మోత్సవాలకి కావలసిన ఏర్పాట్లు అన్ని మనాలి ఠాకూర్ స్వయంగా అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ గారు మాట్లాడుతూ ఈ బ్రహ్మోత్సవాలు భక్తులందరికీ అమ్మవారి అనుగ్రహాన్ని అందించే పవిత్ర సందర్భం. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నానని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వేములవాడలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్

### - హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.





వేములవాడ,మార్చి,31, తెలంగాణ పత్రిక. వేములవాడలో వీధి విక్రయ మార్కెట్ జోన్ నిర్మాణాలు చేపడుతున్నట్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ పట్టణంలో 80 లక్షల రూపాయలతో నిర్మించనున్న వీధి విక్రయ మార్కెట్ జోన్ పనులకు, 56 లక్షల 50 వేల రూపాయలతో పట్టణంలోని 11,12 వార్డుల్లో నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు నిర్మాణానికి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మాట్లాడారు. వేములవాడ పట్టణంలో ప్రజలకు అందుబాటులోకి బైపాస్ రోడ్డులో కూరగాయల మార్కెట్లో రూ. 80 లక్షలతో 68 కూరగాయల స్టాల్స్ నిర్మిస్తున్నావని తెలిపారు.కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చొరవతో ప్రజలు, మార్కెట్లో కూరగాయలు విక్రయిస్తున్న వారి కోరిక మేరకు నూతన నిర్మాణాలు చేపడుతున్నామని వివరించారు.ఎండాకాలం, వర్షాకాలం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా హైదరాబాద్ లాంటి పట్టణాల్లో ఉన్న విధంగా స్టాల్స్ నిర్మిస్తున్నామని విప్ తెలిపారు. వేములవాడలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పట్టణాన్ని తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే ప్రజల అవసరాలకు అనుగుణంగా దుకాణాల సముదాయాలు, మార్కెట్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రూ.56 లక్షల తో సీసీ రోడ్లు సైడ్ డ్రైన్ ల నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. వేములవాడ పట్టణంలో ఉన్న 28 వార్డుల్లో ప్రతి వార్డులో రూ. 10 లక్షలతో కనీస అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనులను చేపడతామని పేర్కొన్నారు.భూసేకరణకు రూ.6 కోట్ల నిధులు..వేములవాడ పట్టణ ప్రజలతోపాటు రాజన్న భక్తులు సుదీర్ఘంగా ఎదురుచూస్తున్న మూడో బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నామని వివరించారు.భూసేకరణకు రూ.6 కోట్ల నిధులు కేటాయించి కాంట్రాక్టర్లను ఒప్పించి పనులు ప్రారంభించామని తెలిపారు. రూ. 47 కోట్లతో రోడ్డు వెడల్పు చేయబోతున్నామని వివరించారు.రూ.76 కోట్లతో రాజన్న ఆలయ విస్తీర్ణకు ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయింది.. త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందని విప్ వెల్లడించారు.రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తామని తెలిపారు.వేములవాడ పట్టణానికి కొత్త శోభను తీసుకురావడానికి కృషి చేస్తున్నానని ప్రకటించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన మంత్రులు పొన్నం ప్రభాకర్ శ్రీధర్ బాబు, అలాగే జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని స్పష్టం చేశారు.నిర్వాసితులకు ఏలాంటి ఇబ్బంది తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారుగతంలో మళ్ళిపోయిన 20 కొట్ల వీటీడీఏ నిధులను తిరిగి తెప్పించి బద్ది పోచమ్మ ఆలయం వద్ద పనులను చేపడుతున్నామని గుర్తు చేశారు.వేములవాడ పట్టణంలో జంక్షన్ అభివృద్ధికి కృషి చేస్తానని,అంబేద్కర్ చౌరస్తా వద్ద కొత్త శోభ సంతరించుకునేలా నూతన పార్క్ నిర్మాణం చేపట్టామని వెల్లడించారు.రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కాస్య విగ్రహాన్ని త్వరలోనే ఆవిష్కరించబోతున్నామని ప్రకటించారు.మూల వాగులో గుడి చెరువులో మురుగునీరు కలవకుండా ఇప్పటికే పనులు ప్రారంభించామని గుర్తు చేశారురూ.1 కోటి 50 లక్షలతో బస్తీ దవాఖాన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, 80 లక్షలతో తిప్పాపూర్ వెళ్లే రోడ్డుకు ట్రాక్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందనీ వివరించారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, సెస్ డైరెక్టర్ నామాల ఉ మ,పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,వైస్ చైర్మన్ రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకట స్వామి,మున్సిపల్ కమిషనర్ అన్వేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల సిరిసిల్ల బల్దియా పాలన వివరాలు ప్రజల ముందు




సిరిసిల్ల టౌన్ మార్చి 31(తెలంగాణ పత్రిక) సిరిసిల్ల మున్సిపల్ పాలకవర్గ పని తీరుపై కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు పరస్పరం ఆరోపణలకు దిగిన నేపథ్యంలో ఆ ఐదేళ్ల పాలన వివరాలను ప్రజలకు తెలపాలని రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోడం రమణ జిల్లా కలెక్టర్ ను కోరారు. సోమవారం బి వై నగర్ లోని అమృత లాల్ శుక్ల కార్మిక భవన్లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో కోడం రమణ, సిపిఎం సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు అన్నల్దాస్ గణేష్ తో కలిసి మాట్లాడారు. గత ఐదేళ్ల కాలంలో సిరిసిల్ల మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలు, కాంట్రాక్టులు, కార్మికుల నియామకం తదితర విషయాలలో పలు అక్రమాలు జరిగాయని కొన్ని ఉదాహరణలతో పట్టణ కాంగ్రెస్ కమిటీ వెల్లడించిందన్నారు. కొందరు మున్సిపల్ మాజీ పాలకవర్గ సభ్యులతో కలిసి ఈ ఆరోపణలు చేశారన్నారు. వీటిపై మార్చి 30వ తేదీన టిఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మాజీ పాలకవర్గ సభ్యులతో కలిసి కాంగ్రెస్ చేసిన ఆరోపణలు అవాస్తమన్నారని పేర్కొన్నారు. ఎక్కడ అక్రమాలు జరగలేదని అలా జరిగి ఉంటే ఆధారాలతో నిరూపించాలని పేర్కొన్నారని, 15 నెలల నుండి సిరిసిల్ల మున్సిపల్ కు మంజూరైన నిధులను కూడా కేటాయించకుండా ఇబ్బందులకు గురి చేస్తోందని ఆరోపించారన్నారు. మున్సిపల్ పాలక వర్గ గడువు ముగిసి రెండు మాసాలవుతోందని, జిల్లా కలెక్టర్ ప్రస్తుతం మున్సిపల్ కు ప్రత్యేక పాలన అధికారిగా ఉన్నారు కనుక కాంగ్రెస్ టిఆర్ఎస్ పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్న నేపథ్యంలో, పూర్తి వివరాలను ప్రత్యేక విజిలెన్స్ కమిటీ ఆధ్వర్యంలో సమగ్రమైన విచారణ జరిపి వాస్తవాలు ప్రజలకు తెలపాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఒకవేళ అక్రమాలు జరిగినట్లయితే బాధ్యులపై చట్టపర చర్యలు చేపట్టాలని కోరారు. మున్సిపల్ లో అక్రమాలు జరిగి ఉంటే పాలకవర్గంలో సభ్యులుగా ఉన్నప్పుడే బయటపెట్టాల్సి ఉ ఒడిందని పదవి కాలం ముగిశాక బయట పెట్టడం ఏమిటని కూడా ప్రశ్నించారు. పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక లో కూడా అక్రమాలు జరిగాయని ఆధారాలతో సహా బయటకి వెల్లడైనా ఎ లాంటి విచారణ చేపట్టలేదని మండిపడ్డారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఐదేళ్ల పరిపాలన కాలంలో వసూలైన పన్నులు, మున్సిపల్ కు వచ్చిన నిధులు చేసిన అభివృద్ధి పనులు కాంట్రాక్టులు, చెల్లించిన బిల్లులు, పూర్తిస్థాయిలో ఆదాయం, ఖర్చులపై సమగ్ర విచారణ జరపాలన్నారు.

# పదవి విరమణ పొందిన ఆర్టీసీ డ్రైవర్లకు సన్మానం...






సిరిసిల్ల టౌన్ మార్చి 31( తెలంగాణ పత్రిక) సిరిసిల్ల ఆర్టిసి డిపోలో ముగ్గురు డ్రైవర్లు సోమవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆర్టీసీ యాజమాన్యం, సిబ్బంది, బంధు మిత్రులు ఘనంగా వారిని సత్కరించారు. సిరిసిల్ల ఆర్టీసీ డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందుతున్న ఆర్టీసీ డ్రైవర్లు కె ఎస్ రెడ్డి, బి రఘుపతి, డి రాజేశ్వర్ లను డిపో మేనేజర్ ప్రకాష్ రావు తో పాటు సిబ్బంది ఘనంగా శాలువాలతో సత్కరించి వీడ్కోలు పలికారు. డిపో మేనేజర్ ప్రకాష్ రావు మాట్లాడుతూ రోడ్డు రవాణా సంస్థ లో దాదాపు మూడు దశాబ్దాల పాటు ప్రయాణికులను సురక్షితంగా తమ గమ్యాలకు చేర్చడంలో కృషి చేసిన డ్రైవర్ ల సేవలను కొనియాడారు. ఉద్యోగ జీవితంలో విధి నిర్వహణలో అంకితభావంతో కృషి చేసిన వారిని యాజమాన్యం ఎప్పుడూ గుర్తిస్తుందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో తమ వ్యక్తిగత జీవితాన్ని ఎంతో కోల్పోవాల్సి వస్తుందని, వీటన్నింటిని అధిగమించి సక్సెస్ ఫుల్ గా విధులు నిర్వహించిన వీరు నేటి తరానికి స్ఫూర్తి దాతలుగా నిలుస్తారని పేర్కొన్నారు. పదవి విరమణ పొందుతున్న రాజేశ్వర్, కేస్ రెడ్డి, రఘుపతి ల సేవ లను డిఎం ప్రకాష్ రావు తో పాటు, విజిలెన్స్ హెడ్ కానిస్టేబుల్ రాజేందర్ రెడ్డి, ఆఫీస్ సూపరింటెండెంట్ నక్క శ్రీనివాస్, ట్రాఫిక్ ఇంచార్జ్ ఆఫీసర్ వర్ధి లాల్ , ట్రాఫిక్ సూపర్వైజర్స్ బాపిరెడ్డి, సత్యం, రామ్ రెడ్డి, ఎంబి కిషన్ లు మాట్లాడుతూ కొనియాడారు. అలాగే పదవి విరమణ పొందిన డ్రైవర్ల సమీప బంధువులు, మిత్రులు, డిపోకు చెందిన డ్రైవర్లు, కార్మికులు పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి, ఏఎం రెడ్డి, రిటైర్డ్ ట్రాఫిక్ సూపర్వైజర్ సుధాకర్, నాయకులు జిపి సింగ్, పాపారావు, దేవయ్య, బానయ్య, గ్యారేజీ ఇంచార్జ్ భీముడు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్





వేములవాడ,మార్చి,31, తెలంగాణ పత్రిక. పవిత్ర రంజాన్ పండగను పురస్కరించుకొని వేములవాడ పట్టంలోని ఈద్గా వద్ద ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రంజాన్ వేడుకలలో పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరీమణులందరికీ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేశారు.రంజాన్ మాసంలో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలతో ప్రార్థనలు చేశారని రంజన్ పండగ దానం, సేవా స్ఫూర్తి వంటి అత్యున్నత విలువలకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. త్యాగం, కరుణ, శాంతి, ప్రేమ, సామరస్యాన్ని చాటే రంజాన్ పండుగను క్రమశిక్షణతో, ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముస్లింలకు సోదరులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి దిశగా సాగుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశానికి ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నామని , ముస్లిం సమాజ అభివృద్ధికి కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..

## భీమారం మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు..



భీమారం తెలంగాణ పత్రిక మార్చి 31.భీమారం మండల కేంద్రంలో సోమవారం రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న ఈద్గా వద్ద ముస్లిం సోదరులు రంజాన్ పండగ సందర్భంగా పవిత్ర ఖురాన్ ని చదివి ప్రత్యేక ప్రార్థనలు చేశారు అనంతరం స్వీట్లు పంపిణీ,ఆలింగనాలూ చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు .ఇట్టి కార్యక్రమం లో యం డి.రాజబోస్,రఫీ, రాజ్ మహ్మద్, హైమాత్ పాషా, షాకీర్, ఫిర్ మహ్మద్ , ఇస్మాయిల్, చోటేమియా,టిల్లు,రజక్, మోలిసాబ్ తాజోద్దీన్,రసత్, అమీర్,సంయోద్దీన్,రిజ్వాన్,రియాజ్. సంఘ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ





వేములవాడ,మార్చి,31, తెలంగాణ పత్రిక. తెలంగాణలో దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. ధర్మ దర్శనంలో భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాటు చేశారు. సోమవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. ముందుగా భక్తులు తలనీలాలు సమర్పించారు. ధర్మగుండంలో స్నానాలు ఆచరించిన తర్వాత కోడె మొక్కులు చెల్లించుకొని స్వామివారిని దర్శించుకున్నారు.

# వీర హనుమాన్ విజయాత్ర కరపత్రం ఆవిష్కరణ

మల్లాపూర్: మార్చ్ 31 2025 (తెలంగాణ పత్రిక)మల్లాపూర్ మండలం వేంపల్లి గ్రామంలోని శివాలయం వద్ద ఆదివారం వీర హనుమాన్ విజయయాత్ర కరపత్రాన్ని బజరంగ్ దళ్ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని మల్లాపూర్లో ఏప్రిల్ 5న సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో హిందు బంధువులు పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. కార్యక్రమం లో వి హెచ్ పి%ఀ% భజరంగ్ దళ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు



# గుండంపల్లి గుడికి సిసి రోడ్...

మల్లాపూర్ మార్చి 31 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోనిగుండంపల్లి గ్రామ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర సిసి రోడ్డు డివైడర్ నిర్మాణానికి ప్రత్యేక నిధులు మంజూరు చేసిన జువ్వాడి నర్సింగరావు మరియు కృష్ణారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి ఈ నిర్మాణాన్ని జాతర మహోత్సవానికి ముందుగా పూర్తి చేయడానికి ఏఎంసీ చైర్మన్ పుష్పలత నరసయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు నాసం రాజతిరుపతి గత పది రోజులుగా రాత్రింబవళ్లు కష్టపడి ఈరోజు ఉదయం వరకు పూర్తి చేశారు ఈ కార్యక్రమంలో వీరికి మామిడి లక్ష్మారెడ్డి దేవయ్య మడిశెట్టి చిన్న అంజయ్య గుర్రపు సతీష్ రెడ్డి మిద్దె అంజయ్య సంకోజి రాజేందర్ కొమురయ్య పాల్తపు



శ్రీనివాస్ నీరటి రాజేందర్ అంతడుపుల గంగాధర్ గొర్రె మోహన్ తదితరులు పాల్గొన్నారు

# వాల్గొండలో సీతారాముల కళ్యాణం పత్రిక ఆవిష్కరణ

మల్లాపూర్ మార్చి 31 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల వాల్గొండ గ్రామంలో గల అతి పురాతనమైనత్రేతా యుగం నాటి శ్రీ రామలింగేశ్వర త్రికుట ఆలయం కలదు ఇట్టి ఆలయంలో సీతారాముల కళ్యాణం తేదీ 06-04-2025 ఆదివారం రోజున ఉదయం 11:52 నిమిషాలకు పునర్వసు నక్షత్రయుక్త అభిజిత్ లగ్న పురస్కారమునందు సీతారాముల కళ్యాణ మహోత్సవం జరుగును ఇట్టి కల్యాణానికి ప్రజలందరూ విచ్చేసి అన్నదాన ప్రసాద కార్యక్రమంలో పాల్గొనాలని ఈరోజు వాల్గొండ గ్రామంలో పత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో శ్రీ రామలింగేశ్వర ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు మరియు గ్రామ





ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కొండగట్టు అంజన్నకు ప్రత్యేక పూజలు

భీమారం తెలంగాణ పత్రిక మార్చి 31. భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, టీపీసీసీ గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి జన్మదినం సందర్భంగా కొండగట్టు క్షేత్రాన్ని సందర్శించి అంజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలంతా సంతోషంగా ఉండాలని కొండగట్టు అంజన్నను వేడుకున్నట్లు ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్, గడ్డం జలందర్, నీరటి మల్లేశం, చుక్క తిరుపతి, బద్దం వినయ్, హరీష్, ఉమ్మడి రవి, తదితరులు పాల్గొన్నారు.



# కథలాపూర్ మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు..

కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 31.జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రంలో సోమవారం రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు మండలంలోని సిరికొండ, తండ్రియాల, గంభీర్ పూర్ గ్రామాల్లోని ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు రంజాన్ పండగ సందర్భంగా పవిత్ర ఖురాన్ ని చదివి , ప్రత్యేక ప్రార్థనలు చేశారు అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకొని ,ఆలింగనాలూ చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు .ఇట్టి కార్యక్రమం లో వివిధ రాజకీయ పార్టీ నాయకులు ఈద్గా వద్దకు వెళ్లి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు



# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు పూర్వ విద్యార్థులు కూల్ వాటర్ ఫ్రిడ్జ్ అందజేత...

భీమారం తెలంగాణ పత్రిక మార్చి 31ఈ రోజు భీమారం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో (జెడ్.పి.హెచ్,ఎస్) పూర్వ విద్యార్థుల సహకారం తో అన్న- చెల్లె కొండ వరుణ్, కొండ వందన గార్లు కలిసి కూల్ వాటర్ ఫ్రిడ్జ్ స్కూల్ విద్యార్థులు కోసం స్వచ్చందంగా అందచేయడం జరిగింది...ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రధానోధ్యాయులు జవ్వాజి అశోక్,చెక్కపల్లి రఘు,బస్వరాజుల రాజు,ద్యావనపల్లి రాకేష్,గంప ప్రకాష్ ఉపాధ్యాయులు రమేష్,నరేందర్,నీలిమ మరియు విద్యార్థులు పాల్గొన్నారు...వారికి స్కూల్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది...





# కొమిరెడ్డి కరంచంద్ ని కలిసిన మల్లపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

మల్లాపూర్ మార్చి 31 2025 (తెలంగాణ పత్రిక) మల్లపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పది సంవత్సరాలు కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులు మెట్పల్లిలోని స్వర్గీయ కొమిరెడ్డి రాములు నివాసంలో కొమిరెడ్డి కరంచందర్ ని కలిసి మల్లాపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న విధానాలపై మరియు పది సంవత్సరాల కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఒక్కరు కూడా బాధపడకుండా వారికి అన్ని విధాలుగా అండగా ఉండాలని జరగబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్న నేపథ్యంలో ఎంపీటీసీలు గా సర్పంచులుగా జెడ్పిటిసిలుగా గెలిపించుకునే బాధ్యత కొమిరెడ్డి కరంచంద్ అని కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కటకం గంగారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో బీసీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ



బోయిని హన్మాండ్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తేలు నరేష్ జావిడి రాజారెడ్డి గంగుల శ్రీనివాస్ పుప్పాల వినోద్ కుక్క దుగా నరసయ్య రత్నం నాయక్ పాల్గొన్నారు

# ఉగాది పురస్కారాన్ని అందుకున్న రాష్ట్ర అర్చక ఉద్యోగ వెల్ఫేర్ బోర్డు సభ్యులు

వెల్గటూర్ మార్చి 31(తెలంగాణ పత్రిక ) తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ వెల్ఫేర్ బోర్డు సభ్యులు జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం ముత్తు నూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులైన జక్కాపురం నారాయణ స్వామి ఉగాది పురస్కా రాల్లో బాగంగాముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉగాది పురస్కారాన్ని అందుకు న్నారు. ఉగాది పండుగను పురస్కరించు కొని ఆదివారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో దేవాదాయ ధర్మ ఆదాయ శాఖ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 45 మంది అర్చకులను ఎంపిక చేసి ఉగాది పురస్కారాలను ప్రభుత్వం తరఫున అందజేశారు. ఉగాది పురస్కారాలకు ఎంపికైన అర్చకులకు ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ దేవదాయ ధర్మదాయ శాఖ నుండి రూ.10వేలు నగదు పురస్కారాన్ని అందించి శాలువాతో సత్కరించారు. ఉగాది పురస్కారాల్లో అవకాశం కల్పించిన మంత్రి



కొండా సురేఖ, ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, అర్చక జేఏసి అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ, ఎండోమెంట్ కమిషనర్ శ్రీధర్ అసిస్టెంట్ కమీషనర్ కృష్ణవేణికి జక్కాపురం నారాయణ స్వామి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# అఖిల పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా "ఉగాది వేడుకలు

కొడిమ్యాల. మార్చి 31. తెలంగాణ పత్రిక.శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం భీవండి అఖిల పద్మశాలీ సమాజ్ అధ్యక్షుడు రామకృష్ణ పొట్ట బత్తిని ఆధ్వర్యంలో, బీవండి పద్మశాలి పెద్దల సంఘం అధ్యక్షులు నాయకులు హాజరై కాసర్ వాడ లోనీ శ్రీ భక్త మార్కండేయ మహర్షి ఆలయంలో విగ్రహానికి పూల మాలలు వేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అఖిల పద్మశాలి సమాజం భీవండీలోని వివిధ నగరాల పద్మశాలి సంఘం అధ్యక్షులకు సన్మాన కార్యక్రమాన్ని మార్కండేయ ఆలయంలో నిర్వహించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న కొడిమ్యాల పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు చెన్న దేవేందర్ ను అఖిల పద్మశాలి సంఘం.ఉపాధ్యక్షులు కొంక మల్లేశం చేతుల మీదుగా శాలువాతో ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు అందరూ ఉగాది పచ్చడి సేవించి పరస్పరం ఉగాది శుభాకాంక్షలు తెలుపుకున్నారు.పండగ



వాతావరణంలా ఉగాది వేడుకలు సాగాయి. ఈ ఉగాది వేడుకల్లో అత్యధిక సంఖ్యలో పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.భివండిలోని అఖిల పద్మశాలి సంఘం కుల పెద్దలకు బాంధవులందరికీ ప్రత్యేక ఉగాది శుభాకాంక్షలు దేవేందర్ తెలిపారు.

# కొత్త దామరాజు పల్లిలో చావా సినిమా ప్రదర్శన..





మల్లాపూర్ మార్చి 31 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని కొత్త ధామ్రాజు పల్లి గ్రామంలో చావా సినిమా ప్రదర్శించారు.దేశ చరిత్రలో చత్రపతి శివాజీ మహారాజ్ గొప్ప పోరాట యోధుడు ఆయన పాలన కాలం శత్రువుకు తలవంచని నైజం యువతకు స్ఫూర్తి మంత్రం. ఆ పోరాటపడిమను కొనసాగిస్తూ మారాట సామ్రాజ్యాన్ని ఆయన వారసులు కొంతకాలం పరిపాలించారు, అలాంటి వారిలో శంబాజీ ఒకరు ఆయన పాలన అధ్యంతం యుద్ధాలు పోరాటాల నడుమ కొద్దికాలం సాగిన అడుగడుగున ధైర్యం, సౌర్యం స్వతంత్ర కాంక్ష,దేశభక్తి కనిపిస్తుంది, శంబాజీ లో ఉన్న ఆ వ్యక్తిత్వాన్ని సినిమాకు అవసరమైన సరుకుగా మార్చుకొని చావా సినిమా రూపొందించారు. ఇది నేటి యువతకు స్ఫూర్తిదాయకం. ప్రతి మనిషి జీవితంలో కొన్ని లోపాలు ఉంటాయి అందుకు శంబాజీ జీవితం ఏమి మినహాయింపు కాదు వాటిని పరిహరించి కేవలం మరాట సామ్రాజ్య సుస్థిరత, స్వతంత్రం కోసం ఆయన చేసిన పోరాటాన్ని మాత్రమే చూపించారు. ఈ సినిమా తిలకించిన గ్రామస్తులు హిందూ బంధువులందరూ చూడదగిన చిత్రమని కొనియాడారు.

# రెండు గ్రామాల మధ్య సరిహద్దు వివాదం..



మల్లాపూర్ మార్చి 31 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని నడికుడ, మొగిలిపేట గ్రామాల మధ్య చాలా రోజులుగా ఉన్న సరిహద్దు సమస్య తారా స్థాయికి చేరింది, ఎస్ ఆర్ ఎస్ పి ముంపు గ్రామమైన నడికుడకు సుమారు 1970లో మొగిలిపేట శివారులోని 747 సర్వే నెంబర్ల లో 167 ఎకరాలు కేటాయించారు, అందులోని మూడు నాలుగు ఎకరాలు వివాదాస్పదంగా మారింది. అప్పటి నుంచి రెండు గ్రామాల మధ్య వివాదం నడుస్తోంది ఈ భూమిలో మొగిలిపేట గ్రామస్తులు ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు నిర్ణయించుకున్నారు. దీంతో రెండు గ్రామాల పెద్ద మనుషులు, విడిసి సభ్యులు, రైతులు,పెద్ద సంఖ్యలో భూమి వద్ద చేరుకోవడంతో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. రహదారిని దిగ్బందించడంతో ట్రాఫిక్ జామ్ అయింది. ఇరు గ్రామాల మధ్య ఉద్రిక్తత చోటు చేసుకోవడంతో సమస్యను పరిష్కరించాలని ఆర్డీవోకు తాహాసిల్దార్ కు విన్నవించామని వారు పరిష్కరించకపోవడంతోని ఉద్రిక్తత చోటుచేసుకుందని తెలిపారు, మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ తాహసిల్దార్ వీరు సింగ్, డిఎస్పి రాములు, సిఐ అనిల్ కుమార్, మల్లాపూర్, మెట్పల్లి, కోరుట్ల, కథలాపూర్ ఎస్సైలు రాజు, కిరణ్ కుమార్, శ్రీకాంత్, నవీన్ కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని గ్రామాల పెద్ద మనుషులతో మాట్లాడుదామని సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని సూచించారు అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లతతో మాట్లాడించడంతో ఈ గ్రామాల వారు ఆందోళన విరమించారు

# పదవి విరమణ పొందిన ఆర్టీసీ డ్రైవర్లకు సన్మానం





సిరిసిల్ల టౌన్ మార్చి 31( తెలంగాణ పత్రిక) సిరిసిల్ల ఆర్టిసి డిపోలో ముగ్గురు డ్రైవర్లు సోమవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆర్టీసీ యాజమాన్యం, సిబ్బంది, బంధు మిత్రులు ఘనంగా వారిని సత్కరించారు. సిరిసిల్ల ఆర్టీసీ డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందుతున్న ఆర్టీసీ డ్రైవర్లు కె ఎస్ రెడ్డి, బి రఘుపతి, డి రాజేశ్వర్ లను డిపో మేనేజర్ ప్రకాష్ రావు తో పాటు సిబ్బంది ఘనంగా శాలువాలతో సత్కరించి వీడ్కోలు పలికారు. డిపో మేనేజర్ ప్రకాష్ రావు మాట్లాడుతూ రోడ్డు రవాణా సంస్థ లో దాదాపు మూడు దశాబ్దాల పాటు ప్రయాణికులను సురక్షితంగా తమ గమ్యాలకు చేర్చడంలో కృషి చేసిన డ్రైవర్ ల సేవలను కొనియాడారు. ఉద్యోగ జీవితంలో విధి నిర్వహణలో అంకితభావంతో కృషి చేసిన వారిని యాజమాన్యం ఎప్పుడూ గుర్తిస్తుందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో తమ వ్యక్తిగత జీవితాన్ని ఎంతో కోల్పోవాల్సి వస్తుందని, వీటన్నింటిని అధిగమించి సక్సెస్ ఫుల్ గా విధులు నిర్వహించిన వీరు నేటి తరానికి స్ఫూర్తి దాతలుగా నిలుస్తారని పేర్కొన్నారు. పదవి విరమణ పొందుతున్న రాజేశ్వర్, కేస్ రెడ్డి, రఘుపతి ల సేవ లను డిఎం ప్రకాష్ రావు తో పాటు, విజిలెన్స్ హెడ్ కానిస్టేబుల్ రాజేందర్ రెడ్డి, ఆఫీస్ సూపరింటెండెంట్ నక్క శ్రీనివాస్, ట్రాఫిక్ ఇంచార్జ్ ఆఫీసర్ వర్ధి లాల్ , ట్రాఫిక్ సూపర్వైజర్స్ బాపిరెడ్డి, సత్యం, రామ్ రెడ్డి, ఎంబి కిషన్ లు మాట్లాడుతూ కొనియాడారు. అలాగే పదవి విరమణ పొందిన డ్రైవర్ల సమీప బంధువులు, మిత్రులు, డిపోకు చెందిన డ్రైవర్లు, కార్మికులు పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి, ఏఎం రెడ్డి, రిటైర్డ్ ట్రాఫిక్ సూపర్వైజర్ సుధాకర్, నాయకులు జిపి సింగ్, పాపారావు, దేవయ్య, బానయ్య, గ్యారేజీ ఇంచార్జ్ భీముడు తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు



**- శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు మొహమ్మద్ అంజదుల్లా ఖాన్.**

హుజురాబాద్ మార్చి 31 (తెలంగాణ పత్రిక)హుజురాబాద్ పట్టణంలోని ఈదిగా మైదానంలో రంజాన్ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మత పెద్దలు సోదరభావం, మత సామరస్యంపై సందేశాలు అందించారు. బీఆర్ఎస్ నాయకుడు మొహమ్మద్ అంజదుల్లా ఖాన్ మాట్లాడుతూ, "రంజాన్ పండుగ శాంతి, ప్రేమ, సహనం వంటి విలువలను పెంపొందించేందుకు ఉపకరిస్తుంది. మత సామరస్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని పేర్కొన్నారు. పలువురు ముస్లిం పెద్దలు, యువత భారీ సంఖ్యలో హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వేడుకలను విజయవంతంగా నిర్వహించిన కమిటీ సభ్యులను అభినందిస్తూ, బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఇమ్రాన్, బాబా షరఫుద్దీన్, అర్షద్, ఇర్ఫాన్, షఫీ, తాజ్, ఆశు, గఫ్ఫార్ తదితరులు పాల్గొన్నారు.

# శాఖపూర్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు

వెల్గటూర్ మార్చి 31(తెలంగాణ పత్రిక) వెల్గటూర్ మండలంలోని శాఖపూర్ గ్రామంలో సోమవారం రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. రంజాన్ నెల మొత్తం ఉపవాసాలు ఉండి ఈరోజు ఈద్గా వద్ద ప్రత్యేక నమాజు చేసి, పవిత్ర ఖురాన్ ని చదివి అనంతరం ఆలింగనాలూ చేసుకొని ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు . ఈకార్యక్రమం లో మజీద్ కమిటీ అధ్యక్షులు ఖాజామియా, రహీం, హమీద్, జలీల్, హకీమ్, నసీర్, హనీఫ్, గఫూర్, షారుక్, సాదుల్ల, అజీద్, జావీద్, సమీర్, సోహెల్, అస్లాం, అరహన్, తదితరులు పాల్గొన్నారు.



# ఊరేసుకొని యువతి ఆత్మహత్య

కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 31జగిత్యాల జిల్లాకథలాపూర్ మండల కేంద్రానికి చెందిన ఆకుల శృతి, అనే యువతి వయసు( 27) , పీజీ వరకు చదువుకొని గ్రూప్స్ పరీక్షలకు పేపర్ అవుతూ ఈమధ్య రాసిన గ్రూప్ పరీక్షలలో ఆమె విజయం సాధించలేదని, తన తండ్రి ఆరోగ్య పరిస్థితి సరిగా లేక మరియు మృతురాలికి గత సంవత్సరం నుండి విపరీతమైన కడుపు నొప్పితో బాధపడుతూ హాస్పిటల్ లో చికిత్స చేయించుకునే ఆర్థిక స్థోమత లేక జీవితంపై విరక్తి చెంది తన ఇంటిలో గల దూలానికి చున్నీతో ఉరి వేసుకొని చనిపోయినది అని మృతురాలి తల్లి ఆకుల రోజా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది అని కథలాపూర్ ఎస్సై జి నవీన్ కుమార్ తెలిపినారు.



# సాతారం ప్రభుత్వ పాఠశాలకు యూనిమోని విలువైన సహకారం

మల్లాపూర్ మార్చి 31 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని సాతారం గ్రామంలో యూనిమోని కోరుట్ల బ్రాంచ్ మేనేజర్ కోడిపెల్లి నరేష్ మరియు టీమ్ కార్పొరేట్ సామాజిక బాధ్యత ప్రాజెక్ట్ (సి ఎస్ ఆర్ బి కార్యాచరణ)ను నెరవేర్చడానికి సాతారం ప్రభుత్వ పాఠశాలను సందర్శించి, విద్యార్థుల కోసం అహుజా బి టి ఏ 880-పోర్టబుల్ పి ఎ ఆమ్లిఫైర్-50 వాట్స్ యొక్క మైక్ సెట్ మరియు 150 నోట్‌బుక్‌లను విరాళంగా ఇచ్చారు. ఈ విలువైన సహకారానికి పాఠశాలకు అందించినందుకు ప్రధానోపాధ్యాయుడు అంబటి భూమేశ్వర్ మరియు అతని సిబ్బంది సభ్యులు మరియు విద్యార్థులు తమ ఆనందాన్ని మరియు కృతజ్ఞతను వ్యక్తం చేశారు, ఇది కమ్యూనికేషన్‌ను మెరుగుపరచడం మరియు అర్థవంతమైన సమావేశాలను సులభతరం చేయడం ద్వారా వారి విద్యార్థులకు మరియు మొత్తం పాఠశాల సమాజానికి నిస్సందేహంగా ప్రయోజనం చేకూరుస్తుందని వారు విశ్వసిస్తున్నారు. అనంతర పాఠశాల బృందం యూనిమోని కోరుట్ల వారికి ప్రత్యేకంగా సన్మానించారు మరియు యోనిమోని ఈ ఉత్తర ప్రత్యుత్తరాలు విద్యా రంగానికి మద్దతు ఇవ్వడంలో మరియు అవసరమైన వారికి సహాయం అందించడంలో యునిమోని యొక్క అచంచలమైన నిబద్ధతను అధికారికంగా వ్యక్తీకరించడానికి ఉపయోగపడతాయి. విద్యా పురోగతిని పెంపొందించడానికి మరియు వ్యక్తులు వారి విద్యా ఆకాంక్షలను



సాధించడానికి శక్తినిచ్చే వనరులను అందించడానికి మా నిబద్ధతను మేము పునరుద్ఘాటించాలనుకుంటున్నాము. ఈ నిబద్ధతకు అనుగుణంగా, యునిమోని ప్రస్తుతం అర్హులైన విద్యార్థులకు విదేశీ విద్య స్కాలర్‌షిప్‌లను సులభతరం చేస్తోంది. ఇంకా, విద్యా వ్యవస్థకు నిరంతర మద్దతును అందించడానికి మరియు భవిష్యత్తులో సమాజ అవసరాలను తీర్చడానికి యునిమోని సిద్ధంగా ఉందని దయచేసి హామీ ఇవ్వండి. సానుకూల సామాజిక ప్రభావానికి దోహదపడే చొరవలను అభివృద్ధి చేయడానికి మరియు అమలు చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము. ఫైనాన్షియల్ సర్వీస్ లిమిటెడు విద్యకు మద్దతు ఇవ్వడం మరియు విద్యార్థులను శక్తివంతం చేయడంలో నిబద్ధతను అభినందించారు.

# 29 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

మార్చి 31 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జగిత్యాల లో సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 29 లక్షల చెక్కులను 90 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రేమగల్ల మా పల్లె కనగర్తి పోస్టర్ విడుదల

హుజురాబాద్ మార్చి 31 (తెలంగాణ పత్రిక)తను పుట్టి పెరిగిన ఊరిమీద మమకారంతో పల్లెలోని అందాలను మరియు పల్లె ప్రజల మధ్య ప్రేమనురాగాలను వర్ణిస్తూ పుల్ల.సతీష్ కనగర్తి గ్రామం పైన పాట రాయడం జరిగింది..ఈ పాటను గ్రామం లోని పెద్దలు ఆదరించి తమ వంతు సహాయ సహకారాలు అందించి ముందుండి నడిపిస్తూ పాట ఆడియో మరియు వీడియో చిత్రికరణలో గ్రామ పెద్దలు ముఖ్య పాత్ర పోషించడం జరిగింది..ఈ పాటకు సంగీతం మేకల భరత్ కుమార్ అందించగా రామంచ.భరత్. రామంచ.రాజు. రామంచ.సురేష్. దొగ్గేల.శ్రీధర్.జీడి సుధాకర్ మరియు పుల్ల.సతీష్ పాడగ వీడియో చిత్రీకరణ నిట్టురి.రామారావు చేయడం జరిగింది... ఈ ఉగాది సందర్భంగా ప్రేమగల్ల మా పల్లె పాట కనగర్తి పోస్టర్ మరియు ప్రోమో రిలీజ్ చేయడం జరిగింది...పాటకు సహకరించిన ఊరి ప్రజల ప్రేమానురాగాలు మర్చిపోలేనివని పాట రచయిత.పుల్ల.సతీష్ ఆనందం వ్యక్తం చేశారు




# స్పందన అనాధాశ్రమంలో సామూహిక జన్మదిన వేడుకలు

**- కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన**

**- సామాజిక కార్యకర్త అంబాల రజనీకాంత్**

హుజురాబాద్ మార్చి 31 (తెలంగాణ పత్రిక)కరీంనగర్ జిల్లా, జమ్మికుంట మండలం,2025 ఉగాది పండుగ పురస్కరించుకొని ...సామాజిక కార్యకర్త, ఫెర్టిలైజర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షుడు అంబాల రజనీకాంత్ ఆధ్వర్యంలో, తన మిత్ర బృందం సభ్యులతో కలిసి ఆదివారం స్పందన పిల్లల అనాధాశ్రమంలో పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి పిల్లలందరికీ కలిపి సామూహిక జన్మదిన వేడుకలు ఘనంగా జరుపించి అనంతరం పిల్లలకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, ఫ్రూట్స్,బ్రీడ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రావు , జక్కే బాలరాజు , జూపాక సందీప్,రాం రమేష్, పుల్లూరి సమ్మయ్య, రఘు,వోల్లలా శ్రీకాంత్,దొడ్డె రాజు,అనిల్ , మిడిదొడ్డి సాయిరాం, కళ్ళేపెల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




# నీటి విడుదలకు ఫలించిన ప్రణవ్ కృషి..

**- నీటి విడుదల పట్ల హర్షం వ్యక్తం చేసిన రైతులు..**

**- రైతులను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం..**

**- రైతుల విషయంలో రాజకీయం చేయం.**

హుజురాబాద్ మార్చి 31 (తెలంగాణ పత్రిక)రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ పార్టీ,ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ న్నారు. వంగపల్లి,నేరెళ్ళ,శనిగరం,గోపాల్ పూర్ గ్రామాల్లో ఉన్న రైతులు సాగునీరుకు ఇబ్బంది పడుతున్నారని ప్రణవ్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ప్రణవ్ అక్కడికి స్వయంగా వెళ్లి వాటిని పరిశీలించారు. చేతికొచ్చిన పంట నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేసిన రైతులు ఆ విషయాన్ని ప్రణవ్ దృష్టికి తీసుకువెళ్ళగా వెంటనే స్పందించి సంభందిత ఎస్సారెస్పీ అధికారులతో మాట్లాడి నీటి విడుదలకు కృషి చేసిన ప్రణవ్ కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయకట్టు పరిధిలో ఉన్న గ్రామాలతో పాటు చెక్ డ్యాం నింపడం వల్ల బావుల్లో సమృద్ధిగా నీరు ఉంటుందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు.



# భీమారంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ గల్ఫ్ కన్వీనర్ నరేష్ రెడ్డి...

భీమారం తెలంగాణ పత్రిక మార్చి 31 భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు, టిపిసిసి గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి తన జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక మండలకేంద్రంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని కాంగ్రెస్ నాయకులతో సహా, దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజానికి మరింత సేవ చేయడానికి కావలసిన శక్తి, యుక్తుల్ని ప్రసాదించాలని, రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ అంశం తెరపైకి వచ్చిన తరుణంలో మనప్రియతమ నాయకులు ఆది శ్రీనివాస్ కీ మంత్రివర్గంలో అవకాశం రావాలని మనస్ఫూర్తిగా వేడుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బక్కూరి నరేష్, చెక్కపెల్లి శంకర్, చెక్కపెల్లి సంజీవ్, బొమ్మెన ప్రశాంత్, ఉత్కం శంకర్, దూరిశెట్టి దయాకర్, ఇట్టేడి రాజిరెడ్డి, సూర మహేష్, రాజేశం, చారి, శంకర్, ఉమ్మడి రవి, హరీష్, నాంచారి ప్రశాంత్, ఈశ్వరయ్య తదితరులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.



# భక్తులకు కనీస వసతులు కరువు ఆలయ అధికారులను ప్రశ్నించిన పట్టణ బిఆర్ఎస్ కౌన్సిలర్స్

వేములవాడ,మార్చి,31, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి టెంపుల్ లో భక్తులకు కనీస వసతులు కరువు ఆలయ అధికారులను ప్రశ్నించిన పట్టణ కౌన్సిలర్స్. ఏవో బ్రహ్మన్న శ్రీనివాస్ కు భక్తులకు కనీస వసతులు కల్పించాలని వినతి పత్రం అందించిన పట్టణ శాఖ బిఆర్ఎస్ కౌన్సిలర్స్. మాట్లాడుతూ విఐపి భక్తులకు పెద్దపీట వేస్తూ సామాన్య భక్తులకు క్యూలైన్లో గంటల తరబడి వేచి ఉండడం వారికి కనీస వసతులు టాయిలెట్స్,వాటర్, వేసవికాలం సందర్భంగా చలువ పందిళ్లు గాని మరియు బాత్రూమ్స్ గాని సౌకర్యం లేనందున తక్షణమే స్పందించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ పక్షాన ఏవో బ్రహ్మన్న శ్రీనివాస్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామతీర్థపు రాజు, నిమ్మ శెట్టి విజయ్, గోలి మహేష్, మారం కుమార్, చందు, ముద్ర కొల్లా వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.



# సాటాపూర్ గేట్ వద్ద వడ్ల లారీ బోల్తా

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)మార్చ్:-31 నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం సాటాపూర్ గేట్ వద్ద ఆదివారం రాత్రి వడ్ల లారీ బోల్తా పడింది. ఎడపల్లి వైపు వెళ్తున్న ధాన్యం లారీ పెట్రోల్ బంక్ వద్ద డివైడరు ఢీకొట్టి బోల్తా పడింది. దీంతో లారీలో ఉన్న వరి ధాన్యం బస్తాలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోవడంతో వాహన రాకపోకలకు అంతరాయం కలిగింది. సమాచారం అందుకున్న ఎడపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ను డైవర్ట్ చేశారు.



# "ఉత్సవాలకు సిద్ధమైన వజ్జేపల్లి శ్రీ రాజరాజేశ్వర ఆలయం

## - ఆలయంను అందంగా ముస్తాబు చేసిన గ్రామస్థులు

ఎల్లారెడ్డి, మార్చ్31(తెలంగాణ పత్రిక):సదాశివనగర్ మండలం వజ్జేపల్లి గ్రామ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయ 10వ వార్షికోత్సవ మహోత్సవమునకు వైభవంగా సిద్ధమైనది.ఈ నేపథ్యంలో బుధవారం నుంచి 3 రోజుల పాటు శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో ఉత్సవాలు జరుగనున్నాయి.బుధవారం అభిజిత్ లగ్న ముహూర్తమున వేదమూర్తుల మంత్రోచ్ఛరణల మధ్య పుణ్యవచనం,మంటపపూజ,హోమము,కన్నుల పండువగా జరుగనుంది.స్వామి వారిని దర్శించుకునేందకు మండలంలోని నలుమూలల నుంచి భక్తులు వజ్జేపల్లి చేరుకుంటున్నారుగురువారంరోజునసహస్రకుంభాభిషేకము,రుద్రాభిషేకం,మంగళహారతి పూజలు ఉంటాయని గ్రామ కమిటీ ప్రతినిధులు తెలిపారు.చివరి రోజు శుక్రవారం నాడు పూర్ణాహుతి,శ్రీ రాజరాజేశ్వర కల్యాణోత్సవం సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లను ఆలయ ప్రతినిధులు చేశారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు గ్రామస్థులు వెల్లడించారు.వేసవికాలం ప్రారంభమైన నేపథ్యంలో చలువ పందిళ్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.మూడు రోజులు పాటు జరిగే ఉత్సవాల సందర్భంగా ఆలయం వద్ద భక్తుల కొరకు ఒగ్గుకథ కలదని తెలిపారు.కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు.

# రోటరీ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)మార్చ్:-31తెలుగు నూతన సంవత్సరం ఉగాది పంచాంగ శ్రవణం నగర ప్రజలు కోరుకుంటూ ఆయురారోగ్యాలతో ఉండాలని మనసారా -శ్రీ సార్వజనిక్ గణేష్ మందిర్ ప్రధాన అర్చకులులి పంచాంగము చదివి వినిపించారు రాశుల ఫలితాలను వివరించారు.శ్రీశ్రీ శ్రీ విశ్వావసు తెలుగు నూతన సంవత్సర ఉగాది పండుగని పురస్కరించుకొని స్థానిక రైల్వే గేట్ నందుగల శ్రీ సర్వజన గణేష్ మందిరంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో తెలుగు నూతన సంవత్సరం ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు అధ్యక్షులు బీరెల్లి విజయరావు తెలిపారు. మొదట శ్రీ గణేష్ భగవాన్ గారికి పూజా కార్యక్రమం చేయించి తదనంతరకార్యక్రమంలో ప్రధాన అర్చకులు భక్తులు మరియు సభ్యులందరికీ పంచాంగ శ్రవణం ద్వారా రాశి ఫలాలు తెలియపరిచారు. క్లబ్ సభ్యులందరూ కూడా భక్తజనానికి ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ పులిహోర మరియు పచ్చడి ప్రసాదాలను అందించడం జరిగినది. ఈ క్రొత్త తెలుగు సంవత్సరాది మనందరికీ ఆయుః ఆరోగ్య సుఖసంపదలనూ అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది.



తదనంతరం ప్రధాన అర్చకులకు కమిటీ సభ్యులకు శాలువాలతో సత్కరించడం జరిగినది. కార్యక్రమంలో రోటరీ సభ్యులు కార్యదర్శి గంగారెడ్డి, నర్సింగరావు, గురుప్రీత్ సింగ్, బెజగం అశోక్, వీరేంద్ర పార్మర్, గోపాల్ జవహర్, గణేష్ గుప్తా, కటకం శ్రీనివాస్, రమేష్ గిల్డ, కమల్ గిల్డ, అతుల్ మంగే, ఆకుల అశోక్, శివ పవర్, జ్ఞాన ప్రకాష్, రాజ్ కుమార్ సుబేదార్, పద్మ, ఆర్తి, అనుపమ సుబేదర్ తదితరు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాజీ మంత్రికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన:భూమేష్

ఎల్లారెడ్డి, మార్చ్31(తెలంగాణ పత్రిక):రంజాన్ పర్వదిన సందర్భంగా మాజీ మంత్రి షబ్బీర్ అలీకి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఇలీయాస్ ను కామారెడ్డి జిల్లా ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు బంటు భూమేష్ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.పవిత్ర రంజాన్ పండుగ వల కఠోర ఉపవాసం,దైవ ప్రార్థనలు ఆధ్మాత్మికతను,జీవిత పరమార్థాన్ని,క్రమశిక్షణ తెలియజేయడం జరుగుతుందని అన్నారు.పవిత్ర రంజాన్ పండుగ ముస్లిం సోదరుల ఆకాంక్షలు దేవుని దీవెనలతో సాకారం కావాలని కోరారు.



# ఉమ్మడిజిల్లాలో ఘనంగా రంజాన్ వేడుకలు





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)మార్చ్: -31ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఆదివారం రంజాన్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు.. ఉదయమే ఈద్గాల వద్దకు వెళ్లి ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.నగరంలోని ఖిల్లా ఈద్గా వద్ద నుడా ఛైర్మన్ కేశ వేణు తదితరులు ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు. బాల్కొండలో ప్రశాంత్‌రెడ్డి, మైనారిటీలకు శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు: కలెక్టర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)మార్చ్:- 31 జిల్లా ప్రజలకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో జిల్లా ప్రజలందరికి శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. తెలుగు నామాది నూతన సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో ఆనందోత్సాహాలు నింపాలని అభిలషించారు. ఉగాది పండగను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అన్నారు.ప్రస్తుత శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో జిల్లా మరింత ప్రగతి సాధించాలని, అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలు, ఆనందోత్సాహాలతో జీవనాలు వెళ్లదీయాలని ఆకాంక్షించారు.



# యాద్గార్ పూర్‌లో కుస్తీ పోటీలు...

కోటగిరి తెలంగాణ పత్రిక మార్చ్ 31. కోటగిరి మండలంలోని యాద్గార్పూర్ గ్రామంలో ఉగాది పండుగను పురస్కరించుకొని ఆదివారం కుస్తీ పోటీలు నిర్వహించారు. ఉగాది సందర్భంగా ప్రతియేటా గౌడ సంఘం సహకారంతో గ్రామంలో కుస్తీ పోటీలు నిర్వహిస్తామని గ్రామస్తులు తెలిపారు. మహారాష్ట్రతో పాటు చుట్టుపక్క గ్రామాల నుంచి మల్లా యోధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు దాదు , ఏఈఓ సందీప్, కారోబార్ జాకీర్, కృష్ణ, రంగా గౌడ్, మహేష్ గౌడ్,పులకంటి కిష్టయ్య, ఆనంద్, హామది, పోశెట్టి, సంజీవయ్య, సాయ గౌడ్, మున్వర్, గౌస్,తదితరులు పాల్గొన్నారు.



# కవి రచయిత పోలీస్ తొగర్ల సురేష్ కు సన్మానం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)మార్చ్:-31కవి రచయిత ఫ్రెండ్లీ పోలీస్ పొగర్ల సురేష్ కు ఉగాది సందర్భంగా హొటల్ నిఖిల్ సాయి ఇంటర్నేషనల్ నందుగల వేణుమాల్ లోనిఎం.ఎన్. ఫంక్షన్ హాల్లో ఫౌండర్ చైర్మన్ డాక్టర్ మూడ నాగభూషణం గుప్త ఏర్పాటు చేసిన ఉగాది వేడుకలు ఉగాది పురస్కారాలు కార్యక్రమంలో టోగర్ల సురేష్ కు (కవి రచయిత ఫ్రెండ్ పోలీస్)కు శాలువాతో ఘనంగా సన్మానించారు. మరియు బహుమతిని అందజేశారు. సురేష్ సమాజానికి చేస్తున్న సేవలు పుస్తకాల ద్వారా కథల ద్వారా మరియు వృత్తి ద్వారా ఆమోగం అని కొనియాడారు.



# కోటగిరిలో ఘనంగా రంజాన్ వేడుకలు

కోటగిరి తెలంగాణ పత్రిక మార్చ్ 31. కోటగిరి మండల కేంద్రంలో ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్, రంజాన్ పండుగ శుభాకాంక్షలు మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి తెలిపారు. వివిధ గ్రామాలలో ఎత్తోండ, పోతంగల్, హంగార్గ ఈద్గాల వద్ద ఉదయం వెళ్లి ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పండగ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మాజీ ఏఎంసి చైర్మన్ అబ్దుల్ హమీద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షాహిద్ జుబేర్ బాబు ఖాన్ జమీర్ అఫ్జల్ ఖాన్ ఏజాజ్ ఖాన్ హకీమ్ ఏఎంసి చైర్మన్ గైక్వాడ్ హనుమంతు వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి మాజీ జెడ్పిటిసి పుప్పాల శంకర్ మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్ సహకార సంఘం అధ్యక్షులు కూచి సిద్దు



ఎంపీటీసీ కొట్టం మనోహర్ మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# మన్ కీ బాత్ ప్రసరాన్ని వీక్షించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)మార్చ్:-31ప్రధానమంత్రి నరేంద్ర మోదీ "మన్ కీ బాత్" కార్యక్రమం నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిజెపి నేతలతో కలసి ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ వీక్షించారు..మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఇద్దరు అక్కాచెల్లెల్ల యొక్క అద్భుత ప్రయత్నాన్ని ప్రస్తావించారు.ఈ ఇద్దరు సోదరీమణులు మహువ (ఇప్ప) పువ్వును ఉపయోగించి రుచికరమైన ఆహార పదార్థాలు, స్వీట్లు తయారు చేస్తున్నారు. ఆదివాసీ సంప్రదాయాన్ని ఆధునికతతో మేళవించి, ఈ సాంప్రదాయ పుష్పానికి కొత్త ఉపయోగాలను కనుగొంటున్నారు.వారి ప్రయత్నం మూలంగా మహువ పువ్వుకు కొత్త మార్కెట్ అవకాశాలు పెరుగుతున్నాయి. ఇది ఆదివాసీ సముదాయాలకు ఆర్థికంగా అభివృద్ధి చెందే దిశగా గొప్ప మార్గాన్ని సూచిస్తుంది.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, మండల అధ్యక్షులు, తాజ మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎత్తోండలో ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు

కోటగిరి తెలంగాణ పత్రిక మార్చ్ 31. కోటగిరి మండలంలోని రంజాన్ పండుగ (ఈద్ ముబారక్ ), పురస్కరించుకొని ఎత్తోండ గ్రామంలో ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం రంజాన్ పండగ సందర్భంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం రంజాన్ పండగ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఖాదర్ మాట్లాడుతూ.. గ్రామంలోని గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో ఉండాలని అల్లాను కోరుకుంటున్నాను అని అన్నారు. గ్రామ ప్రజలకు రంజాన్



పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# కాటేపల్లి గ్రామంలో ఘనంగా రంజాన్ వేడుకలు...

తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి :పెద్ద కొడప్ గల్ మండలం కాటేపల్లి గ్రామంలో సోమవారం ఘనంగా రంజాన్ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ముస్లీం సోదరులు ఈద్గా వద్దకు వెళ్లి ప్రార్థనలు జరిపారు.అనంతరం బందువులను,స్నేహితులను కలిసి ఆలయ్ బలయ్ తీసుకున్నారు.సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లప్పపటేల్ స్వగృహంనకు వెళ్లి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.హిందూ స్నేహితులను తమ ఇళ్ళకు తీసుకెళ్ళి పండుగ విందు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ గోకన్ గంగాగౌడ్ ,మాజీ ఎంపిటిసి మొగులాగౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్మాయిల్ పటేల్, రసూల్ పటేల్ , యూసూఫ్ పటేల్ ,హాజి పటేల్,రియాజ్ పటేల్,జాఫర్ పటేల్,ఇలియాస్ పటేల్,సల్మాన్ పటేల్, షఫీ పటేల్ ,షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీకి భారీగా తరలివెళ్లిన కామారెడ్డి జిల్లా గౌడలు

## జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్

కామారెడ్డి, మార్చి 31,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)దేశవ్యాప్తంగా ఉన్న గౌడులను ఒక తాటిపైకి తెచ్చి వారందరి నోట పాపన్న మహారాజ్ చరిత్రను ప్రచారం చేయించే బృహత్తరమైన బాధ్యత మనందరిదని తెలియజేయడం కోసమే ఈ పాపన్న మహారాజ్ ఆత్మ బలిదాన దినోత్సవం ఏప్రిల్ 2న దేశ రాజధాని ఢిల్లీలో జరిగే కార్యక్రమామని జై గౌడ ఉద్యమం జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్ అన్నారు. ఢిల్లీలో ఏప్రిల్ రెండవ తేదీన కాన్స్టిట్యూషన్ క్లబ్ లో జరిగే కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా నుండి భారీగా గౌడ సోదరులు తరలి వెళ్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన కోటగిరి మాస్టర్స్ కోచింగ్ సెంటర్ విద్యార్థి



కోటగిరి తెలంగాణ పత్రిక మార్చ్ 31.తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ,బీసీ, గురుకుల విద్యాలయంలో ఆరవ తరగతి ప్రవేశాలకు సంబంధించిన టిజీ సెట్ 2025-26. ఫలితాలు సాధించిన విద్యార్థులకు మాస్టర్స్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ గోపికృష్ణ అభినందించారు . కోటగిరి గ్రామానికి చెందిన పి. గౌతమ్ కృష్ణ రాష్ట్రస్థాయిలో 450, జిల్లాస్థాయిలో6 ర్యాంకు సాధించినాడు అని పాత్రికేయులతో తెలిపారు. సాత్విక్ రాష్ట్రస్థాయి 568 జిల్లాస్థాయి 11 వ. ర్యాంకు ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థి విద్యార్థులకు కోటగిరి మాస్టర్స్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ గోపికృష్ణ అభినందించారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు







ఎల్లారెడ్డి, మార్చ్31(తెలంగాణ పత్రిక):ముస్లిముల పవిత్ర రంజాన్ పండుగను సదాశివనగర్ మండలంలోని ఆయా గ్రామాల్లో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.గ్రామాల్లో జరిగిన వేడుకల్లో ముస్లిం సోదరులు ఈద్గాల వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం ఒకరి కొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు.పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ,సోదర భావం,శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినమన్నారు.ఈ ఏడాది సైతం ఆ అల్లా చల్లని దీవెనలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలతో దేశం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలు కొనసాగించిన వారు అల్లా అనుగ్రహం పొందుతారని తెలిపారు.

## కాటేపల్లి గ్రామంలో ఘనంగా రంజాన్ వేడుకలు



తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి :పెద్ద కొడప్ గల్ మండలం కాటేపల్లి గ్రామంలో సోమవారం ఘనంగా రంజాన్ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ముస్లీం సోదరులు ఈద్గా వద్దకు వెళ్లి ప్రార్థనలు జరిపారు.అనంతరం బందువులను,స్నేహితులను కలిసి ఆలయ్ బలయ్ తీసుకున్నారు.సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లప్పపటేల్ స్వగృహంనకు వెళ్లి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.హిందూ స్నేహితులను తమ ఇళ్ళకు తీసుకెళ్ళి పండుగ విందు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ గోకన్ గంగాగౌడ్ ,మాజీ ఎంపిటిసి మొగులాగౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్మాయిల్ పటేల్, రసూల్ పటేల్ , యూసూఫ్ పటేల్ ,హాజి పటేల్,రియాజ్ పటేల్,జాఫర్ పటేల్,ఇలియాస్ పటేల్,సల్మాన్ పటేల్, షఫీ పటేల్ ,షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు



గొల్లపల్లి మార్చి 31(తెలంగాణా పత్రిక)గొల్లపల్లి మండలం చిలువ్వ కోడూరులోని శ్రీరామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి జాతర ఉత్సవాల్లో భాగంగా సోమవారం రథోత్సవం నిర్వహించారు. ఆలయం నుంచి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా నిర్వహించిన రథోత్సవాన్ని చూడటానికి మండల నలుమూల గ్రామాల భక్తులు మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ చైర్మన్ దాసరి తిరుపతి గౌడ్, వైస్ చైర్మన్ సింగారపు కొమురయ్య, ఆలయ కమిటీ సభ్యులు కమిటీ హనుమాన్ భక్తులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు

# నిజామాబాద్ ప్రజలు ఈ దిగువ నిబంధనలు తూ.చ తప్పకుండా పాటించాలి:పోలీస్ కమీషనర్ వెల్లడి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)మార్చ్:-31ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా విగ్రహాలను ప్రతిష్టించరాదు, ముఖ్యంగా జనరద్దీగా ఉండే ప్రాంతాలు, పార్కులు, ఐలాండ్, ప్రభుత్వ భవనాలు లాంటి చోట్ల ఎటువంటి విగ్రహాలను ఏర్పాటు చేపట్టరాదు. విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలోని కమిటీ యొక్క అనుమతులు తప్పనిసరిగా పొందవలసి ఉంటుంది.ఎక్కువశబ్దంతో డి.జే లను ఏర్పాటుచేయరాదని, ఇలా చేయడం వల్ల దీర్ఘకాలికంగా అనారోగ్యంతో బాధపడే వృద్ధులు, చిన్న పిల్లలు, మహిళలు ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. రెసిడెన్షియల్ స్థలంలో, కమర్షియల్ స్థలాల్లో రాత్రి సమయంలో 55 డెసిబెల్స్ సౌండ్ వాడాలని రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు డి.జే ల సౌండ్ సిస్టం పూర్తిగా నిషేదం గలదు. పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలి.ఊరేగింపులు, బహిరంగ సభల్లో పరిమితులకు మించిన ధ్వని శబ్దం ఉత్పత్తి చేసే డి. జేలు. సౌండ్ సిస్టంలు నిజామాబాద్ కమీషనరేటు పరిధిలో నిషేదం గలదు. ఎవరైనా సభలు, సమావేశాలు జన సంచార ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్లు పెట్టాలని భావిస్తే సంబంధిత అధికారుల నుండి ముందస్తుగా అనుమతి తీసుకోవాలి. 500 మందితో కూడిన సమావేశాలు లేదా సభలు నిర్వహించాలని భావిస్తే సంబంధిత అసిస్టెంటు పోలీస్ కమీషనర్ అనుమతి తప్పనిసరి 500 మంది కంటే ఎక్కువ జనాలతో కూడిన కార్యక్రమనికి 72 గంటల ముందుగా పోలీస్ కమీషనర్ అనుమతి తీసుకోవాలి.మాల్స్, సినిమా థియేటర్స్, హెూటల్స్, ఎగ్జిబిషన్, బిజినెస్ ప్రదేశాల వద్ద ప్రజల కోసం సెక్యూరిటి నిబంధనలు తప్పనిసరి పాటించాలి. ప్రతీ ఒక్కరు క్యూ పద్దతిని తప్పనిసరి పాటించాలి.డ్రోన్ల వాడకం వలన ఎక్కువ ప్రమాదాలు పొంచి ఉన్న నేపద్యంలో నియంత్రణ చర్యలు తీసుకోవడం జరగుతుందని, ఈ డ్రోన్ల ఉపయోగం వలన జనజీవనానికి విఘాతం కలగడమే కాకుండా శాంతి భద్రతలకి విఘాతం వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ,ఎవరయినా ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ప్రారంభించదలచినచో ముందస్తుగా సంబంధిత ప్రభుత్వ సంస్థలు, పోలీసు మరియు ఏవియేషన్ అధికారుల నుండి క్లియరెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి.జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్లకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పాస్ పోర్టు, వీసా, రవాణా, టూరిస్ట్ తదితర సేవలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి చాలా మంది గల్ఫ్ ఏజెంట్లు అనదికారికంగా వ్యాపారాలు నిర్వహిస్తూ,అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. కావున జిల్లా ప్రజలు గల్ఫ్ ఏజెంట్లకు తమ ఇల్లు అద్దెకు ఇచ్చే ముందుజాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అటువంటి వారు అద్దెకు వస్తే ముందస్తుగా వారి సమాచారాని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి తెలియజేయండి. ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి.నిజామాబాద్ జిల్లాలో " ఎ " (పెద్దలు) సర్టిఫికేట్ పొందిన సినిమాలను మైనర్లు చూడటానికి థియేటర్లను అనుమతించరాదు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వ్యక్తులు నిజామాబాద్ వీదుల్లో చట్టాన్ని గౌరవించే పౌరుల పట్ల ముఖ్యంగా మహిళలు మరియు పిల్లల పట్ల అసభ్యకరమైన వికృత మరియు అసభ్యకరమైన ప్రవర్తన ను ప్రదర్శిస్తున్నట్లు నివేధికలు సూచిస్తున్నాయి. సాధారణంగా రోడ్డు వినియోగదారులకు మరియు ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలకు చికాకు మరియు ఆటంకము కలిగించి ప్రజా ప్రశాంతతకు దారితీస్తుంది. కావున బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నిషేధిస్తూ ఆదేశాలు జారీచేయడం జరిగింది.పైన తెలియజేసిన నిబంధనలను ఎవ్వరయినఅతిక్రమించినయెడల వారిపై సంబంధిత చట్టాల ప్రకారం తగు చర్యలు తీసుకోవడానికి నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లోని పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లకు అండ్ ఎస్.ఐ లకు నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్.అధికార ఉత్తర్వులను జారీచేయడం జరిగింది. ఇట్టి ఉత్తర్వులు తేది:01-04-2025 నుండి తేది 15-04-2025 వరకు అమలులో ఉంటుంది. కావున ప్రజలందరూ సంబంధిత పోలీస్ అధికారులకు సహకరించగలరు.



# అసంపూర్తిగా దోమకొండ మినీ స్టేడియం..

**- అసాంఘిక కార్యక్రమాలకు కేరాఫ్ దోమకొండ మినీ స్టేడియం**

**- స్టేడియం స్థలం కబ్జా కు గురవుతున్న వైనం**

కామారెడ్డి, మార్చి 31,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) లక్షలాది రూపాయ ల ప్రభుత్వ నిధులతో క్రీడాకారుల కోసం నిర్మిస్తున్న మినీ స్టేడియం అసంపూర్తిగా మిగలగా సంవత్సరాల తరబడి ఆ స్థలం అసాంఘిక కార్యక్రమాలకు కేంద్ర బిందువుగా మారింది. కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో మినీ స్టేడియం నిర్మించుటకు ప్రభుత్వము ఎన్ని సంవత్సరాల క్రితం రెండు కోట్ల 65 లక్షల నిధులను మంజూరు చేయగా స్టేడియం నిర్మాణం పనులను ప్రారంభించారు. స్టేడియం నిర్మాణానికి గ్రామస్తులు అందరూ కలిసి( 5) ఐదు ఎకరాల స్థలాన్ని ప్రభుత్వానికి అప్పజెప్పారు. ఆ స్థలంలో గుత్తేదారు నిర్మాణం పనులను చేపట్టి కొన్ని గదులను నిర్మించి బిల్లులు రావడం లేదని నిర్మాణాన్ని నిలిపివేశారు. మినీ స్టేడియం నిర్మాణం విషయంలో గ్రామ పెద్దలు అధికారులు శ్రద్ధ చూపడం లేదని ఆ స్టేడియం ప్రాంతాన్ని చూస్తేనే ఇట్టే అర్థమవుతుంది. మండలానికి చెందిన విద్యార్థులు కబడ్డీ, వాలీబాల్, విలు విద్య పోటీల్లో రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో సత్తా చాటుతున్న విషయం అందరికీ తెలిసిందే, విద్యార్థులు క్రీడాకారుల కోసం మినీ స్టేడియం అందుబాటులో ఉంటే ప్రస్తుత వేసవిలో క్రీడాకారులకు విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉండేదని క్రీడాకారులు అభిప్రాయపడుతున్నారు. ఎనిమిది సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న మినీ స్టేడియం ప్రాంతంలో రాత్రివేళలో గుర్తుతెలియనీ వ్యక్తులు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలిసింది. ఈ విషయంలో పోలీస్ అధికారులు చొర చూపాలని స్థానిక యువకులు కోరుతున్నారు.





జిల్లాలో బిచ్కుంద, దోమకొండ ,బాన్సువాడ, తాడువాయి, భిక్కనూర్, ఎల్లారెడ్డి మండలాలకు ఒక్కో మినీ స్టేడియం మంజురయ్యాయి. ఒక్కో స్టేడియం నిర్మాణానికి రెండు కోట్ల 65 లక్షలు మంజూరు కాగా టెండర్లను ఆహ్వానించారు. టెండర్లు ఖరారై బిచ్కుంద, దోమకొండ, బాన్సువాడ, కామారెడ్డి మండలాల్లో పనులు ప్రారంభమయ్యాయి. కోటి నుండి కోటిన్నర వరకు ఖర్చు చేసిన బిల్లులు రాకపోవడంతో పనులు మధ్యన నిలిపివేశారు. ఒక్క బాన్సువాడ స్టేడియం మాత్రమే ఇటీవల పూర్తయినట్లు అధికారులు తెలిపారు. ఎల్లారెడ్డి, బిక్కనూరు మండలాల్లో ఇప్పటికీ స్టేడియం నిర్మాణానికి స్థల సేకరణ పూర్తి కాలేదు. తాడువాయి మండలంలో 2014లోనే ప్రభుత్వం స్థలాన్ని కొనుగోలు చేసింది. టెండర్ ఖరారు అయినప్పటికీ గుత్తేదారుడు పనులు మాత్రం ప్రారంభించలేదు. సదరు స్థలం ఆటలకు అనుకూలంగా లేదని అధికారులు అభిప్రాయపడుతున్నారు. గుత్తేదారులు దోమకొండ, బిచ్కుంద స్టేడియాలకు నిర్మించలేమని, చేతులెత్తేయడంతో కొత్తగా టెండర్లను ఆహ్వానించనున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో క్రీడలకు ప్రాధాన్యతను దక్కడం లేదు, ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నప్పటికీ వసతులు లేక మరుగున పడుతున్నారు. ప్రధాన శిక్షనలు లేకపోవడం ఆందోళన కలిగిస్తుందని క్రీడల కోసం నిధులు వెచ్చించడం ప్రభుత్వాలు దాదాపు మరిచిపోయాయి. సౌకర్యాల కల్పనకు నయా పైసా విడుదల చేయడం లేదు, క్రీడాకారులు అర కొర వసతుల మధ్య క్రీడల సాధన చేస్తున్నారు. దోమకొండ లోని మినీ స్టేడియం పూర్తిస్థాయిలో నిర్మించే విధంగా అధికారులు చొరవ తీసుకొని అసాంఘిక కార్యక్రమాలు అడ్డుకట్ట వేయాలని స్థానిక యువకులు క్రీడాకారులు కోరుతున్నారు. మినీ స్టేడియం కొరకు స్థలం కేటాయించిన విషయం తెలిసినప్పటికిని, స్టేడియం స్థలంలో ఎవరో గుర్తించిన వ్యక్తులు దున్నేసి చుట్టూ కంచవేసి ,పంటలు వేసి కబ్జాకు పాల్పడ్డారు. లక్షలాది రూపాయల విలువైన స్థలం కబ్జా గురికావడం అధికారులు, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానిక యువకులు ,గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయం సైతం కబ్జా గురైన స్థలం ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని యువకులు కోరుతున్నారు.

# సహజ వ్యవసాయం పైన రైతులకు శిక్షణ - క్షేత్ర పరిశోధన




నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మార్చ్ 31:జిల్లా కేంద్రంలో కలక్టరేట్ ప్రాంగణం లో భారత ప్రభుత్వం యొక్క సేంద్రియ మరియు సహజ వ్యవసాయ ప్రాంతీయ కేంద్రం నాగపూర్ వారు ఉద్యాన శాఖ, తెలంగాణ ప్రభుత్వం వారి సమన్వయంతో ఒక రోజు సేంద్రీయ మరియు సహజ వ్యవసాయం పైన రైతులకు శిక్షణ మరియు క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమ ముఖ్య అతిధిగా ఉద్యావ శాఖ మాజి సంచాలకులు వెంకటామి రెడ్డి పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా ప్రాంతీయ కేంద్రం శాస్త్రవేత్త ప్రవీణ్, సేంద్రియ మరియు సహజ వ్యవసాయం వల్ల కలిగే లాభాలు ఆ పద్ధతిలో సాగు చేసే రైతుల కోసం భారత ప్రభుత్వ పథకాల గురించి వివరించారు అలగే సేంద్రియ పద్ధతి లో సాగు చేసే పంట నమోదు మరియు ధ్రువికరణ విధానం గురించి వివరించి దానికి కావాల్సిన వివిధ పత్రాల గురించి చెప్పారు . తరువాత ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు చక్రపాణి మాట్లుడుతూ ఫార్మర్ ప్రొడ్యూసర్ , ఆర్గనైజషన్ మరియు ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ గురించి వాటి విశిష్టత మరియు దాని సాధక బాధకలు గురించి వివరించారు. అలాగే త్వరలో జిల్లా లోని ఆర్మూర్, బోధన్, నిజామాబాద్ నియోజకవర్గ రైతులతో 'నిజామాబాద్ జిల్లా ఫార్మర్ ప్రొడ్యూసర్ అర్గనైజేషన్' ఏర్పాటు చేసి రైతులకి మార్కెట్ డైరెక్ట్ లింకేజి విధానంలో పంట అమ్మేలాగా ఎఫ్.పీ.ఓ ద్వారా ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎఫ్.పీ.ఓ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లడుతూ నాగపూర్ నుండి జిల్లా కేంద్రం వరకు వచ్చి ఇక్కడి రైతులకు సేంద్రీయ వ్యవసాయం పైన శిక్షణ ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు చెప్పారు అలాగే వారితో సమన్వయం చేసుకున్న ఉద్యాన శాఖ మరియు శాఖ సీనియర్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఇదే విధంగా భవిష్యత్తు లో కూడా జిల్లా రైతులకు ఇంకా ఎన్నో శిక్షణ మరియు క్షేత్ర కార్యక్రమలు నిర్వహించి వారి అభివృద్ధికి తొడ్పడాలని ఉద్యాన శాఖ మరియు ఇతర అధికారులని కోరారు.చివరగా ముఖ్య అతిధి వెంకట్రామి రెడ్డి మాట్లడుతూ ఇంత మంచ శిక్షణ కార్యక్రమంకు నిజమాబాద్ జిల్లా వేదిక కావడం చాలా సంతోష కారమని అన్నారు అది విధంగా శిక్షణ తీసుకున్న రైతులు తప్పకుండా మెల్లిమెల్లిగా అయినా సేంద్రియ మరియు సహజ వ్యవసాయ పద్ధతిని అవలంభించుకోవాలని ఆకాంక్షించారు అలగే త్వరలో ఏర్పాటు అయ్యే నిజామాబాద్ జిల్లా ఫార్మర్ ప్రొడ్యుసర్ ఆర్గనైజేషన్ లో రైతులు వారంత వారిగా అసక్తి చూపించి సభ్యత్వం తీసుకొని అంచెలచెలుగా ఆ ఎఫ్.పీ.ఓ ని అభివృద్ధి చేసి నిజామాబాద్ జిల్లా రైతులను ఆరోగ్యంగా మరిదు అర్థికంగా అభివృద్ధి పరచాలని తెలిపారు. ఈ కార్యకమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి శ్రీనివాస్ ఉద్యాన శాఖ అధికారులు సాయిబాబా, నర్సయ్య, రోహిత్, వినాయక్ జిల్లా లోని వివిధ ఎఫ్.పీ.ఓ డైరక్టర్లు, జిల్లా రైతులు పాల్గొన్నారు.



Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

## భీమారంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ గల్ఫ్ కన్వీనర్ నరేష్ రెడ్డి



భీమారం తెలంగాణ పత్రిక మార్చి 31భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు, టిపిసిసి గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి తన జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక మండలకేంద్రంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని కాంగ్రెస్ నాయకులతో సహా, దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజానికి మరింత సేవ చేయడానికి కావలసిన శక్తి, యుక్తుల్ని ప్రసాదించాలని, రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ అంశం తెరపైకి వచ్చిన తరుణంలో మనప్రియతమ నాయకులు ఆది శ్రీనివాస్ కీ మంత్రివర్గంలో అవకాశం రావాలని మనస్ఫూర్తిగా వేడుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బక్కూరి నరేష్, చెక్కపెల్లి శంకర్, చెక్కపెల్లి సంజీవ్, బొమ్మెన ప్రశాంత్, ఉత్కం శంకర్, దూరిశెట్టి దయాకర్, ఇట్టేడి రాజిరెడ్డి, సూర మహేష్, రాజేశం, చారి, శంకర్, ఉమ్మడి రవి, హరీష్, నాంచారి ప్రశాంత్, ఈశ్వరయ్య తదితరులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

# ఉగాదికి సెలవులు ఇవ్వని, గురుకులాల సొసైటీ.. పండుగ పూట విసిటింగ్ కు విచ్చేసిన తల్లిదండ్రులు.. జనసంద్రమైన గురుకులాలు...

**- ఆర్ సి ఓ కు తల్లిదండ్రులు ఫోన్లు..**
**- ఎమ్మెల్సీ ఫోన్ చేసిన స్పందించని అధికారులు...**
**- పండుగ పూట, గురుకులాల తీరుపై, తల్లిదండ్రుల తీవ్ర మనోవేదనతో మండిపాటు..**







తెలంగాణ పత్రిక ప్రతినిధి, హుజురాబాద్/వీణవంక , మార్చి 31 తెలంగాణ రాష్ట్రంలో పేద, నిరుపేద, బలహీన వర్గాల కుటుంబాలకు చెందిన విద్యార్థులకు సంక్షేమ విద్య అభివృద్ధికై నిర్వహిస్తున్న గురుకులాల సొసైటీలో తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ పర్వదినాన , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూడు రోజులు వరసగా సెలవులు ప్రకటించిన, గురుకులాల సొసైటీలలో చదివే విద్యార్థులకు సెలవులు ఇవ్వలేదు. ఉగాది పండుగ ఒకరోజు ముందే గురుకులాల ప్రిన్సిపాల్ ఆర్ సి ఓ నుండి పిల్లలు ఎవ్వరికీ హాలిడేస్ ఇవ్వకూడదని,సరిక్యులర్ వచ్చిందని, విద్యార్థుల తల్లిదండ్రుల సంబంధిత వాట్సాప్ గ్రూపులలో హౌస్ మాస్టర్ తో పెట్టించడం జరిగింది. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ ను, ఆర్ సి ఓ లను ఫోన్ ద్వారా సంప్రదించగా.. పరీక్షల కారణంగా,మాకు పైనుండి సెలవులు ఇవ్వకూడదని ఆర్డర్స్ వచ్చాయని, మేము పై అధికారులకు తెలియజేస్తామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఎమ్మెల్సీ కి విషయం తెలుపగా, వెంటనే స్పందించి వారు ఫోన్ చేసిన కూడా గురుకులాల సొసైటీ అధికారుల స్పందన కరువైంది. హిందూ సంప్రదాయం ప్రకారం ఉగాది పర్వదినాన కుటుంబంలోని సభ్యులందరూ ఆచరించి, ఇంటిలో ఉన్న దేవతలను పూజ చేసుకుని, ఇంటిలోని ద్వారాలను మామిడి తోరణాలతో అలంకరించుకొని, షడ్రుచుల పచ్చడి తయారుచేసి, బచ్చాలను ఇష్టమైన దేవునికి నైవేద్యం సమర్పించి, కుటుంబ సభ్యులు స్వీకరిస్తారు. గ్రామ గ్రామాన ఇలవేల్పులైన పోచమ్మ, మైసమ్మ తల్లులకు గ్రామ సుభిక్షం కొరకు,యాట పిల్లలను సమర్పించడం జరుగుతుందని, సాయంత్రం సమయాన దేవాలయ ప్రాంగణంలో ఈ సంవత్సరం శ్రీ విశ్వా వసు సంవత్సర ఫలాలను వేద పండితుల ఆధ్వర్యంలో గ్రహగతులను, లాభనష్టాలతో కూడిన పూర్తి పంచాంగాన్ని శ్రవణం చేయడం జరుగుతుందని, కానీ, హిందువుల ఆచార, సంస్కృతి, సాంప్రదాయాలను అపహస్యం చేస్తూ.. ఏప్రిల్ 9 నుండి జరగాల్సిన ఎస్సే టు పరీక్షల సాకుతో, గురుకులాల సొసైటీలు ఉగాది పర్వదినాన విద్యార్థులకు సెలవులు ఇవ్వకపోవడంతో మానసిక వేదనకు లోనై, పండుగ పూట సంతోషం సంబరం లేకుండానే, టెన్షన్ టెన్షన్ తో పిల్లలను చూడాలని ఉద్దేశంతో వ్యవసాయ పనులన్నీ మానివేసి, వందల కిలోమీటర్ల నుండి పండుగ వేళ, కుటుంబ సమేతంగా గురుకుల పాఠశాలకు రావడం జరిగిందని, ఉదయం 10 గంటలకు వచ్చి, సాయంత్రం 4 వరకు మా పిల్లవాడితో గడపడం జరిగిందని,10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు నడుస్తున్నాయని, కనీసం 5,6 తరగతుల పిల్లలు తల్లులకొంగుచాటున తిరిగే పిల్లలను తల్లులు ఆవేదన వ్యక్తపరుస్తూ, గురుకులాల సొసైటీ అధికారులు మానవత్వాన్ని మరిచిపోయారంటూ, తల్లిదండ్రులు కన్నీంటి పర్యంతమయ్యారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హిందూ, ఆచార వ్యవహార, సంస్కృతి సంప్రదాయాలను అనుసరిస్తూ, ప్రతి పాఠశాలకు తల్లిదండ్రులతో కూడిన విద్య కమిటీని ఏర్పాటు చేసి, నెల వారిగా సమావేశాలు నిర్వహిస్తూ, విద్యార్థుల ఆరోగ్య, ప్రత్యేక అవసరాలపై, సెలవులపై, గురుకులాల సొసైటీ అధికారులకు, విద్యాశాఖకు ఉత్తర్వులు జారీ చేసి, తల్లిదండ్రుల ఆవేదనను అర్థం చేసుకొని, ప్రభుత్వ పాఠశాలలన్నీ ఒకే నియమ నిబంధనను అనుసరిస్తూ, పాఠశాలల నిర్వహణ ఉండాలని, విద్యార్థుల తల్లిదండ్రులు ఉగాది పండుగ పర్వదినాన తల్లిదండ్రులు వారి ఆవేదనను వ్యక్తపరిచారు.

## సీనియర్ పిఓ ను సన్మానించిన ఆర్జీ-1 జిఎం లలిత్ కుమార్



గోదావరిఖని:మార్చి 31( తెలంగాణ పత్రిక ప్రతినిధి రామగుండం ఏరియా 1 జియం కార్యలయం పర్సనల్ డిపార్ట్ మెంట్ నందు విధులు నిర్వహించి ఈ రోజు పదవి విరమణ పొందుతున్న శ్రీ బంగారు సారంగపాణి, సీనియర్ పిఒ గారిని రామగుండం ఏరియా -1 జియం కార్యలయం సమావేశ హాలు నందు వారికి ఆర్జీ. 1 జియం. డి.లలిత్ కుమార్ పూలమాలలు మరియు శాలువాలతో సన్మానించి వారికి జ్ఞాపికను అందజేసి వారు చేసిన పనులను కొనియాడారు. ఈ సందర్భముగా జియం మాట్లాడుతూ వారు క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారని, పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతి ఒక్కరూ పదవి విరమణ పొందుతారని, వారి శేష జీవితం సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో, ఉండాలని కోరారు. అనంతరం వివిధ డిపార్ట్ మెంట్ల అధికారులు కుటుంబ సభ్యులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జియం గోపాల్ సింగ్, ఏరియా ఇంజనీర్ డి.వి.రావు, సి.ఎం.ఓ.ఐ ప్రతినిధి క్రాంతి, ఎఐటియుసి ప్రతినిది రాజు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పిఒ హనుమంత రావు, శ్రవణ్, ఇతర అధికారులు కుమార స్వామి, ధన లక్ష్మి బాయి, సాయి ప్రసాద్, వీరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సాగిన షడ్రుచుల సమ్మేళన ఉగాది ఉత్సవాలు...

**- భక్తులకు, పచ్చడి, ప్రసాదాల పంపిణీ ..**
**- ఉదయం పోచమ్మ బోనాలు..**
**- మధ్యాహ్నం కుటుంబ సమేతంగా భోజనాలు..**
**- సాయంత్రం సాగిన పంచాంగ శ్రవణాలు...**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 31. తెలుగు సంవత్సరాది శ్రీ విశ్వా వసు నామ సంవత్సరం ఉగాది పర్వదిన వేడుకలు ఆదివారం వీణవంక మండల వ్యాప్తంగా కన్నుల పండుగగా జరిగాయి. హిందూ భక్తులు ఉదయపూర్వమే స్నానాన్ని ఆచరించి, మామిడి తోరణాలతో ద్వారలను అలంకరించుకుని, నూతన దుస్తులు ధరించి, ఇంట్లో ప్రత్యేక పూజలు ఆచరించి, రుచుల పచ్చని తయారుచేసి, ఇష్ట దైవానికి షడ్రుచుల పచ్చడి, బచ్చాలను సమర్పించి, టెంకాయ కొట్టి, ప్రసాదాలను కుటుంబ సభ్యులు అనంతరం స్వీకరించారు. కొందరు భక్తులు సమీపాన ఉన్న శివాలయం సందర్శించి, పూజలు జరిపి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. వీణవంక శివాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హిందూ భక్తులకు షడ్రుచుల పచ్చడి, బచ్చాలను నైవేద్యంగా ఆలయ చైర్మన్ రామిడి శ్రీధర్, అల్లంకి రవి అందజేశారు. అలాగే గ్రామ గ్రామాన గ్రామదేవతలైన పోచమ్మలకు, బోనాలు, యాట పిల్లలను సమర్పించి, గ్రామసుబిక్షం కొరకు మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం సమయాన శ్రీ విశ్వాస సంవత్సర పంచాంగ ఫలాలను బ్రాహ్మణులు పంచాంగ శ్రవణం చేయగా, హిందూ భక్తులు తమ ఆదాయ, వ్యయాలను, సంవత్సరాది ఫలితాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మామిడాల పల్లి నుండి వీణవంక శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు హిందూఏక్త యాత్ర ను బైకులపై ఘనంగా నిర్వహించారు. ఉగాది పర్వదినాన సాయంత్రం వీణవంక శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వేద పండితులు బ్రహ్మశ్రీ గూడ జగదీశ్వర్ శర్మ ఆధ్వర్యంలో స్వస్తిశ్రీ విశ్వా వసు నామ సంవత్సర పంచాంగ శ్రవణాన్ని ఘనంగా జరిపారు. వారు పంచాంగ శ్రవణాన్ని వివరిస్తూ.. 12 రాశులకు సంబంధించిన గ్రహగతులను, దేశ, రాష్ట్ర రాజకీయ, ఆర్థిక భవిష్యత్తును వివరిస్తూ, దేశానికి వెన్నుముక అయినా వ్యవసాయదారులకు అనువైన వర్షపాతాన్ని, పంటలను, లాభాలను, నష్టాలను,కందయ పలాలను పలాలను, మీనా రాశిలో షష్ట గ్రహల కలయిక వల్ల రాబోవు విపత్తులు, ఆటంకాలను, లాభాలను, నష్టాలను వివరించారు. గ్రహ దోషాలకు నివారణ పూజలను వివరించారు. గ్రహ దోషాలు ఉన్నవారు గ్రామ దేవతలకు, ఇష్టమైన దేవతలకు ప్రత్యేక పూజలు జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు సతీష్ కుమార్ శర్మ, వ్యాపారస్తులు, హిందూ బంధువులు, గ్రామ ప్రజలు సంతోషంగా పంచాంగ శ్రవణాన్ని విని, ఉగాది పర్వదినాన వేద బ్రాహ్మణుల ఆశీర్వాదాన్ని పొందారు.





## సాతారం లో ఘనంగా శ్రీ విరభద్రేశ్వరా స్వామి జాతర మహొత్సవం



మల్లాపూర్ మార్చి 31 2025 (తెలంగాణ పత్రిక)జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం సాతారం గ్రామంలో ఘనంగా శ్రీ విరభద్రేశ్వరా స్వామి జాతర మహొత్సవం నిర్వహించారు. గ్రామంలోని బోడగుట్ట పై వెలిసిన శ్రీ విరభద్రేశ్వరా స్వామి వారి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా పురోహితులు శ్రీ ధూపం శివకుమర్ శర్మ ఆధ్వర్యంలో , హొమం, అభిషేకం,బోనాలు,బలి, నిర్వహించి అనంతరం అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ గ్రామ సర్పంచ్ బొడ్డు సుమలత రాజేష్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీ గున్నల శ్రీనివాస్, వార్డు సభ్యులు ,గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షా కార్యదర్శి లు లక్ష్మీ శ్రీనివాస్,బెతి జగన్, బదే రాజశేఖర్, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు

# నూతన నర్సింగ్ కళాశాల భవనాన్ని ప్రారంభించిన సింగరేణి చైర్మన్ -మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం ఐఆర్ఎస్








**- 3.46 కోట్ల వ్యయంతో సింగరేణి నర్సింగ్ కళాశాల బిల్డింగ్ ప్రారంభం.**
**- త్వరలో ఎంఆర్ఐ స్కాన్ ప్రారంభం.**

గోదావరిఖని:మార్చి 31( తెలంగాణ పత్రిక ప్రతినిధి)సింగరేణి మెయిన్ హాస్పిటల్ నందు నూతనముగా నిర్మించిన సింగరేణి నర్సింగ్ కళాశాల భవనాన్ని ఈ రోజు తేదీ 31.03.2025, సోమవారమున సింగరేణి చైర్మన్ %ఁ% మేనేజింగ్ డైరక్టర్ శ్రీ ఎన్. బలరామ్, ఐఆర్ఎస్ పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. సిఎంఓ. పి.సుజాత గారి అధ్యక్షతన జరిగిన ఈ ప్రారంబొత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా చైర్మన్ %ఁ% మేనేజింగ్ డైరక్టర్ శ్రీ ఎన్. బలరామ్, ఐఆర్ఎస్ విశిష్ట అతిధులుగా డైరక్టర్(ఈ%ఁ%ఎం) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్(పి%ఁ%పి) %ఁ% కే.వెంకటేశ్వర్లు, డైరక్టర్(ఆపరేషన్స్) శ్రీ ఎల్.వి.సూర్యనారాయణ, గుర్తింపు సంఘం(ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్ మరియు కార్పొరేట్ సిఎంఓఏఐ ప్రెసిడెంట్ సిహెచ్.వెంకటా చారి హాజరై ఈ సందర్భంగా డైరక్టర్ సింగరేణి చైర్మన్ %ఁ% మేనేజింగ్ డైరక్టర్ శ్రీ ఎన్. బలరామ్, ఐఆర్ఎస్ గారు మాట్లాడుతూ సింగరేణి మెయిన్ హాస్పిటల్ నందు నూతనముగా 3.46 కోట్ల వ్యయం తో అత్యదునికముగా నిర్మించిన సింగరేణి నర్సింగ్ కళాశాల బిల్డింగ్ ను ప్రారంభించుకోవటం చాలా సంతోషకరం అని తెలిపారు. వైద్య రంగం లో నర్సుల పాత్ర చాలా గొప్ప అని పేషెంట్ హాస్పిటల్ లో అడ్మిట్ అయిన దగ్గర నుండి డిశ్చార్జ్ అయ్యే వరకు ఎంతో అంకిత భావముతో సేవ చేస్తారని అలాంటి అలాంటి కోర్సును సింగరేణి నర్సింగ్ కళాశాల నందు విజయవంతముగా 1960 సంవత్సరము నుండి నిర్వహింకూకుంటున్నామని మన నర్సింగ్ కళాశాల లో విధ్య పూర్తి చేసుకున్న నర్సింగ్ విద్యార్థులు మొత్తం 825 మందిలో 500 మంది సింగరేణి సంస్థలో, 200 మంది విద్యార్థులు ప్రభుత్వ ఆసుపత్రులలో, 153 మంది విదేశాలలో,ప్రైవేటు ఆసుపత్రులలో ఉద్యోగం పొందారని, 54 మంది ప్రస్తుతం కళాశాలలో చదువుతున్నారని, 21 మంది పరీక్షలు వ్రాసి ఫలితాల గురించి ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న జిఎన్ఎం నర్సింగ్ కోర్సు తో పాటు బిఎస్సి నర్సింగ్ కోర్సు ను కూడా ప్రవేశపెట్టడానికి ప్రయత్నం చేస్తామని, సింగరేణి ఉద్యోగుల పిల్లలతో పాటు ఇతర ఏరియాల పిల్లలకు కూడా నాణ్యమైన నర్సింగ్ విద్యను అందించటమే లక్ష్యం అని తెలిపారు.సింగరేణి సంస్థ కార్మికుల, ఉద్యోగుల సంక్షేమం విషయములో ముందు వరుసలో ఉంటుంది అని కార్మికులకు మెరుగైన వైద్యం అందించేందుకు మన సింగరేణి ప్రధాన ఆసుపత్రి సహా అన్ని ఏరియా ఆసుపత్రులను ఆధునికరించుకున్నామని, అదే విధముగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులవలే సింగరేణి సంస్థలో పనిచేసే డాక్టర్లు, నర్సులు మరియు ఉద్యోగులు మరింత ధ్రుడనిశ్చయం తో పని చేయాలని తద్వారా రోగులకు బయట ఆసుపత్రులకు రిఫర్ చేయకుండా మనదగ్గరనే రోగ నిర్ధారణ చేసి మెరుగైన వైద్యం అండిచగలమని తెలిపారు. త్వరలో మెయిన్ హాస్పిటల్ నందు సిటి మరియు ఎంఆర్ఐ స్కాన్ ను ప్రారంభించుకోబోతున్నామని, మన ఆసుపత్రులలోనే కీళ్ల మార్పిడి ఆపరేషన్లను కూడా విజయవంతముగా నిర్వహించుకున్నామని తెలిపారు. సింగరేణి లో మెయిన్ హాస్పిటల్ ఒక కీర్తి కిరీటం అని, ఆ కీర్తిని ఇనుమడింపజేసేందుకు సింగరేణి మెయిన్ హాస్పిటల్ నందు సేవలను మెరుగు పర్చడానికి సింగరేణి సంస్థ ముందు ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ %ఁ% మేనేజింగ్ డైరక్టర్ ఎన్. బలరామ్, ఐఆర్ఎస్, డైరక్టర్(ఈ%ఁ%ఎం) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్(పి%ఁ%పి) %ఁ% కే.వెంకటేశ్వర్లు, డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, గుర్తింపు సంఘం(ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్ మరియు కార్పొరేట్ సిఎంఓఏఐ ప్రెసిడెంట్ సిహెచ్.వెంకటా చారి డైరక్టర్ (పి%ఁ%పి) %ఁ% పా శ్రీ కే. వెంకటేశ్వర్లు, సిఎంఓ శ్రీమతి పి.సుజాత, జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్%ఁ%పిఎం శ్రీమతి కవితా నాయుడు, జిఎం(సివిల్) టి.సూర్యనారాయణ, జిఎం(సెంట్రల్ వర్క్ షాప్) ఎన్.దామోదర రావు, జిఎం(సేఫ్టీ) సిహెచ్.శ్రీనివాస్, జిఎం(సెక్యూరిటీ) సిహెచ్.లక్ష్మీనారాయణ, ఏసిఎంఓ శ్రీమతి ఎం.ఉష, ఏజిఎం(ఈ%ఁ%ఎం) మెయిన్ వర్క్ షాప్ పి.రాజీవ్ కుమార్, డివై.సిఎంఓ శ్రీమతి జి.సునీల, డిజిఎం(సివిల్) పి.రాజశేఖర్, డాక్టర్ మాలతి, నర్సింగ్ సూపరింటెండ్ మేట్రన్ మిస్ శాలి, నర్సింగ్ కాలేజీ సిబ్బంది రేణుక, ఇతర అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు, నర్సింగ్ కళాశాల సిబ్బంది, విధ్యార్థులు, పూర్వ విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన రంజాన్ వేడుకలు...

**- మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం..**





తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 31. వీణవంక మండల వ్యాప్తంగా వీణవంక , చల్లూరు గ్రామాలలో సోమవారం రంజాన్ వేడుకలు ముస్లిం సోదరులు, కుటుంబ సమేతంగా ఘనంగా జరుపుకున్నారు. రంజాన్ మాసంలో నెల రోజులపాటు భక్తిశ్రద్ధలతో, నియమనిష్టలతో, కఠిన దీక్షతో, అల్లాను స్మరిస్తూ.. ఆదివారం సాయంత్రం నెలవంక దర్శనంతో సోమవారం రంజాన్ పండుగను కన్నుల పండుగ జరుపుకున్నారు. ముస్లిం సోదరులు మాట్లాడుతూ... మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసమని, కులమాతలకతీతంగా రంజాన్ పండుగ జరుగుతుందని, నిరుపేదలకు, పేదలకు ఈ మాసంలో సహాయ సహకారాలు అందించడం, ఆర్థికంగా గాని, వస్తు రూపంలో గానీ సహాయాన్ని అందించ1డం జరుగుతుందని, రంజాన్ మాసంలో అందరూ సమానమేనని, ప్రతి ముస్లిం సోదరుడు రంజాన్ మాసంలో కఠినమైన నియమ నిష్ఠలతో, దానధర్మాలు చేస్తారో, అల్లా వారిని కుటుంబ సభ్యులను ఆశీర్వదిస్తాడని, అల్లా ఆశీర్వాదంతో వారి కుటుంబం ఎల్లప్పుడూ, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, ధన,కనక, వస్తు, వాహన, భోగభాగ్యాలతో వర్ధిల్లుతారని అన్నారు. ముస్లిం సోదరులకు హిందూ సోదరులు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గాల వద్ద మత గురువుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు ఆచరించి, ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని , రంజాన్ పండుగ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# కన్నుల పండుగగా సాగిన షడ్రుచుల సమ్మేళన ఉగాది ఉత్సవాలు...

**- భక్తులకు, పచ్చడి, ప్రసాదాల పంపిణీ**
**- సాయంత్రం సాగిన పంచాంగ శ్రవణాలు...**



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 31 తెలుగు సంవత్సరాది శ్రీ విశ్వా వసు నామ సంవత్సరం ఉగాది పర్వదిన వేడుకలు ఆదివారం కరీంనగర్ లోని కట్ట రాంపూర్ ఆంజనేయ స్వామి దేవాలయంలో కన్నుల పండుగగా జరిగాయి. ఆలయ%శీ% లో ఈ ఓ వెంకటాచారి ఆధ్వర్యంలో సాయంత్రం సమయాన శ్రీ విశ్వాస సంవత్సర పంచాంగ ఫలాలను బ్రాహ్మణులు రవి శర్మ సుగుణాకరాచార్యులు పంచాంగ శ్రవణం చేయగా, హిందూ భక్తులు తమ ఆదాయ, వ్యయాలను, సంవత్సరాది ఫలితాలను తెలుసుకున్నారు. 12 రాశులకు సంబంధించిన గ్రహగతులను, దేశ, రాష్ట్ర రాజకీయ, ఆర్థిక భవిష్యత్తును వివరిస్తూ, దేశానికి వెన్నుముక అయినా వ్యవసాయదారులకు అనువైన వర్షపాతాన్ని, పంటలను, లాభాలను, నష్టాలను,కందయ పలాలను పలాలను, మీనా రాశిలో షష్ట గ్రహల కలయిక వల్ల రాబోవు విపత్తులు, ఆటంకాలను, లాభాలను, నష్టాలను వివరించారు. గ్రహ దోషాలకు నివారణ పూజలను వివరించారు. గ్రహ దోషాలు ఉన్నవారు గ్రామ దేవతలకు, ఇష్టమైన దేవతలకు ప్రత్యేక పూజలు జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు రవి శర్మ వ్యాపారస్తులు, హిందూ బంధువులు, భక్తులు సంతోషంగా పంచాంగ శ్రవణాన్ని విని, ఉగాది పర్వదినాన వేద బ్రాహ్మణుల ఆశీర్వాదాన్ని పొందారు.

# చలివేంద్రం ప్రారంభించిన బిజెపి రవికుమార్ యాదవ్




శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక మార్చి 30,పాదచారుల వేసవి దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు స్ఫూర్తిదాయక%శీ%.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ఈరోజు లింగంపల్లి డివిజన్, గోపీనగర్ అభిరుచి హోటల్ వద్ద గుణశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాదచారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడంస్ఫూర్తిదాయకం, ఈ వేసవి కాలంలో ఎండ తీవ్రత వల్ల పాదచారులు, వాహన దారులు తాగడానికి సరైన మంచినీరు అందుబాటులో లేక చాలా మంది అనేక ఇబ్బందులు పడుతుంటారు, చలివేంద్రం ఏర్పాటు చిన్న సేవా కార్యక్రమమే కావచ్చు మనం చేసే చిన్న చిన్న సహాయాలు సమాజం మీద పెద్ద ప్రభావం ఉంటుందని , మరి కొంతమంది స్ఫూర్తి పొందే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సురేష్ ,రజినీ కాంతి, బాలకృష్ణ, నవీన్ , శ్యామ్, రవి,కుట్టి, నరేష్, క్రాంతి , నాగేందర్,ఆనంద్, శివకుమార్, మురళి, శరవన్,కృష్ణ, బాల్ రెడ్డి, మునిరాజ్,రఘు మొదలగువారు పాల్గొన్నారు.

# భక్తులకు కనీస వసతులు కరువు

**- ఆలయ అధికారులను ప్రశ్నించిన పట్టణ బిఆర్ఎస్ కౌన్సిలర్స్లి**



కార్యక్రమంలో రామతీర్థపు రాజు, నిమ్మ శెట్టి విజయ్, గోలి మహేష్, మారం కుమార్, చందు, ముద్ర కొల్లా వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ,మార్చి,31, తెలంగాణ పత్రిక.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి టెంపుల్ లో భక్తులకు కనీస వసతులు కరువు ఆలయ అధికారులను ప్రశ్నించిన పట్టణ కౌన్సిలర్స్. ఏవో బ్రహ్మన్న శ్రీనివాస్ కు భక్తులకు కనీస వసతులు కల్పించాలని వినతి పత్రం అందించిన పట్టణ శాఖ బిఆర్ఎస్ కౌన్సిలర్స్. మాట్లాడుతూ విఐపి భక్తులకు పెద్దపీట వేస్తూ సామాన్య భక్తులకు క్యూలైన్లో గంటల తరబడి వేచి ఉండడం వారికి కనీస వసతులు టాయిలెట్స్,వాటర్, వేసవికాలం సందర్భంగా చలువ పందిళ్లు గాని మరియు బాత్రూమ్స్ గాని సౌకర్యం లేనందున తక్షణమే స్పందించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ పక్షాన ఏవో బ్రహ్మన్న శ్రీనివాస్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ

# కరీంనగరంలోని సర్వేనెంబర్ 100 లో జరిగిన అక్రమలపై విచారణ జరిపించాలి...




కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 31: కరీంనగర్ నగరంలోని శ్రీపురం కాలనీ మెయిన్ రోడ్డు ను ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 100 లో భూ అక్రమనలు జరిగాయని గత రెండు రోజులుగా టెంట్లు వేసుకుని నిరసన తెలుపుతున్న పట్టించుకునే నాథుడు లేకపోవడం పట్ల సిపిఐ నగర సమితి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. 70 సంవత్సరాలకు పైగా గడప పర్వతాలు పేరిట ఉన్నటువంటి 61 గుంటల స్థలాన్ని రేనే హాస్పిటల్ డాక్టర్ బంగారు స్వామికబ్జా చేయడం విచారకరమన్నారు.సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజులు బాధితుల శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లిరాజు మాట్లాడుతూ కోట్ల రూపాయల విలువ చేసేనటువంటి భూమిని అప్పనంగా లాక్కోవాలని డాక్టర్ బంగారు స్వామి, కొందరు అధికార పార్టీకి చెందిన ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న రాజకీయ నాయకుల అండతో కబ్జా చేయాలని చూడడం సిగ్గుచేటు అన్నారు. 1954లో గడప పర్వతాలు పేరిట ఉన్నటువంటి ఈ భూమి 1995 సంవత్సరంలో రెవెన్యూ మోటివేషన్ పర్వతాలు ఏకైక కూతురు లింగంపల్లి పోచమ్మ పేరుమీద అయిందని 2021 సంవత్సరంలో పోచమ్మ చనిపోగా దీనిపై కబ్జాదారుల కన్ను పడిందని లింగంపల్లి పోచమ్మ పేరు మీద ఉన్నటువంటి స్థలాన్ని బెజ్జంకి కొండయ్య అనే వ్యక్తి చేత కొందరు తప్పుడు డాక్యుమెంట్ సృష్టించి కబ్జా చేయాలని చూస్తున్నారని ఇది చాలా దుర్మార్గమైన చర్య అని వారు విమర్శించారు.కోర్టు నుండి 1993లో భూమితో ఎలాంటి సంబంధం లేని బెజ్జంకి కొండయ్య 847 గజాలకు డిగ్రీ తీసుకువచ్చి మళ్లీ దానిని బంగారు స్వామి కుటుంబ సభ్యులకు నలుగురికి ఒక్కొక్కరి పేరు మీద 847 గజాలుగా మొత్తం 3288 గజాలు తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి ఆక్రమించినారని దీనిపై వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి ఈ సర్వే నంబర్ లో ఉన్న మొత్తం భూమిని కొలతలు వేసి అసలైన పట్టాదారులకు భూమిని ఇవ్వాలని కబ్జాలు చేస్తున్న వారు ఎంతటి వారైనా వారిని కఠినంగా శిక్షించాలని, అధికార పార్టీ నాయకులపై వారి అధిష్టానానికి ఫిర్యాదులు చేస్తామని కసిరెడ్డి సురేందర్ రెడ్డి,పైడిపల్లి రాజులు హెచ్చరించారు.

# శ్రీ విశ్వవసు నామ సంవత్సరం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి..





**- గోపన్ పల్లి గ్రామం లోని శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో నిర్వహించిన ఉగాది ఉత్సవాలలో పాల్గొన్న పలువురు ప్రముఖులు..**
**- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు,గోపన్ పల్లి గ్రామ వాసులు..**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, మార్చ్ 31, (తెలంగాణ పత్రిక)శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి గ్రామం లో గల శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో శ్రీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా నిర్వహించిన ఉగాది ఉత్సవాలలో పీఏసీ చైర్మన్,శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,రవికుమార్ యాదవ్ గార్ల తో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, ఆధ్వర్యంలో జరిగిన ఉగాది ఉత్సవాలలో భక్తులు, నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని, భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి, మాట్లాడుతూ శ్రీ విశ్వవసు నామ సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు, మీ బిడ్డగా ఇప్పటికి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గొప్పగా ఆశీర్వదించారు రాబోవు రోజుల్లో కూడా ఇలానే మీ అందరి ఆశీర్వాదం అందించాలని కోరుకుంటున్నానన్నారు,అనంతరం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి రవికుమార్ యాదవ్, మాట్లాడుతూ. ప్రకృతి తనను తను మార్చుకుంటూ, జీవితంలో మనకు ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ నూతన ఉ త్తేజంతో మనం ముందుకు సాగాలని సూచించేదే ఉగాది పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు,పలువురు ప్రముఖులు, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు, బీజేపీ శ్రేణులు, భక్తులు,గోపనపల్లి గ్రామం వాసులు, మహిళలు,పిల్లలు, స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

# స్వయంభు గుండు మల్లన్న స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్పు అడ్లూరి లక్ష్మణ్ కుమార్



గొల్లపల్లి మార్చి 31(తెలంగాణా పత్రిక)గొల్లపల్లి మండలం తిర్మలాపుర్ గ్రామంలోనీ శ్రీ స్వయంభూ గుండు మల్లన్న స్వామి వారి దేవాలయాన్నీ సందర్శించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు విప్ లక్ష్మణ్ కుమార్ కు శాలువాతో సన్మానించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారుఅనంతరం తిర్మలాపూర్ పిఏసి రైతు పరస్పర సహాయ సహకార సంఘ నూతన భవనాన్ని మండల నాయకులతో కలిసి ప్రారంభించారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్,కాశ గంగాధర్, మాజీ సర్పంచ్ ఎరవేణి రమేష్, జెల్లా అనిల్, హరికిరణ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దేవాపూర్ ముస్లిం యువత నల్ల బ్యాడ్జీలతో నిరసనగా



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సి-మార్చి 31:- బోథ్,తలమడుగు మండలంలోని దేవాపూర్ గ్రామంలో ముస్లిం యువత మరియు పెద్దలు అందరు కలిసి వక్ బోర్డ్ బిల్ కినిరసనగా రాజ్యాంగ విరుద్ధంగా జరుగుతున్నటువంటి బిల్ కాబట్టి అందరు కలిసి రంజాన్ పండగ సందర్భంగా యువకులు పెద్దలు ఈ నల్ల చట్టానికి వ్యతిరేకంగా అందరు కలిసి చేతికి నల్ల బ్యాడ్జ్ తో నిరసన తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాపూర్ మత పెద్దలు మౌలానా యువత పాల్గొనడం జరిగింది.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు









నిర్మల్ జిల్లా (ప్రతినిధి)-తెలంగాణ పత్రిక-మార్చి 31:- భక్తి శ్రద్ధలతో కఠినమైన ఉపవాస దీక్షలు ముగించుకుని ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అయిన రంజాన్ పండుగను ( ఈద్-ఉల్-ఫితర్ ) జరుపుకున్న ముస్లిం సోదర సోదరీమణులందరికీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పర్వదినం సందర్భంగా సోమవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులను అలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ పర్వదినం అన్నారు. అల్లా చల్లని దీవెనలు అందరికీ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీమ్ రెడ్డి ,ఎర్రవోతూ రాజేందర్ ,కొట్టే శేఖర్,నల్లూరి పోశెట్టి ,అయ్యన్నగారి పోశెట్టి ,గంగోని బురాజ్,కొండ శ్రీనివాస్ ,నరేందర్,చిరంజీవి ,శమకూర రాము ,సతీష్ రావు ,మార నరసింహా రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లుపై నల్ల రిబ్బన్ ధరించి నిరసన

రెబ్బెన తెలంగాణ పత్రిక మార్చి 31: ఈద్ నమాజ్ అనంతరం రెబ్బెనలోని ఈద్గాలో పెద్ద ఎత్తున వక్ఫ్ సవరణ బిల్లు 2024కు వ్యతిరేకంగా సోమవారం రోజున నిరసన తెలిపారు. ప్రజలు కుడి చేతికి నల్ల రిబ్బన్ కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈద్ ప్రార్థనల తర్వాత, స్థానిక మత పెద్దలు మరియు కమ్యూనిటీ నాయకులు ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. వారు ఈ బిల్లు ముస్లిం మతపరమైన ఆస్తులపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని, మసీదులు, ఈద్గా, మదరసాలు, దర్గా, సమాధులు, ఇతర మతపరమైన, సామాజిక సేవా సంస్థల హక్కులను హరించేలా ఉందని తెలిపారు.దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్న నేపథ్యంలో, అఖిల భారత ముస్లిం వ్యక్తిగత చట్ట మండలి ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ బోర్డు ఈ బిల్లును తీవ్రంగా



వ్యతిరేకిస్తోందని అన్నారు. ఈ నిరసనను పూర్తిగా శాంతియుతంగా కమ్యూనిటీ పెద్దలు, నాయకులు క్రమశిక్షణను పాటిస్తూ నిరసనను కొనసాగించారు.

# కాలం గడుస్తున్న పూర్తికాని మాదాపూర్ వంతెన

నిర్మల్ జిల్లా ( ఆర్ సి )మార్చి 31 ( తెలంగాణ పత్రిక ) సోన్ మండల కేంద్రంలోని మాదాపూర్ గ్రామం సమీపంలో ఉన్నటువంటి వాగు పైన నిర్మించిన వంతెన నేటికీ రోడ్డు పనులతో సహా పూర్తి కాలేదు రాబోయే వర్షాకాలంలో ప్రయాణించే లెఫ్ట్ పోచంపాడు, గాంధీనగర్, పాక్ పట్ల , మాదాపూర్ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి ఇప్పటికీ అక్కడ పాతవి రెండు వంతెనలు ఉన్న వాగు ఉద్రిక్తత తరచుగా పెరగడంతో మరో భారీ వంతెన పనులు చేపట్టి సంవత్సరాలు గడిచిన నేటికి పనులు మిగిలే ఉన్నాయి, ప్రజలు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు. కావున అధికారులు ఆ యొక్క వంతెనను పరిశీలించి పనులు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రభుత్వము నుండి నిధుల నిర్లక్ష్యమా? కాంట్రాక్టర్ల



నిర్లక్ష్యమ?తెలుసుకొని ఇకనైనా ప్రభుత్వం వెంటనే పనులు ప్రారంభి పంతులను పూర్తి చేసి ఇవ్వాలని స్థానికులు కోరుకుంటున్నాను

# వక్ఫ్ బోర్డ్ బిల్లును వ్యతిరేకిస్తూ నల్ల కుర్తాలో ఈద్గాహ్ కి చేరిన ముస్లిం యువకులు...







**- స్వాతంత్ర్య భారత దేశంలో అందరూ సామానులే మతాలు వేరైనా మనమంతా ఒక్కటే..**

తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సి –మార్చి 31:–కేంద్ర ప్రభుత్వం మోడీ 3.0 లో భాగంగా ఆగస్టు 8,2024 న పార్లమెంటులో ముస్లింలకు వ్యతిరేకంగా వక్ఫ్ సవరణ బిల్లును ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ ఈరోజు బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు మజర్ నల్ల కుర్త ధరించి తన కుటుంబ సభ్యులకు నల్ల బ్యాచిలు కట్టి రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాహ్ కి చేరారు. ఈ సందర్భంగా మజర్ మాట్లాడుతూ వక్ఫ్ ఆస్తులపై మోడీ కావాలని కుట్ర చేస్తున్నారని అనేక పార్టీలు వ్యతిరేకిస్తున్న పట్టించుకోకుండా ముస్లిం వారిని భంగం కలిగించేలా బిల్లును ప్రవేశ పెట్టడం దుర్మార్గపు చర్య అని ముసల్మాన్ చట్టం 1923 మరియు వక్ఫ్ చట్టం 1995 ను సవరించాలని చూస్తున్న మోడీ 3.0 ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ బిల్లుతో మత కల్లోలాలు సృష్టించబడతాయని దేశం, రాష్ట్రాల్లో అనవసరమైన అల్లర్లు జరుగుతాయని స్వాతంత్ర్య భారత దేశంలో అందరూ సామానులే అని కాబట్టి బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సిరిచల్మా శివాలయం అభివృద్ధి కోసం 5 కోట్లను కేటాయించిన బోథ్ ఎమ్మెల్యే

తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సి– మార్చి 31:– బోథ్,ఇచ్చోడ మండలంలోని కాకతీయుల కాలం నాటి కొన్ని వేల సంవత్సరాల పురాతన స్వయంభూగా వెలిసిన శివాలయం సిరిచెల్మ మల్లిఖార్జున స్వామి ఆలయన్నీ దేవాదాయ శాఖ అధికారులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అభివృద్ధి కోసం 5 కోట్ల రూపాయలతో భక్తుల సౌకర్యార్థం ప్రణాళిక ఏవిందగా చేయాల అనేది స్థానిక ప్రజలతోపాటు అధికారులతో చర్చించారు. అనంతరం గ్రామ అభివృద్ధి కమిటీ ద్వారా ఏర్పాటు చేసిన మినీ ఫంగ్షన్ హాల్ ను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. రాబోయే రోజుల్లో సిరిచెల్మ గ్రామానికి ఇచ్చోడ నుండి సిరిచెల్మ వరకు 40 కోట్లతో డబుల్ రోడ్డు పనులు కూడా చేపడతామని అన్నారు. దీనితో పాటు సిరిచెల్మ నుండి పెంబి రోడ్డు కూడా నిర్మించే విధంగా ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. సిరిచెల్మ గ్రామానికి భక్తి ఆధ్యాత్మికనికి నిలయం గా మరుస్తానీ అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు గ్రామస్తులు,ఆలయాల కమిటీ సభ్యులు అభిమానులు తదితరులు ఉన్నారు.



# నిర్మల్, భైంసా పట్టణాల్లో ఈద్గాల వద్ద బందోబస్తు ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల

**- సహకరించిన జిల్లా ప్రజలకి ధన్యవాదాలు- ఎస్పీ**

నిర్మల్ జిల్లా (ప్రతినిధి)–తెలంగాణ పత్రిక–మార్చి 31:– నిర్మల్ జిల్లాలో అన్ని ఈద్గాల వద్ద పోలీసుల బందోబస్తు లతో పాటు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సహకరించిన ప్రజలకి ధన్యవాదాలు తెలిపారు. మరోవైపు ముస్లీమ్ సోదరులు సైతం ప్రశాంతంగా పవిత్ర ప్రార్థనలు ముగించుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంజాన్ పర్వదినాన నిర్మల్ పట్టణ మరియు భైంసా పట్టణ ఈద్గాలను నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ ఉదయం నుండి ప్రార్థనలు అయ్యేవరకు అక్కడే ఉండి, ప్రార్థనలు అయ్యాక ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సమీక్షించారు. ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఈ బందోబస్తుల వల్ల ఎవరికీ ఇబ్బంది కలగకుండా సహకరించిన ప్రజలకి మరియు ప్రశాంతంగా ముగించిన జిల్లా పోలీస్ అధికారులకు మరియు పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రశంసించారు.



# ఘనంగా రంజాన్ పండగ వేడుకలు..





**- ముస్లింలకు అతి పెద్ద పండుగ ఈదుల్ ఫితర్**

**- పండగకు ముస్తాబైన మసీదులు,ఈద్గాలు**

తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సి– మార్చి 31:అల్లాహు అక్బర్.. అల్లాహు అక్బర్..’ అంటూ నెల రోజులుగా ఉపవాస దీక్షలు ఆచరించిన ముస్లింలు సోమవారం అత్యంత పవిత్రంగా, భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగను జరుపుకోనున్నారు. ఈదుల్ ఫితర్ సందర్భంగా పరస్పరం ‘ఈద్ ముబారక్’ అంటూ శుభాకాంక్షలు తెలుపుకుంటారు. షవ్వాల్ చాంద్(నెలవంక) ఆదివారం రాత్రి చూడగానే ఈదుల్ ఫితర్(రంజాన్) పండుగ ఏర్పాట్లలో ముస్లింలు నిమగ్నమయ్యారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లింల సందడితో పండుగ శోభ సంతరించుకుంది. ఆదిలాబాద్ జిల్లాలోని ఈద్గాలన్నింటినీ ముస్తాబు చేశారు.

## నెల రోజుల కఠిన ఉపవాస దీక్ష..

30 రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించిన ముస్లింలు రంజాన్ పండుగను ఉత్సాహంగా జరుపుకుంటారు. తప్పనిసరిగా తెల్లవారుజామున ‘ఫజర్’ నమాజ్ ఆచరించి ఈదుల్ ఫితర్ నమాజ్ చదవాల్సి ఉంటుంది. నమాజ్‌కు వెళ్లే ముందు పవిత్రంగా(గుసూల్) తల స్నానం చేసి కొత్త దుస్తులు ధరించి, అత్తరు పూసుకుంటారు. తప్పని సరిగా సేమియా(ఏదైనా తీపి పదార్థం) తిని వజూ చేసుకుని నమాజ్ కోసం ఈద్గాలకు వెళ్తారు.

## విధిగా ఫిత్రా దానం..

ఫిత్రాల పేరుతో ఈ పండుగను ‘ఈదుల్ ఫితర్’గా పిలుస్తుంటారు. ఆర్థికంగా ఉన్నవారు ఫిత్రా (దానం) తప్పనిసరిగా చెల్లించి ఈదుల్ ఫితర్ నమాజ్ చదవాలి. పండుగ రోజు పుట్టిన బిడ్డకు కూడా ఫిత్రా దానం ఇవ్వాల్సి ఉంటుంది. బహిరంగ మార్కెట్‌లో రెండున్నర కిలోల గోధుమల ధర ఎంత ఉంటుందో అంత ఫిత్రా చెల్లించాలి. ప్రస్తుతం ఒక్కొక్కరికి రూ.80చొప్పున ప్రతి ఒక్కరు ఫిత్రా చెల్లించాలని ముస్లిం మతపెద్దలు నిర్ణయించారు. అయితే అంతకంటే ఎక్కువ కూడా ఇవ్వవచ్చు. ఫిత్రా దానంతో పేదలు కూడా సంతోషంగా పండుగ జరుపుకునే అవకాశం ఉంటుంది.

# ముస్లీం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు

**- ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ**

కొమురంభీమ్ ఆసిఫాబాద్ మార్చి 31,తెలంగాణ పత్రిక రంజాన్ పండుగను పురస్కరించుకుని ఆసిఫాబాద్ లోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు నెల రోజుల రంజాన్ మాస కఠిన ఉపవాస దీక్షలను ముగించుకుని ఈద్ ఉల్ ఫితర్ వేడుకను జరుపుకుంటున్న సందర్భంగా వారికి ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే కోవా లక్ష్మి మాట్లాడుతూ రంజాన్ పండుగ మీ జీవితంలో ప్రేమ, వెలుగు, సామరస్యాన్ని తీసుకురావాలని అన్నారు,తదనంతరం టౌన్ అధ్యక్షులు హైమద్ నివాసానికి వెల్లి రంజాన్ పాయసం స్వీకరించారు.వీరితోపాటు మాజీ సర్పంచ్ మార్సుకోల.సరస్వతి,సింగిల్ విండో ఛైర్మెన్ అలి బిన్ అహ్మద్,బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జాబరి.రవీందర్,టౌన్ అధ్యక్షులు హైమద్, నిసార్, హైమాద్,అమర్,అబ్దుల్లా, అన్సర్ దూడల.అశోక్,మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రూయ్యాడి హస్సేన్ హుస్సేన్ దేవస్థానంలో రంజాన్ వేడుకలు

తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సి–మార్చి 31:– బోథ్,తలమడుగు మండలంలోని రూయ్యాడి గ్రామంలో సోమవారం రోజు రంజాన్ పండగను పురస్కరించుకొని ప్రసిద్ధి గాంచిన రూయ్యాడి హస్సేన్ హుస్సేన్ దేవస్థానంలో ఆధ్వర్యంలో రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేమియా పాయసం చేసి హస్సేన్ హుస్సేన్ దేవుళ్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ ప్రసాదాన్ని భక్తులందరికీ ప్రసాదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు మాజీ తెలంగాణ రాష్ట్ర విజయ డైరీ చైర్మన్ లోక భూమారెడ్డి,ఉపాధ్యక్షులు చిన్న గోక వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి మోతి శ్రీనివాస్, దేవస్థానం కార్యదర్శి ఎల్చల రామకృష్ణ ,ఫోర్త్ క్లాస్ ఎంప్లాయ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండూరు



గంగాధర్ ,మాజీ సర్పంచ్ పుండ్రు పోతారెడ్డి, నిట్టెడి గంగాధర్, నిమ్మల సుదర్శన్ రెడ్డి, గోక ప్రకాష్ రెడ్డి , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫిక్ ఇంట్లో రంజాన్ వేడుకలు...

తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సి–మార్చ్ 31:–బోథ్,తలమడుగు మండలంలోని ఉండం గ్రామంలోనీ కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫిక్ ఇంటిదగ్గర రంజాన్ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో వచ్చినటువంటి ముఖ్య అతిథులు మాజీ జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి ఎంపీపీ కళ్యాణం లక్ష్మీ రాజేశ్వర్ లకు ఘనంగా స్వాగతం పలికి ముందుగా వారికి సేమ్యాను అందజేసి పండగ శుభాకాంక్షలు ఒకరికొకరు తెలుపుకున్నారు. ఇందు ముస్లింలంతా కలిసి మెలిసి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న ప్రవీణ్ రెడ్డి అక్బర్ సాంబశివ దేవన్న సత్తార్ లతీఫ్ షారుఫ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్**

బోథ్, మార్చ్31,తెలంగాణ పత్రిక పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని బోథ్ నియోజకవర్గ కేంద్రంలో ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కార్యకర్తల ఇంటికి వెళ్లి స్వీట్లు మరియు సేమియాలు సేవించి కార్యకర్తల కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందని బోథ్ ఈద్గా అభివృద్ధి చేస్తామని, మదర్సాలో మౌలిక వసతులు కల్పనకు చర్యలు తీసుకుంటామని



హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గోర్ల రాజు యాదవ్, మహమ్మద్ అబ్రహార్, రహీముద్దీన్, మహమ్మద్, అబూద్, షేక్ షాకీర్, మాజీ ఎంపిటిసిలు చట్ల ఉమేష్, కురుమే మహేందర్, షేక్ నాజర్ అహ్మద్, హసిబ్, యూసుఫ్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ





నిర్మల్ జిల్లా (ప్రతినిధి)-తెలంగాణ పత్రిక-మార్చి 31:- నిర్మల్ నియోజకవర్గ మండలాలు నిర్మల్ పట్టణం , నిర్మల్ రూరల్, మామడ, లక్ష్మణ్ చందా, సొన్, సారంగాపూర్, నర్సాపూర్, దిలవార్పూర్ మండలాలకు చెందిన 137 లబ్ధిదారులకు రూ. 45 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు బీజెఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు అందజేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రావుల రాంనాథ్, సత్యనారాయణ గౌడ్, పట్టణ అధ్యక్షులు, మండలాల అధ్యక్షులు, మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ ఫ్రెండ్ యూత్ ఆధ్వర్యంలో మైనార్టీలకు తాగు నీరు అందజేత



కోరుట్ల తెలంగాణ పత్రిక మార్చి 31.కోరుట్ల పట్టణంలోని అల్లమయ్య గుట్ట ప్రాంతంలో గల ముస్లీం ల పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గ వద్ద ప్రార్థనలు చేపట్టిన మైనార్టీ సోదరులకు ఆదర్శ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో తమ గురువు స్వర్గీయ అల్లె సంగయ్య జ్ఞాపకార్థం తాగు నీటిని అందజేశారు. ఇట్టి శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనీల్, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్ లు ప్రారంభించారు. ఈ కార్యక్రమం కటుకం మహాదేవ్, దగ్గుల నర్సయ్య, కటుకం ప్రసాద్, నామాల రాకేష్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## మహా విపత్తు

భూకంపం మనిషి జ్ఞానాన్ని పరిహసించే ప్రకృతి విపత్తు. 'మానవ అహంకారం ప్రపంచాన్ని త్యాగం చేస్తుందా? ఆడంబరమైన గృహాల పట్ల దాని కోరికను తీర్చుకోడానికి? బట్టతలలా వున్న ఆ గోళాన్ని సుదూర అంతరిక్షం చూస్తుందా? ఇప్పుడు ఆ భూమాత చెప్పేది నాకు వినబడుతోంది/ నన్ను ఒకప్పుడు భూమి అని పిలిచేవారు/ కానీ ఇప్పుడు, ఆనందం లేకుండా ఏడుస్తున్నాను/ చెట్లు లేని గోళం ఇకపై భూమి కాదు' అంటారు కవి గర్విట్. మయన్మార్, థారులాండ్‌ను శుక్రవారం రెండు భారీ భూకంపాలు వణికించాయి. శనివారం మరోసారి భూప్రకంపనలు రావడంతో ప్రజలు భీతిల్లారు. రిక్టార్ స్కేల్ మీద ఈ భూకంపాల తీవ్రత 7.7, 6.8గా నమోదైందని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ వెల్లడించింది. ఈ పెను విపత్తులో మృతుల సంఖ్య పదివేలు దాటే అవకాశం వుందని అమెరికా ఏజెన్సీ హెచ్చరించింది. పెద్దఎత్తున ఆస్తి, ప్రాణ నష్టం సంభవించడంతోపాటు, వందల సంఖ్యలో భారీ భవనాలు, ప్రార్థనాలయాలు, సాధువుల మఠాలు పేకమేడల్లా కుప్పకూలాయి. శిథిలాల కింద చిక్కుకుని అనేకమంది విలవిల్లాడుతున్నారు. రెండు దేశాల్లోనూ అక్కడి ప్రభుత్వాలు అత్యయిక పరిస్థితిని ప్రకటించాయి. మయన్మార్‌లోని మాండలే నగరంలో అత్యధిక ప్రాణనష్టం సంభవించగా, ఐకానిక్ అవ బ్రిడ్జ్ పక్కనే వున్న ఇరవడ్డి నదిలో కూలిపోయింది. మయన్మార్‌లో 1946 తర్వాత ఇదే అతి తీవ్రమైన భూకంపం. ఈ ప్రభావం భారత్‌తో పాటు చైనా, బంగ్లాదేశ్‌లోని పలు ప్రాంతాల్లోనూ కనిపించింది. భూకంపాలు ప్రజలను చంపవు%ఔ% భవనాలు చంపుతాయి' అంటాడు జపాన్‌కు చెందిన ప్రసిద్ధ ఆర్కిటెక్ట్ షిగేరు బాన్. ప్రకృతిని మనం గౌరవించనంత కాలం ఇలాంటి వైపరీత్యాలు తప్పవు. భూ వైజ్ఞానిక పరిశోధనల ప్రకారం.. టిబెట్ పీఠభూమి ప్రాంతంలో సంక్లిష్టమైన టెక్టానిక్ పలకలపై వున్నందున మయన్మార్‌కు భూకంప ముప్పు ఎక్కువ. ఇక్కడి టెక్టానిక్ పలకలు ఏటా 0.7 అంగుళాల చొప్పున పరస్పర వ్యతిరేక దిశలో కదులుతున్నాయి. ఫలితంగా పుట్టుకొచ్చే ఒత్తిడి భూకంపాలుగా మారుతుంటుంది. ఇక్కడ దశాబ్దానికొక్క భారీ భూకంపం నమోదవుతోంది. అయితే సహజమైన ఈ కారణాలతో పాటు మానవ కార్యకలాపాలు కూడా భూలోపలి పొరలపై తీవ్రమైన ఒత్తిడి రాజేసి ప్రకంపనలకు కారణమవుతున్నాయని భూ విజ్ఞాన శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భారీ నీటి నిల్వ ప్రాజెక్టులు, గనుల తవ్వకాలతో పాటు నానాటికీ పెరుగుతున్న వాతావరణ కాలుష్యం, భూతాపం, అడవుల విధ్వంసం, నాగరికత పేరిట నిర్మిస్తున్న ఆకాశహర్మ్యాలు ప్రకృతి వినాశనానికి కారణమౌతున్నాయి. సముద్ర మట్టాలు పెరగడానికి, భూమి లోపలి పొరలను బలహీనపర్చడానికి దారితీసే ముప్పును వేగవంతం చేస్తున్నాయి. బలహీనమైన కట్టడాలు, బహుళ అంతస్తుల భవనాలు ఈ ముప్పు నుంచి బయటపడే మార్గాలను మూసేస్తున్నాయి.'భూమాతకు గర్భశోక భారం%ఔ%భూకంపం' అంటారో కవి. ప్రకృతి వైపరీత్యాల నుంచి బయటపడటానికి సంసిద్ధత కీలకం. అటువంటి శోకభారాన్ని అనుభవిస్తోన్న

# రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలి

### -రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక-మార్చి 31:- సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 14, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరం నుంచి అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్ మాట్లాడుతూ, రాజీవ్ యు వికాసం పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆయా శాఖల ద్వారా పలుమార్లు పత్రిక ప్రకటనలు ఇచ్చామన్నారు. గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, మైనార్టీ అధికారి మోహన్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.









# మందమర్రి ఏరియాలో 78 శాతం బొగ్గు ఉత్పత్తి

### -సింగరేణి ఏరియా జీఎం దేవేందర్-

చెన్నూర్/మార్చి 31(తెలంగాణ పత్రిక): మందమర్రి ఏరియా 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి గాను ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలలో కేవలం 78 శాతం మాత్రమే బొగ్గు ఉత్పత్తి సాధ్యమైందని గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే బొగ్గు ఉత్పత్తి తగ్గిందని ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ తెలిపారు. ఏరియాలోని జిఎం కార్యాలయం ఆవరణలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వార్షిక బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. ఏరియాకు గత ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన 34.6 లక్షల టన్నులకు గాను 27.1 0 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధ్యమైందన్నారు. ఏరియాలోని కేకే 5 గని 103 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించగా కాసిపేట గని 62% కాసిపేట 2 గని 59%, శాంతిఖని 47% ఆర్కేపి ఓసి 139% , కేకే ఓసీలో 63% బొగ్గు ఉత్పత్తి సాధ్యమైందన్నారు. ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన లక్ష్యాలలో ఏడు లక్షల 50 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి వెనుకబడిందని రానున్న రోజుల్లో ఏరియాలో బొగ్గు ఉత్పత్తి మెరుగుపరిచి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేలా ప్రణాళికలురూపొందిస్తామన్నారుఏరియాలోని శాంతిఖనిలో మూడవ సీమ్, నాలుగో సీమ్ లలో త్వరలో రెండు నూతన ప్యానెల్లు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా నూతన మ్యాన్ రైడింగ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని శాంతిఖనిలో నూతన ప్యానల్ ద్వారా బొగ్గు ఉత్పత్తి మెరుగు పడు తుందన్నారు. అంతే కాకుండా నూతనంగా లాంగ్ వాల్ టెక్నాలజీ ద్వారా బొగ్గు ఉత్పత్తి సాధించేందుకు ఇటీవల ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం జరిగిందన్నారు 681 హెక్టార్ల భూసేకరణ జరిపి 8 మిలియన్ టన్నుల బొగ్గును వెలికి తీయ నున్నామని వివరించారు. కేకే 5 గనికి మరో నాలుగు సంవత్సరాల జీవిత కాలం ఉందని త్వరలో నూతన ప్యానెల్ ఏర్పాటు చేసి బొగ్గు ఉత్పత్తి మెరుగు పరచడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. వచ్చే 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి గాను సంవత్సరానికి గాను ఏరియా కు 27.8 లక్షల టైములో టన్నుల బహుత్పత్తి బొగ్గు ఉత్పత్తి నిర్దేశించడం జరిగిందని నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించేందుకు అవకాశాల అనేక ఉన్నాయని కార్మికులు అధికారులు యూనియన్ నాయకుల సమిష్టి కృషితో వచ్చే ఆర్థిక సంవత్సరం నిర్దేశిస్తున్న లక్ష్యాలను అధిగమిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ఈ విలేకరుల సమావేశం లో సింగరేణి అదికారులు పాల్గొన్నారు.




# కాలిపోయింది నోట్ల కట్టలా? న్యాయమా?..

ఢిల్లీ హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికార నివాసంలో అగ్నిప్రమాదం జరిగినప్పుడు కట్టలకొద్ది కాలిపోయిన నోట్లు కనిపించాయనే కథనాలు దేశంలో సంచలనం కలిగించాయి. న్యాయ వ్యవస్థలో అవినీతి పెరిగిపోతున్నదనే అభిప్రాయాలు అనేక సార్లు వ్యక్తమవుతున్నా కొన్ని ఉదాహరణలు కనిపిస్తున్నా కోర్టు ధిక్కారం గురించిన సంకోచాలు, వ్యవస్థపై గౌరవం కారణంగా ఒక పరిధికి మించి అది చర్చకు రాలేదు. కానీ ఇప్పుడు మీడియాలో ఒక్కసారిగా ఈ ఉదంతం బయటికి రావడం, దానిపై నేరుగా భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా జోక్యం చేసుకుని ముగ్గురు హైకోర్టు సిజెలతో కమిటీని నియమించి విచారణ ప్రక్రియ ప్రారంభించడం, తగలబడినట్టు చెప్పబడే నోట్ల కట్టలను అత్యున్నత న్యాయస్థానమే పోస్టు చేయడం ఇవన్నీ సంచలనం కలిగించాయి. ఈ తరహా ఘటనలు గతంలో ఎప్పుడూ జరిగి వుండలేదన్నది వాస్తవం. ఇది న్యాయవ్యవస్థలో, నివేదించే మీడియాలో, పార్లమెంటులో రాజకీయ వర్గాల్లో అన్ని విధాల చర్చనీయమైంది. ఎప్పుడూ న్యాయ వ్యవస్థపై వ్యాఖ్యల్లో ముందుండే రాజ్యసభ చైర్మన్ ఉప రాష్ట్రపతి జగదీప్ ధంకర్ దీనిపైనా తీవ్రంగా స్పందించడమే గాక అన్ని పార్టీలతో చర్చించే బాధ్యత బిజెపి అధ్యక్షుడూ కేంద్రమంత్రి జె.పి. నడ్డాకు అప్పగించారు. అయితే గమనించాల్సినదేమంటే ఇప్పటికీ ఈ విషయమై న్యాయ వ్యవస్థ అంతర్గత పరిధిలో విచారణ ప్రక్రియ తప్ప మరే దర్యాప్తు మొదలు కాలేదు. జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలని కోరుతూ మాథ్యూ జె.నెడుంపర అనే సీనియర్ న్యాయవాది సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ ఓకా ధర్మాసనం కొట్టి వేసింది. విచారణ గురించిన వివరాలు తెలియరాకుండా దీన్ని చేపట్టడం తొందరపాటే అవుతుందని వ్యాఖ్యానించింది. అదే సమయంలో కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా ఒక మీడియా సదస్సులో పాల్గొంటూ సిజెఐ అనుమతి లేకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేసే ప్రశ్న ఉత్పన్నం కాదని ప్రకటించారు. మరోవైపున సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు మేరకు కేంద్రం జస్టిస్ వర్మను ఆయన మాతృ స్థానమైన అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసింది. కాని వర్మకు న్యాయపరమైన బాధ్యతలు అప్పగించవద్దని అంతకు ముందు ఢిల్లీ హైకోర్టు సిజెను ఇప్పుడు అలహాబాద్ హైకోర్టు సిజెను కూడా ఆదేశించారు. సంచలన వార్తలు వచ్చాక అత్యున్నత జోక్యం తర్వాత కూడా జరుగుతున్నదేమిటనేది గానీ, ఏం చేయబోతున్నారనేది గాని స్పష్టత లేని పరిస్థితి ఏర్పడింది. జస్టిస్ వర్మ ఉదంతంలో కోర్టుల మల్లగుల్లాలు ఒకటైతే పాలక బిజెపి స్పందనలు మరో కోణంలో ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. ఎందుకంటే గతంలోనూ కొన్ని అవినీతి ఆరోపణలూ, తీవ్ర వివాదాలు వచ్చిన ఉదాహరణలు వున్నాయి. కానీ నేరుగా చర్య తీసుకున్న సందర్భాలు దాదాపు లేవు. ఎందుకంటే పైకి ఏమి చెప్పినా పాలక వర్గాలు ఎప్పుడూ న్యాయ వ్యవస్థను తమ గుప్పిట్లో పెట్టుకోవడానికే పాకులాడతాయి. చట్టం వ్యవస్థపై ఆధారపడి వుంటుంది గానీ వ్యవస్థ చట్టంపై ఆధారపడి వుండదని కారల్ మార్క్స్ చెప్పిన మాట ఎప్పుడూ మర్చిపోకూడదు. దీర్ఘకాలం పాలించిన కాంగ్రెస్ హయాంలో ఒక విధంగా న్యాయ వ్యవస్థ ఒత్తిడికి గురైతే బిజెపి హయాంలో అది మరింత బాహాటంగా కళ్లకు కడుతున్నది. నిబద్ధ న్యాయ వ్యవస్థ (కమిటెడ్ జ్యుడిషియరీ) వుండాలనేది ఇందిరా గాంధీ తరచూ చెప్పిన మాట. ఆఖరుకు ఆమె ప్రకటించిన ఎమర్జెన్సీ రాజ్యానికి కూడా అప్పటి సుప్రీం కోర్టు ఆమోద ముద్ర వేసింది. ఎప్పుడూ ఆ విషయాన్ని వల్లించే బిజెపి హయాంలో ఇది మరింత దారుణంగా తయారైంది. పి.వి నరసింహారావు హయాంలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.రామస్వామిని అభిశంసించేందుకు పార్లమెంటు చర్యలు తీసుకున్నా నాటి ప్రభుత్వం బయటపడేసింది. సిజెఐగా పనిచేసిన జస్టిస్ బాలకృష్ణన్‌పై ఆరోపణలు వస్తే కేంద్రం ఏ చర్యా తీసుకోలేదు. తర్వాత ఆయనకు మానవ హక్కుల కమిషన్ చైర్మన్ పదవి దక్కింది. బిజెపి హయాంలో కోల్‌కతా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సౌమిత్ర ఛటర్జీని కూడా అభిశంసించిన పరిస్థితి ఏర్పడితే ఆయన రాజీనామా చేసి బయటపడ్డారు. సిజెఐగా వుండగానే జస్టిస్ రంజన్ గొగోరు పాలనా నిర్వహణ తీరుపై సహచర న్యాయమూర్తులే తీవ్రంగా తిరగబడినా-ఆయనపై వ్యక్తిగత ఆరోపణలు వచ్చినా సురక్షితంగా పదవీ కాలం పూర్తి చేసుకుని కొద్ది రోజులలోనే మోడీ సర్కారు నామినేషన్‌తో రాజ్యసభకు వెళ్లారు. ఇప్పటికే కార్పొరేట్ శక్తులు కాషాయ నేతలూ న్యాయ వ్యవస్థను అదుపులోకి తెచ్చుకోవాలని చూస్తున్న నేపథ్యంలో ఉన్నత న్యాయమూర్తులే ఆరోపణలకు గురవుతున్న స్థితిలో రాజ్యాంగ స్ఫూర్తితో ఈ సవాలును ఎదుర్కొనవలసి వుంటుంది. వివిధ పాలక పార్టీల నేతలూ ప్రభుత్వాలు ఆ యా సమయాల్లో తమ అనుకూలతను బట్టి న్యాయవ్యవస్థ క్రియాశీలతపైన ఆగ్రహం వ్యక్తం చేస్తుంటారు. లేదా కొనియాడుతుంటారు. న్యాయమూర్తులు కూడా పరిపరి విధాల స్పందిస్తుంటారు. నీతివంతమైన న్యాయమూర్తులు అనేకమంది ప్రజాస్వామిక స్ఫూర్తి, విశ్వసనీయత, ప్రజల పట్ల నిబద్ధత కోసం కృషి చేస్తుంటారు కూడా, అయితే పాలకవర్గ వ్యవస్థ తన వ్యూహాలకు అనుగుణంగానే అడుగులు వేస్తుంటుంది. ఇదే రాజ్యాంగ మౌలిక స్వభావం గురించిన ప్రస్తావన వచ్చినపుడు ఇదే ధంకర్ కోర్టులపై దాడి చేయడం చూశాం. ఎప్పుడు ఎలాంటి వివాదం వచ్చినా న్యాయమూర్తుల నియామకం కేంద్రం చేతుల్లోకి తీసుకోవడమే పరిష్కారమన్నట్టు మాట్లాడేవారిని చూస్తుంటాం. చూడటమే కాదు, నిజంగానే న్యాయమూర్తుల నియామకం జాప్యం చేస్తూ ముప్పుతిప్పలు పెట్టడం వాస్తవం. ఈ విషయంలో మాజీ సిజెఐ డి.వై.చంద్రచూడ్ ధర్మాసనం గత సెప్టెంబరులో చేసిన వ్యాఖ్యలు, ఇచ్చిన ఆదేశాలు కోర్టు ఆగ్రహాన్ని వెల్లడించాయి సీనియర్ న్యాయమూర్తులతో కూడిన కొలీజియం సిఫార్సు చేసిన పేర్లను పక్కన పెట్టడానికి కారణం ఏమిటి అని ఆయన కేంద్రాన్ని నిలదీశారు. ఎడతెగని ఆలస్యం చేసి గుండు గుత్తగా వెనక్కు పంపితే ఏమని అర్థం చేసుకోవాలని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఢిల్లీ హైకోర్టుకు జస్టిస్ సురేష్ కుమార్, పంజాబ్-హర్యానా హైకోర్టుకు జస్టిస్ శాంతాబాయి, జమ్మూ కాశ్మీర్ లడక్ హైకోర్టుకు జస్టిస్ తషి రబ్బాన్‌ను పంపించాలంటూ చేసిన సిఫార్సులను వెనక్కు తీసుకోవడానికి కూడా న్యాయస్థానం సిద్ధపడింది. మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తిగా జాన్ సత్యంను సుప్రీంకోర్టు కొలీజియం 2022 ఫిబ్రవరిలో సిఫార్సు చేసింది. 2023 జనవరిలో పునరుద్ఘాటించింది. అయినప్పటికీ ఇవి జరగలేదు. జార□ండ్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.సారంగి పేరును ఆలస్యంగా ఖరారు చేయడంవల్ల ఆయన 15 రోజులు మాత్రమే సిజెగా పని చేసి దిగిపోవాల్సి వచ్చింది! 2024 ప్రారంభంలో కొలీజియం పి.ఎం.మాధవన్‌ను కేరళ హైకోర్టు న్యాయమూర్తిగా ఎంపిక చేస్తే ఆయన సిపిఎం అభిమాని అనీ, రెండుసార్లు ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం ఆయనను ప్రభుత్వ న్యాయవాదిగా నియమించిందనీ కేంద్రం సిఫార్సు వెనక్కు పంపింది. అయితే ఆయన సిపిఎం అభిమాని అనే వాదన అస్పష్టమైందని, లంకేశ్ చంద్రగౌరి బిజెపి లో ఆఫీసుబేరర్‌గా వున్నా 2023 ఫిబ్రవరిలో ఆమెను మద్రాసు హైకోర్టు న్యాయమూ ర్తిగా నియమించిన సందర్భాన్ని పేరు తీయకుండా కొలీజియం గుర్తుచేసింది. న్యాయ వ్యవస్థలో సంఘ పరివార్ పట్టు పెరిగిపోవడం, న్యాయమూర్తులు నిబంధనలను ఉల్లంఘించేలా వ్యాఖ్యలు చేయడం కూడా చాలాసార్లు చూశాం. కనుక న్యాయమూర్తుల నియామక అధికారం కేంద్రానికి అప్పగించడమే పరిష్కారమన్న వాదనలోనూ వాస్తవికత లేదు. న్యాయ విషయాలన్నిటిపైనా ఒక కమిషన్ ఆధ్వర్యం వహించాలన్న మౌలిక ప్రతిపాదనను కేవలం న్యాయమూర్తుల నియామకాలకు పరిమితం చేస్తూ ఎన్‌జాక్ (నేషనల్ కమిషన్ ఫర్ జుడిషియల్ అపాయింట్‌మెంట్స్) మోడీ సర్కారు తీసుకొచ్చిన బిల్లును సుప్రీంకోర్టు కొట్టివేసింది. న్యాయవ్యవస్థ స్వతంత్రతనూ ప్రజాస్వామిక నియామక ప్రక్రియనూ సమతుల్యం చేయడం చాలా అవసరమనేది నిర్వివాదాంశం. న్యాయమూర్తులలో యాభై శాతం మంది అవినీతిపరులున్నారని సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఖట్జూ ఒకసారి వ్యాఖ్యానించారు. దానికి ఆయన విచారణకు కూడా హాజరైనారు. ఇదే అలహాబాదు హైకోర్టు నుంచి వచ్చిన ఖట్జూ అవినీతిపరుల జాబితా ఒకటి అప్పటి సిజెఐ లహెూటీకి ఇచ్చానని కూడా చెప్పారు. వారి అవినీతిని తాను వెల్లడిస్తానంటే సిజెఐ వద్దని వారించారని ఖట్జూ పేర్కొన్నారు. తాజాగా ఒక కార్పొరేట్ సంస్థకు అనుకూలంగా తీర్పులు చెప్పినట్టు ఆరోపణలకు గురైన ఒక న్యాయమూర్తిపై లోక్‌పాల్ విచారణకు ఆదేశాలిస్తే నిబంధనలు ఒప్పుకోవంటూ సుప్రీం కోర్టు అడ్డుపడింది. ఇక్కడ లోక్‌పాల్‌గా వున్నది కూడా సుప్రీం మాజీ జడ్జి ఖాన్విల్కర్ కావడం గమనించదగింది. కనుక జస్టిస్ వర్మపై ఆరోపణలు గానీ, వాటిపై విచారణ ప్రహసనం గానీ ఆశ్చర్యం కలిగించదు. ఈ వ్యవహారంలో ఇప్పటికే అనేక ట్విస్టులు చోటు చేసుకున్నాయి. అసలు ప్రమాదం, అగ్నిమాపక బృందాలు వెళ్లడం మార్చి 14 రాత్రి జరిగితే వారికి కాలిపోయిన నోట్ల కట్టలు కనిపించాయన్న అనధికారిక కథనాలు 21న గానీ బయటకు రాలేదు. ఆ తర్వాత అగ్నిమాపక అధికారులు నోట్ల కట్టలు కనిపించినట్టు తాము చెప్పలేదని తమతో చెప్పినట్టు పిటిఐ వార్త ఇచ్చింది. తర్వాత సదరు అధికారి అతుల్ గార్గ్ తాము ఆ మాట తను చెప్పింది కాదని వివరణ ఇచ్చారు. ఇక నోట్ల కట్టలు పెట్టిన గదులు అందరూ వాడుకునేలా వుంటాయని జస్టిస్ వర్మ వివరణ ఇస్తే అందుకు భిన్నంగా దానికి ఎప్పుడూ తాళాలు వేసి వుంటాయని భద్రతా సిబ్బంది చెప్పారు. వర్మను బదిలీ చేయడానికి ఈ విచారణకూ సంబంధం లేదని ఆగమేఘాల మీద స్పష్టత విడుదల చేసిన సుప్రీంకోర్టు కేంద్రం ఒప్పుకున్నాకే బదిలీ ఖరారు చేసి న్యాయ విధులకు దూరం పెట్టింది. మరోవైపున ఆయనను తమ మీద మళ్లీ ఎందుకు రుద్దుతున్నారని అక్కడ బార్ అసోసియేషన్ ఆందోళనకు దిగింది. ఏమైనా విచారణ జరిపే న్యాయమూర్తుల బృందం నివేదిక అందేవరకూ ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసే అవకాశం కనిపించడం లేదు. ఈ లోగా జస్టిస్ వర్మ న్యాయవాదుల సలహాలు తీసుకుంటున్నట్టు చెబుతున్నారు. ఆయన రాజీనామా వంటివి చేస్తారేమో తెలియదు. కనుక ఈ ఉదంతంలో చివరకు జరిగేదేమిటో వేచి చూడవలసిన అంశాలు చాలా వున్నాయి. న్యాయమూర్తుల మంచి చెడ్డల చర్చగా గాక న్యాయ వ్యవస్థలో రావలసిన మౌలిక సంస్కరణలు, మరో వైపు దాని స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడుకోవడం

## ఘనంగా రంజాన్ వేడుకలు



నంగునూరు, మార్చి 31(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. నెలంతా కఠిన నియమాలతో ఉపవాస దీక్షలతో దైవ ప్రార్థనలో గడిపిన ముస్లిం సోదరులు ఆదివారం నెలవంక కనిపించడంతో సోమవారం రంజాన్ పండుగను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని నంగునూరు, పాలమాకుల, గట్ల మల్యాల, రాంపూర్, నర్మెట, రాజగోపాలపేట, ఖాతా, ఘనపురం, మగ్దూంపూర్ తదితర గ్రామాలలో మసీదులు, ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రార్థనల అనంతరం గతించిన తమ పెద్దల సమాధుల వద్దకు వెళ్లి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు హిందూ సోదరులు తరలివచ్చి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. దీంతో ఈద్గాల వద్ద సందడి నెలకొంది.

## కౌడిపల్లిలో రంజాన్ వేడుకలు



నర్సాపూర్ ప్రతినిధి మార్చ్:31(తెలంగాణ దినపత్రిక)కౌడిపల్లి మండల కేంద్రంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం రంజాన్ పర్వదినం పురస్కరించుకుని స్థానిక ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మత పెద్దల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం మైనారిటీలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గుప్తా రంజాన్ శుభాకాంక్షలు చెప్పారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



గజ్వేల్ టౌన్, మార్చి 31,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ మున్సిపల్ వైస్ చైర్మన్ జకియోద్దీన్ కు సోమవారం రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,సిద్దిపేట జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు,దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పవిత్ర రంజాన్ పండగ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.అలాగే మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, మాజీ జెడ్పిటిసి డాక్టర్ మల్లేశం తదితరులు జకియోద్దీన్ కు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



దుబ్బాక ప్రతినిధి, మార్చి31(తెలంగాణ పత్రిక):దుబ్బాక నియోజకవర్గంలో ముస్లిం సోదరులు ఘనంగా రంజాన్ వేడుకలు జరుపుకున్నారు.నెలంతా కఠిన నియమాలతో, ఉపవాస దీక్షలతో, గడిపి సోమవారం రంజాన్ పర్వదినం సందర్భంగా దుబ్బాక మండలం గంభీర్ పూర్ గ్రామంలో సాదిక్, రఫీక్, షర్ఫోద్దీన్, ఫీరోజ్, ఆరీఫ్ ఈద్గా వద్ద ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం ఒకరినిఒకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## చర్లపల్లిలో ఉగాది పంచాంగ శ్రవణం- వేద పండితులు గిరిశ్వర్ శర్మ

వెల్దుర్తి, మార్చి 31, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం చర్లపల్లి గ్రామంలో ఉగాది వేడుకలు ఘనంగ నిర్వహించారు. ఆదివారం ఉగాది పర్వదినం పురస్కరించుకొని గ్రామ చావిడి వద్ద వెల్దుర్తి మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో వేద పండితులు గిరీశ్వరశర్మ శ్రీవిశ్వవసు నామ సంవత్సరం సందర్భంగా 12 నెలలపాటు జరిగే మంచి చెడు కార్యక్రమాల వివరాలు గ్రామ ప్రజలకు తెలియజేశారు. పెంటారెడ్డి, నరసింహారెడ్డి, భగవంతురెడ్డి పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పట్టా భూమిపై పెత్తందార్ల దౌర్జన్యం

### - తమ భూమిని లాక్కోనేందుకు సోషల్ మీడియాలో దుష్ప్రచారం -

### ఆవేదన వ్యక్తం చేస్తున్న పట్టాదారులు

వెల్దుర్తి, మార్చి 31, (తెలంగాణ పత్రిక ): తమ తాత ముత్తాతల వంశపారంపర్యంగా వచ్చిన పట్టా భూమిపై వెల్దుర్తి లోని కొందరు పెత్తందారులు తమ భూమిని లాక్కనేందుకు కుట్ర పన్నుతున్నారని గ్రామానికి చెందిన పట్టా భూమి యజమానులు పొగాకు తులసి, అనసూయ, వారి తనయుడు నాగరాజులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని కోటగడ్డ ప్రాంతంలో2103, 2104 సర్వే నెంబర్ లో మొత్తం కలిపి 19గుంటల పట్టా భూమి తమ తాత ముత్తాతల నుండి వంశపారంపర్యంగా వచ్చిన భూమి ఉందని అట్టి భూమి ఇప్పటికీ మా కబ్జాలోనే ఉందని భూముల ధరలు పెరగడంతో కొందరు తమ వర్గానికి చెందిన గ్రామానికి చెందిన మాజీ పోలీస్ పటేల్ కృష్ణంగారి రామచంద్రం, జగన, రంగయ్య, దత్తయ్య, నరసింహులు, ప్రవీణ్ కుమార్, రఘురాం, రవికుమార్, విశ్వా మోహన్, విశ్వకాంత్ లు ఈ భూమి తమదేనంటూ గతంలో దౌర్జన్యం చేశారని అన్నారు. తాను తనకున్న పట్టాదారు పాసుపుస్తకాలు కోర్టుకు వెళ్లగా కేసు కోర్టులో నడుస్తుందని తెలిపారు. కొద్ది రోజులు గోప్యంగా ఉన్న రామ్ చందర్ వర్గీయులు గత కొద్దిరోజుల నుండి సామాజిక మధ్యమాలలో ఈ భూమి తమదేనని ప్రచారం చేస్తుండగా మరికొందరు దుర్గామాత ఆలయ భూమని ప్రచారం చేస్తున్నారని,



ఈ వదంతులన్నీ సరైనవి కావని ఇందులో తమ పూర్వికులు గోధుమలు, తైదలు, రాగులు పంట సాగులు చేశారని వారు తెలిపారు. అక్కడికి వచ్చిన కొందరు రైతులు చిన్నవాళ్ళ నరసయ్య, ఆశాల ఆశయ్య, ఉప్పల యాదయ్య, మరికొందరు ఈ భూమి పొగాకు వెంకయ్యకు చెందిన భూమిని తమ చిన్నతనంలో ఇక్కడే వారు పలు రకాల ఆరుతడి పంటలు పండించారని ఇది నిజమని వారు వెల్లడించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామస్తులు తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# రంజాన్ మాసంలోనే దివ్య ఖురాన్ ఆవిర్భావం

### - పవిత్ర ఖురాన్ సర్వ మానవ సౌభ్రాతృత్వాన్ని బోధిస్తుంది -దానధర్మాలు, జాతీయత, - ధార్మికతల కలయిక రమదాన్- ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి



గజ్వేల్ ప్రతినిధి, మార్చి 31,(తెలంగాణ పత్రిక: రంజాన్ మాసంలోనే దివ్య ఖురాన్ ఆవిర్భవించగా,జకాత్,జాతీయత, ఆధ్యాత్మికతలను ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ బోధిస్తుందని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి పేర్కొన్నారు.రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్గా మైదాన్ లో ముస్లిం సోదరులు,మున్సిపల్ వైస్ చైర్మన్ జకియోద్దీన్ తదితరులకు పండగశుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ తో కలిసి ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాస దీక్ష చేపట్టి భక్తిశ్రద్ధలతో అల్లాకు కృతజ్ఞతగా ప్రార్థనలు నిర్వహించి దానధర్మాలు చేయడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు.ఏ మతానికి చెందిన పండగలైనా మానవహితాన్ని బోధించే సందేశం దాగి ఉంటుందని, పవిత్ర ఖురాన్ కుడా అదే బోధిస్తుందని స్పష్టం చేశారు. ముస్లింలు జరుపుకునే పండుగలో రంజాన్ కు అత్యంత ప్రాధాన్యత ఉండగా,దేవుడి పట్ల కృతజ్ఞతగా ఉండి జకాత్ (దానధర్మాలు) చేయాలని ఖురాన్ బోధిస్తుందని చెప్పారు.ముఖ్యంగా మానవీయ విలువలు,పరోపకారం,సహనం త్యాగం,కరుణ,దయార్థ హృదయం, వాతావరణం,జాతీయతలను రంజాన్ మాసం సూచిస్తుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని సోదర భావంతో ప్రతి ఒక్కరు మెలగాలని ఆయన ఆకాంక్షించారు.

### హత్నూర మండలంలో

# ఈద్గా లో ఘనంగా రంజాన్ వేడుకలు

నర్సాపూర్ ప్రతినిధి మార్చ్: 31( తెలంగాణ దినపత్రిక )పవిత్ర రంజాన్ మాసం ముగియడంతో మండల కేంద్రమైన హత్నూర గ్రామంలోని ముస్లిం మైనార్టీ సోదరులు నూతనవస్త్రాలను ధరించి ఈద్గా వద్దకు చేరుకొని సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ఈద్-ఉల్-ఫితర్. నమాజ్ అనంతరం రంజాన్ వేడుకలను ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని నెల రోజులపాటు కటోరమైన ఉపవాసాలతో భక్తి శ్రద్ధలతో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో కలిసిమెలిసి ఉండాలని ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనలు నిర్వహించి.అల్లాని వేడుకున్నారు. ఈ సందర్భంగా మజీద్ ఇమామ్ మత బోధకులు బోధిస్తూ రంజాన్ పండుగ ప్రేమ శాంతి సోదర భావానికి ప్రతీక అని తెలిపారు. ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ అనంతరం అలయ్ బలయ్ తో ఒకరికొకరు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈద్గా వద్ద నల్ల బ్యాడ్జీలతో ముస్లిం సోదరుల నిరసన ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపుమేరకు ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ అనంతరం పెద్ద ఎత్తున ముస్లిం



మైనార్టీ సోదరులు తమ చేతికి నల్ల బ్యాడ్జీలు ధరించి వక్స్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ముస్లింమత తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పెద్దలు.యువకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ప్రజా నాయకుడు'వెంకన్న'సంతాప సభ..

# 'ఆవుల'ను ఆదర్శంగా తీసుకోవాలి: కృష్ణారెడ్డి




(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి 31: ప్రజల పక్షాన బరి గీసి నిలబడి పోరాడిన ప్రజా నాయకుడు ఇనుగుర్తి సిపిఎం కార్యదర్శి స్వర్గీయ కామ్రేడ్ ఆవుల వెంకన్న సంతాప సభ సిపిఎం ఆధ్వర్యంలో కావటి నరసయ్య అధ్యక్షతన సోమవారం మండల కేంద్రంలో నిర్వహించారు. వెంకన్న చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సభలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ..బిల్డింగ్ రంగంలో తాపీ మేస్త్రి గా కొనసాగుతూ స్వలాభం చూసుకోకుండా తాడిత,పీడిత ప్రజల క్షేమం కోసం పాటుపడిన ఆవుల వెంకన్నను ఆదర్శంగా తీసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సిపిఎం,సిఐటియు,ఐద్వా ప్రజాసంఘాల నాయకులు బి రెడ్డి సాంబశివ,గునిగంటి రాజన్న,పాపారావు,వెంకన్న, యాకూబ్రెడ్డి,కిషన్,ఎల్లయ్య,జ్యోతి,జయరాజు, సావిత్ర,సత్యం,సంజీవరెడ్డి, వెంకన్న,యాకమ్మ,భాగ్యమ్,యాకయ్య,రాజు,ఉప్పలయ్య,జన్నయ్య, పేశెట్టిఉప్పలయ్య,యాకయ్య, బూరవెంకన్న,అమీర్,యాకూబ్, నరసయ్య,మహేష్,అశోక్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 4న మెగా జాబ్ మేళా కు నిరుద్యోగ యువత హాజరు కావాలి: ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

పరకాల మార్చి 31 (తెలంగాణ పత్రిక) పరకాల నియోజకవర్గంలోని నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ఈనెల 4వ తేదీన మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి .పరకాల పట్టణ కేంద్ర సమీపంలోని లలిత కన్వెన్షన్ హాల్లో ఈ నెల 4వ తేదీన జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలిపారు. సోమవారం రోజు సంబంధిత అధికారులతో కలిసి లలిత కన్వెన్షన్ హాల్లో జాబ్ మేళా నిర్వహించే పరిసర ప్రాంతాలను పరిశీలించి స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేసి, జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగులు రెజ్యూమ్, విద్యార్హతా జిరాక్సులు, ఆధార్ కార్డు, పాన్ కార్డ్, పాస్పోర్ట్ సైజు ఫోటో తీసుకురావాలని సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టామని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు



## వెంకటేశ్వర స్వామికి రథోత్సవం



తెలంగాణ పత్రిక/ కొల్చారం/ వెంకటాపూర్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవాన్ని పుర వీధుల గుండా డప్పు చప్పుల మధ్య ఘనంగా నిర్వహించారు అనంతరం వెంకటాపూర్ గ్రామం మాజీ సర్పంచ్ నెల్లికిష్టయ్య మాట్లాడుతూ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అన్నారు రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అలాగేవెంకటాపూర్ గ్రామ ప్రజలుకు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు రంగు రంగు పూలతో రథాన్ని అందంగా అలంకరించి ఉత్సవ విగ్రహాలను రతంలో ఉంచి పురవీధుల గుండా ఊరేగించారు యువకులు గ్రామ ప్రజలు డాన్సులు వేస్తూ ఎంతో సంతోషంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణకు వర్ష సూచన..!




ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 31, (తెలంగాణ పత్రిక):తెలంగాణ వాసులకు ఉక్కపోత నుంచి ఉపశమనం కలిగించేలా వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. భూ ఉపరితలం వేడెక్కడంతోనే ఈ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఏప్రిల్ 1 నుంచి 3 వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. 2, 3 తేదీల్లో వానల కారణంగా వాతావరణం చల్లబడి గరిష్ఠ ఉష్ణోగ్రతలు 3 నుంచి 4 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, వికారాబాద్, మహబూబ్ నగర్, ఆదిలాబాద్, కుమురంభీమ్, వనపర్తి, నిర్మల్, జోగులాంబగద్వాల్ తదితర జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

## శ్రీ వెంకటేశ్వర జాతర ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి



మెదక్ జిల్లా ప్రతినిధి,,మార్చి 31, (తెలంగాణ పత్రిక)::హత్నూర మండల పరిధిలోని సికింద్లాపూర్ గ్రామంలో ప్రతి యేటా నిర్వహించే శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయిఎమ్మెల్యే సునితారెడ్డి బారాసా నాయకులతో కలిసి ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాటలతో సకాలంలో వర్షాలుపడి పాడి,పంటలు పండి ప్రజలు సుభిక్షంగా ఉండాలని భగవంతుణ్ణి ప్రార్థించమన్నారు,అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆమెను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వావిలాల నర్సింలు స్థానిక మాజీ సర్పంచ్ మాయిని శ్రీకాంత్,వీరేందర్, నర్సింహారెడ్డి రాంచెంద్రా రెడ్డి గోవర్ధన్ రెడ్డి, గొల్ల కృష్ణ మాణిక్య రెడ్డి యాదగిరి, మన్నె రమేష్,నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు హాజరుకావడం జరిగింది...

## శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం



నర్సంపేట మార్చి 31 (తెలంగాణ పత్రిక) నర్సంపేట శ్రీ భూనీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం రోజు ఉగాది పర్వదిన సందర్భంగా ఆలయ అర్చకులు రామానుజ చార్య శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగమునకు ఆలయ కమిటీ చైర్మన్ ఎర్ర. జగన్మోహన్ రెడ్డి బృందం సమక్షంలో ఘనపతి పూజ పుణ్యాహవాచనము, తదనంతరం కంకణాలు అందజేశారు, ఆనంతరం వస్తారాది రాశి ఫలాలు నవనాయక పాడి పంటలు వర్షాబావ పరిస్థితి ఆర్థిక విషయాలు గ్రహచారము మోత్తానికి గతంలో కంటే ఈ సంవత్సరము ప్రజలకు శాంతి ఆరోగ్యం శుభం కలీగే ఫలితాలు ఉ%శీ%టాయుని వివరించారు, ఆనంతరం చైర్మన్ ఎర్ర. జగన్మోహన్ రెడ్డి కమిటీ బృందం అందరికి సన్మానం చేశారు ఈ సందర్భంగా రెడ్డి మాట్లాడుతు పంచాంగ శ్రవణం అనేది ఉగాది రోజు వినడం శ్రేయోదాయకం రాశి ఫలాలు తెలుసుకోవాలి అందరికి ఉగాది పర్వదిన శుభాకాంక్షలు చెప్పారు, ఇట్టి కార్యక్రమములో ఉపాధ్యక్షులు దుబ్బ. రమేష్, కార్యదర్శి. వెంశెట్టి. శ్రీనివాస్, గౌరవ సలహాదారు. బాల్నే. సర్వేషం, సభ్యులు. చింతల. నిరంజన్, బండారి. దామోదర్, రామగోని. సుధాకర్,నల్ల. మనోహర్ రెడ్డి, కొదాటి. వీరస్వామి వీరమనేని.వెంకటేశ్వర రావు, సింగిరికొండ. రవీందర్ గుప్త, రేమిడి కట్టయ్య, శ్రీరామ్ ఈస్వరయ్య తదితరులు పాల్గొన్నారు, కార్యక్రమంలో భాగంగా మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, అనంతరం ఉగాది పచ్చడి ప్రసాద వితరనతో కార్యక్రమం ముగిసింది

## ఇనుగుర్తి లో ఈద్-ఉల్-ఫితర్..



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి 31: మానుకోట జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో రంజాన్ మాసం చివరి రోజు సోమవారం ఈద్–ఉల్–ఫితర్ సందర్భంగా ఊరు చివరన గల ఈద్గా వద్ద ముస్లింలు భక్తిశ్రద్ధలతో ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా పరస్పరం ఆలింగనం చేసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం తమ పూర్వీకుల సమాధులకు పూలమాలలు వేసి, నివాళులర్పించి,దుఆలను చేశారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు ముస్లింలు పాల్గొన్నారు.

## కార్మిక నేత వెంకన్నా! అందుకో జోహార్లు..
## దశదిన ఖర్మలో ఆత్మీయుల నివాళి..



రూ. 25 వేలు,50 కె.జిల బియ్యం అందజేత. (తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి మార్చి 31: స్థానిక భవన నిర్మాణ కార్మిక సంఘం నేత,సిపిఎం ఇనుగుర్తి కార్యదర్శి, మున్నూరు కాపు సంఘం నాయకులు ఆవుల వెంకన్న ఇటీవల గుండెపోటుతో ఆకస్మిక అస్తమయంచున్నారు. వెంకన్న దశదినకర్మ పురస్కరించుకొని సోమవారం శ్రేయోభిలాషులు ఆత్మీయులు హాజరై నీ స్మృతులు మరువలేక పోతున్నాం..అంటూ గద్దగద స్వరంతో నివాళులర్పించారు. ఆవుల కుటుంబానికి కూటి కంటి మధు వేముల నాగయ్యలు 50 కిలోల బియ్యం అందజేశారు. వెంకన్న ఆత్మీయులుపింగిలి శ్రీను,కొణతం నరేందర్,ప్రభాకర్, సోమయ్య,రజిన్ బ్రదర్స్,ప్రవీణ్ సాయిలు,శ్రీరామ్ చందర్,మధు(పెద్ద),పద్మ,వెంకన్న,వీరన్న, రాజయ్య,రవీందర్, వీరన్న, శైలజ,అశోక్,యోగి,పెండెం వెంకన్న,రంగయ్య,ఎ.వీరన్న,అల్లపు రాములు, సోమయ్య,నారాయణ,నాగన్నలు రూ. 25,000 లు ఆర్థిక సహాయం అందజేశారు. కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఆవుల ఉప్పలయ్య, మట్టపల్లి అశోక్ వేముల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 'అల్లా'దయతో విజయవంతం కావాలి..
## కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు యాదవ రెడ్డి



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 31: దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన సంక్షేమ పథకాలు అల్లా దయతో విజయవంతం కావాలని కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు ఎదెల్ల యాదవ రెడ్డి ఆకాంక్షించారు. రంజాన్ పురస్కరించుకొని షేక్ యాకుబ్ పాషా ఆహ్వానం మేరకు బ్రాహ్మణ కొత్తపల్లికి, ముస్లింల పిలుపు మేరకు మదనతుర్తి కి వెళ్లి రంజాన్ వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాలలోకాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,సీనియర్ నాయకులు వలబోజు వెంకటేశ్వర్లు, పిట్టల మురళి,నలమాస రామచంద్రు,వెంకట్ రెడ్డి, ఓలాద్రి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖలో సుధాకర్ సేవలు మరువలేనివి: విద్యుత్ శాఖ డి ఈ పాపిరెడ్డి

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి,31తెలంగాణ పత్రిక: గత 30 సంవత్సరాలుగా విద్యుత్ శాఖలో పని చేస్తూ ఈ రోజు పదవి విరమణ పొందుతున్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం మొట్లపల్లి లైన్ ఇన్స్పెక్టర్ కొండేటి సుధాకర్ సేవలు మరువలేనివని భూపాలపల్లి విద్యుత్ శాఖ డి ఈ పాపి రెడ్డి అన్నారు. సోమవారం మొగుళ్ళ పల్లి విద్యుత్ ఉప కేంద్రంలో పదవి విరమణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఒడి దోడుకులు ఎదుర్కొని వృత్తి రీత్యా ప్రజల సేవలు అందించిన సుధాకర్ చేసిన కృషి ఎనలేనిదని ఉద్యోగంలో పదవి విరమణ సహజమని అన్నారు. ఆయన కలకాలం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం లైన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ దంపతులను శాలువాలు మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో, ఎడి సందీప్ పాటిల్ మొగుళ్లపల్లి ఇన్చార్జి ఏ ఈ సంజయ్ ఐ ఎన్ టి యు సి 327 భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కట్ల సదయ్య, జిల్లా నాయకులు నిమ్మల మల్లేశం, జక్కు రాజేందర్ టి ఆర్ వి కె ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ నాయక్, లైన్ మెన్ లు సత్యం, శ్రీనివాస్, అనిల్, ఏ ఎల్ ఎమ్ లు ఆర్టిజన్స్ కార్మికులు, అండ్ మ్యాన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# వీరభద్రవరం పీసా గ్రామసభను రద్దు చేయాలి
# వెంకటాపురం ఎంపీడీవో ను సస్పెండ్ చేయాలి
## తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం టీ బీ ఏ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామచంద్రరావు డిమాండ్

వెంకటాపురం( తెలంగాణ పత్రిక) మార్చి 31 తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామచంద్రరావు పత్రిక ప్రకటనను విడుదల చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ది 29 /03/2025 న ఉదయం ఎనిమిది గంటలకు అధికారులు వీరభద్రవరం లో గ్రామసభను ప్రారంభించగా శ్రీ కనకదుర్గ ట్రైబల్ ఇసుక క్వారీ మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ సభ్యులు సొసైటీకి ఎలిజిబిలిటీ లేదని డిసిఒ ఏకపక్షంగా వారికి సహకరిస్తూ శ్రీ కనకదుర్గ సొసైటీకి ఎలిజిబిలిటీ ఇవ్వలేదు అందువలన వారు సొసైటీని ఆడిట్ చేయించుకోవడం కొరకు కొంత సమయం ఇవ్వగలరని గ్రామసభను పోస్ట్ పోన్ చేయగలరని వినతి పత్రం సమర్పించి అభ్యర్థించారు అధికారులు గ్రామసభను వాయిదా వేశారు మళ్లీ సాయంత్రం ఏడు గంటలకు గ్రామ సభను నిర్వహించగా శ్రీ కనకదుర్గ గిరిజన ఇసుక సొసైటీ సభ్యులు వ్యతిరేకించే ధర్నాకు దిగారు

ఆయనప్పటికీ మండల ఎంపీడీవో గ్రామ సభను వాయిదా వేయకుండా శ్రీ ఆంజనేయ గిరిజన ఇసుక సొసైటీ వారికి ఏకపక్షంగా సహకరిస్తూ సాయంత్రం 7 గంటల నుండి 8:00 వరకు గ్రామ సభ నిబంధనలు ఉల్లంఘించి గ్రామసభ తీర్మానాన్ని నిర్వహించడం జరిగింది కోపద్రక్తులైన ఇరువర్గాల గిరిజన సొసైటీ సభ్యులు గ్రామస్తులు ఒకరి పైన ఒకరు దాడి చేసుకోవడం జరిగింది ఇదంతా అధికారుల సమక్షంలోనే జరిగినప్పటికీ అధికారులు ప్రేక్షక పాత్ర చూస్తూ ఉండిపోయారు దీనికి కారణం మంత్రి



సీతక్క మనిషిని చెప్పుకుంటూ ములుగు జిల్లా ప్రముఖ కాంగ్రెస్ నాయకులు హస్తం ఉందని ఆయన ఆరోపించారు అదే కాకుండా వెంకటాపురం మండలంలో పలు ఇసుక క్వారీలో కాంగ్రెస్ నాయకుల కబంధ హస్తాల్లో నడుస్తున్నాయని ఆయన ఆరోపించారు అందుకనే అధికారులు చర్యలు తీసుకోవడంలో వెనుకంజ వేస్తున్నారని ఆయన అన్నారు అధికార పార్టీ నాయకులకు ప్రభుత్వ అధికారులు గులాంగిరి చేస్తున్నారని ఆయన తక్షణమే వీరభద్రవరం పిసా గ్రామసభను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు సమావేశంలో టీవీఎస్ మండల అధ్యక్షుడు తాటి లక్ష్మణ్ కోరం ప్రసాద్ పూనెం మునేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చాట్ సర్కిట్‌తో మొక్కజొన్న చేను దగ్ధం
## - కరెంటు వాళ్లపై చర్యలు తీసుకొని నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలి - మాజీ సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి రవి



నర్సంపేట మార్చి 31 (తెలంగాణ పత్రిక) నెక్కొండ మండలం అలంకాని పేట కరెంటు షార్ట్ సర్క్యూట్ వలన చిన్నాల ఐలయ్య అనే రైతు మొక్కజొన్న పూర్తిగా కాళి దగ్ధమైంది తేదీ 29 3 2025 రోజున మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో అప్పటికప్పుడు సుడిగాలి రావడంతో అదే మొక్కజొన్న చేనుపై ఉన్న ఎల్ టి లైను త్రీఫేస్ లైను గాలికి తాకి మంటలు చెలరేగిన మంటలకు మొక్కజొన్న చేను మొత్తం ఖాళీ దగ్ధమైంది రైతు దాదాపు ఒక లక్ష 30 వేల వరకు నష్టం వాటిల్లింది ఇలా గ్రామంలో ఇంకా అనేకమైన చోట్ల రైతులకు ఇబ్బంది జరిగే విధంగా ఉన్నాయి కానీ కరెంటు డిపార్ట్మెంట్ వాళ్లకు ఎన్నిసార్లు చెప్పినా కూడా పట్టించుకోవడం లేదు గ్రామంలో చాలా నా దృష్టికి వచ్చినప్పుడు వారికి చెప్పిన కూడా వారు పట్టించుకోలేదు మరి ఇట్లా నష్టం పోయినప్పుడు మాత్రమే వాళ్లకు గుర్తొస్తుంటాయి కావున ఇట్టి విషయమై ప్రభుత్వం వెంటనే కరెంట్ వాళ్లపై చర్యలు తీసుకొని నష్టపోయిన రైతును ఆదుకోవాలని ఇంకా గ్రామంలో ఇలాంటి సంఘటనలు జరగకుండా రైతుల బావల వద్దకు వెళ్తున్న త్రీఫేస్ లైన్లు ఎంక్వయిర్లు చెక్ అప్ చేసి ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలని గ్రామస్తులు కోరడమైనది ఇట్లు మాజీ సర్పంచ్ మాదాసు రవి

## సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద

నర్సంపేట మార్చి31 (తెలంగాణ పత్రిక) వరంగల్ జిల్లానర్సంపేట మండలం గురిజాల గ్రామంలో సోమవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద తో కలిసి ప్రారంభించడ మైనది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం నిరుపేదలకు ఒక వరం అన్నారు. నియోజకవర్గంలో 2,59,148 మంది ప్రజలకు ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ పథకాన్ని ప్రారంభించడం వలనకేవలం నియోజక వర్గంలో నెలకు దాదాపు 9 కోట్ల 45 లక్షలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు కలిగిన బీపీఎల్ కుటుంబంలోని ప్రతి సభ్యునికి దొడ్డు బియ్యానికి బదులుసన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, ఈ పథకం ద్వారా అరులైన నిరుపేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సింది జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి,ఆర్డీవో ఉ



మారాణి,నర్సంపేట తహసిల్దార్ రాజేష్, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పాలాయి శ్రీనివాస్, టిపిసిసి సభ్యులు పెండ్యం రామానంద్, జిల్లా అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్రావు,కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు నిర్మాణం పై
# మంత్రి తుమ్మల వాస్తవాలు వెల్లడించాలి
### -ప్రాజెక్టు నిర్మానానికి తగిన నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తి చేయాలి. - నీళ్ళ కేటాయింపులో జిల్లాకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోం గోదావరికి గండి ఎందుకు పెట్టారు? సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు

కొత్తగూడెం టౌన్ మార్చి 31 ( తెలంగాణ పత్రిక):జిల్లా రైతాంగానికి సాగునీళ్ళు ఇవ్వకుండా తరలించే కుట్రలను సిపిఎం చూస్తూ ఊరుకోదనీ, జిల్లా రైతాంగానికి నీళ్ళు ఇచ్చిన తర్వాత నే ఇతర ప్రాంతాలకు తీసుకుని వెళ్ళాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సాగునీటి కోసం జిల్లా వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టిన సిపిఎం. సీతారామ ప్రాజెక్టు ద్వారాజిల్లారైతాంగానికిసాగునీళ్ళు ఇవ్వకుండా తరలించే కుట్రలను సిపిఎం చూస్తూ ఊరుకోదని , ప్రాజెక్టు నిర్మాణం పై మంత్రి తుమ్మల వాస్తవాలు ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. సోమవారంనాడుమంచికంటిభవన్ లో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పత్రికా విలేఖరులు, ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి తుమ్మల గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు తీసుకువచ్చానని గొప్పలు చెప్పుకుంటున్నారని దీంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగం లో తీవ్ర ఆందోళన నెలకొందని అన్నారు, సీతారామ ప్రాజెక్టు నిర్మాణం లో జరుగుతున్న వాస్తవాలు వెలికి తీయడం కోసం సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు జిల్లా నాయకత్వంతో కలిసి సీతారామ ప్రాజెక్టు నిర్మిస్తున్న కుమ్మరిగూడెం నుంచి జూలూరుపాడు వరకు ప్రాజెక్టు,పంప్ హౌస్ లు, కాల్వలు పరిశీలించామని తెలిపారు, ఈసందర్భంగా వెల్లడైన వాస్తవాలు 1.ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాలేదు,పని మద్యలోనే ఆగిపోయింది. రిజర్వాయర్ లేదు. 2.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గోదావరి నదికి గండికొట్టించి నీటిని సీతారామ కాలువకు మళ్ళించారు, 3.ఈ నీళ్ళు దుమ్ముగూడెం ఆనకట్ట వల్ల హెవీ వాటర్ ప్లాంట్, మిషన్ భగీరథ, సింగరేణి అవసరాల కోసం నిల్వ ఉన్నవి,గండి కొట్టడం వల్ల ఇప్పుడు పూర్తిగా అడుగంటి పోయాయి, తాగునీటికి కూడా కష్టాలు వస్తాయి. 4.ముఖ్యమంత్రిని తీసుకువచ్చి హడావుడిగా ప్రారంబించింది పంప్ హౌస్ లు మాత్రమే. 5.గోదావరి జలాలు భద్రాద్రి



కొత్తగూడెం జిల్లా రైతాంగానికి ఇవ్వడానికి ఎటువంటి పనులు చేపట్టలేదు, భద్రాచలం, పినపాక, కొత్తగూడెం, ఇల్లందు నియోజకవర్గాలకు నీళ్ళు రాకుండా కుట్ర చేసి డిజైన్ మార్చారు, 6.ఉమ్మడి ఖమ్మం జిల్లాకు కాకుండా గోదావరి జలాలు ఆంద్ర ప్రాంతానికి తరలించే కుట్ర దాగి ఉందని అన్నారు. 7.నిర్వాసితులకు నష్టపరిహారం పునరావాసం పెండింగ్లో ఉన్నాయి. 8.జూలూరుపాడు వినోబా నగర్ నుంచి సాగర్ కాలువకు నీటిని అక్రమంగా మల్లించడం కోసం హడావుడిగా కాలువలు తవ్వారు, ఈ విషయాలు మేము గుర్తించామని ఆయన తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన నిధులు పెంచి ప్రాజెక్టు నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఉన్న చెరువులకు పిల్ల కాల్వల ద్వారా అనుసంధానం చేస్తూ సాగు నీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు,పాత డిజైన్ ప్రకారం రోళ్ళపాడు కునీళ్ళు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు, ఏప్రిల్ 12 న కొత్తగూడెం లో జిల్లా సదస్సు నిర్వహిస్తున్నామని, జిల్లా రైతాంగం మొత్తం కదిలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్త ఉద్యమానికి సిపిఎం శ్రీకారం చుట్టిందని తెలిపారు,ఈ ప్రెస్ మీట్ లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్ అభినందించిన డిపో మేనేజర్




నర్సంపేట మార్చి 31. (తెలంగాణ పత్రిక) నర్సంపేటTSO7. 4031 నెంబర్ గల ఎక్స్ ప్రెస్ బస్సు నర్సంపేట హనుమకొండ డ్యూటీ చేయుచుండగా నర్సంపేట లో ఒక వ్యక్తి కొయ్యల ప్రవీణ్, గ్రామం బానోజిపేట నర్సంపేటలో బస్సు ఎక్కివరంగల్లో దిగి వెళ్ళిపోయాడుతన సెల్ ఫోను బస్సులోనే మరిచిపోయాడు. దాని విలువ 20 వేల విలువగల సెల్ ఫోన్ కవర్ వెనుక500.రూపాయలు నోటు ఉన్నది ఇట్టి సెల్ ఫోను వెనక సీటు క్రింద పడిపోయి ఉన్నది దానిని గమనించిన కండక్టర్లిలి ఓరుగంటి కొమ్మాలు డ్రైవర్ జిఎస్ పాణి నిజాయితీగా బస్టాండ్ కంట్రోలర్ శ్రీనివాస్ బస్టాండ్ లో డ్యూటీ చేస్తున్నవీరన్న హెడ్ కానిస్టేబుల్ సమక్షంలో సదరు వ్యక్తికి అందజేయడం జరిగింది. నిజాయితీ చాటుకున్న కండక్టర్, డ్రైవర్ లను డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ అభినందించారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు
## తెలంగాణ పత్రిక ఆర్ సి,రిపోర్టర్. నియోజకవర్గ ఇన్చార్జ్. కొప్పుల రమేష్ మహారాజ్



కొత్తగూడెం ఆర్ సి మార్చి 31 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్త గూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గం లోని. రంజాన్ పర్వదిన పురస్కరించుకొని. నియోజవర్గ ప్రజలంతా అల్లా దయవల్ల. సుభిక్షంగా ఉండాలని. ఆయురారోగ్యాలతో. చల్లగా చూడాలని. రంజాన్ సందర్భంగా. ఆ దేవాది దేవుని వేడుకున్న. కొప్పుల రమేష్ మహారాజ్. మాట్లాడుతూ. రంజాన్ పండుగ ముస్లీం మతస్థులకు అతిపెద్ద పండుగ. నెలవంక దర్శనంతో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు. (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. స్టాఫ్ రిపోర్టర్. రాపోలు. రాఘవులు. శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో ముస్లింలు కఠోర ఉపవాస దీక్షలు, ప్రార్ధనలు, క్రమశిక్షణ పాటిస్తారని ఆయన గుర్తు చేశారు. రంజాన్ మాసం ఆదర్శవంతమైన జీవనానికి ప్రేరణ ఇస్తుందని కొప్పుల రమేష్ మహారాజ్.అన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ మాస వేడుకలను సుఖసంతోషాలతో నిర్వహించుకోవాలని ఆయన కోరారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జారే



దమ్మపేట తెలంగాణ పత్రిక మార్చి 31 దమ్మపేట మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన మొండివర్రె గ్రామపంచాయతీలో ముమ్మరంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందించే ఐదు లక్షల రూపాయలను పూర్తిగా సద్వినియోగం చేసుకుని నాణ్యతలో రాజీ పడకుండా లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను పూర్తిచేయాలని ఆదేశించారు అనంతరం పవిత్ర రంజాన్ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మొండివర్రె గ్రామ శాఖ అధ్యక్షులు సాకీర్ పాషా ఇంట్లో నిర్వహించిన రంజాన్ వేడుకలలో పాల్గొన్నారు అదే గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్ గ్రామ శాఖ అధ్యక్షులు సాకీర్ పాషా గ్రామశాఖ పాలకవర్గ సభ్యులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## మద్దిశెట్టిని అభినందించిన సూర్యాఘర్ యోజన పథకం టీం

సత్తుపల్లి, మార్చి 31, తెలంగాణ పత్రికభద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సరోజనాపురం గ్రామంలో భారతీయ జనతా పార్టీ మజ్దూర్ సెల్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు ప్రపంచ సాంస్కృతిక పర్యావరణ పరిరక్షణ కమిషన్ కోఆర్డినేటర్ గా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రధానమంత్రి సూర్యాఘర్ యువజన పథకం టీం సభ్యులైన ఎస్ సుజాత, ఆదినారాయణ, గోపిరాజు, రాజా తదితరులు సోమవారం మద్దిశెట్టిని పుష్పగుచ్ఛంతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.



## ముస్లిం సోదరులకి. రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన. కొత్తగూడెం. పట్టణ మైనార్టీ నాయకులు వైస్ ప్రెసిడెంట్ ఎండి. అక్బర్. మరియు టీపీసీసీ సభ్యులు నాగాచీతరములు.



కొత్తగూడెం ఆర్ సి మార్చి 31 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని. ఈద్గా దగ్గర. ముస్లిం. మరియు మైనార్టీ. నియోజకవర్గ ప్రజలకు. రంజాన్. శుభాకాంక్షలు తెలియజేసిన. కొత్తగూడెం డిఎస్పి ఏఆర్ రెహమాన్. మరియు టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు. కాంగ్రెస్ పార్టీ పట్టణ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్. ఎండి అక్బరుద్దీన్. మైనార్టీ రాష్ట్ర నాయకులు నయం కురేసి. తదితరులు కలిసి. రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు.

## సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ కి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన.పోలేబోయిన శ్రీవాణితిరుపతయ్య మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



కొత్తగూడెం ఆర్ సి మార్చి 31 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కేంద్రంలో రంజాన్ పండుగ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్. ఆహ్వానం మేరకు వారి స్వగ్రాహానికి వెళ్లి రంజాన్ పర్వదిన సందర్భంగా ఏర్పాటు చేసిన విందులో పాల్గొని వారికి మరియు వారి కుటుంబ సభ్యులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన పినపాక నియోజకవర్గ మహిళా నాయకురాలు పోలేబోయిన శ్రీవాణి , మాజీ సర్పంచ్ పోలేబోయిన తిరుపతయ్య , మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు,మండల యువజన అధ్యక్షులు కునుసోత్ సాగర్ ,మండల నాయకులు భూక్య అర్జున , బరపటి వెంకన్న , దొంతు మల్లయ్య , వగలబోయిన శ్రీను , కరకపల్లి నాగేష్ , గాంధర్ల రామనాథం , దుర్గం కన్నయ్య , జిమ్మిడి నవీన్, తదితరులు. పాల్గొన్నారు.

## వందల్లో కార్మికులు.. విధుల్లో కనిపించరు

కరీంనగర్ :నగరంలోని టెలిఫోన్ క్వార్టర్స్ రోడ్డు, సప్తగిరికాలనీ ప్రాంతాల్లో రహదారులు శుభ్రంగా ఉండటంలేదు. ఎక్కడి చెత్త అక్కడే ఉంటుంది. ఫిర్యాదు చేస్తే తప్ప కార్మికులు కనిపించడం లేదు. గణేశ్‌నగర్ బైపాసు రోడ్డుకు ఇరువైపులా కొద్ది రోజులుగా ఊడవటం లేదు. ఎక్కడ పడితే అక్కడ చెత్త కుప్పలు కనిపిస్తున్నాయి. గతంలో మాదిరిగా శుభ్రతను పట్టించుకోవడం లేదు. కూడళ్ల చుట్టూ చెత్తా చెదారం లేకుండా శుభ్రంగా ఉంచేవారు. ఎప్పటికప్పుడు పిచ్చి మొక్కలు తొలగించేవారు. ప్రస్తుతం హరితహారం కార్మికులు తొలగించకపోగా, డివిజన్ కార్మికులు సైతం ఆవైపు చూడటం లేదు. పై ఉదాహరణలు చాలు కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య పనుల నిర్వహణ గాడి తప్పుతుంది అనడానికి. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అవార్డులు, ర్యాంకులు సాధించిన నగరంలో.. కొద్ది నెలలుగా అపరిశుభ్రత ఎక్కడ పడితే అక్కడ దర్శనమిస్తోంది. పండగల సమయంలో అయితే రహదారులు అధ్వానంగా మారుతున్నాయి. నగరంలో పారిశుద్ధ్య కార్మికులు డివిజన్‌కు కనీసం 10 నుంచి 12 మంది పని చేయాల్సి ఉంటుంది. ఈ లెక్కన పరిశీలిస్తే ఒక్కోచోట 8 మంది కూడా క్షేత్రస్థాయిలో ఉండటం లేదు. కొందరు ప్రజాప్రతినిధులు, అధికారుల ఇళ్లలో పనిచేస్తుండగా, మరికొందరు డివిజన్‌లలో ప్రైవేటు పనులలో నిమగ్నమవుతున్నారు. గాంధీరోడ్డులో రాత్రిపూట పనిచేసే కార్మికులే లేరు. డ్రైవర్లు, లోడర్లు లేకపోవడంతో రోజంతా పనిచేసేవారితోనే చెత్తను ఎత్తిస్తున్నారు. భూగర్భ డ్రైనేజీలు ఉన్నచోట పూడికతీసే కార్మికులు కనిపించడంలేదు. అటకెక్కిన పర్యవేక్షణ నగరంలో పారిశుద్ధ్య విభాగానికి పర్యవేక్షకులు లేకపోవడంతో ఇన్‌ఛార్జిలతో నెట్టుకొస్తున్నారు. దీంతో పనులలో నిర్లక్ష్యం కనిపిస్తోంది. రోజూ ఉదయం, మధ్యాహ్నం తనిఖీలు లేకపోవడంతో పనులు సక్రమంగా జరగడం లేదనే ఫిర్యాదులు అధికమయ్యాయి. డివిజన్‌లలో రహదారులకు ఇరువైపులా శుభ్రంగా ఊడవటం, ప్రతీ వీధిలోని బహిరంగ మురుగునీటి కాలువల్లో పూడిక తొలగించడం, ప్రభుత్వ కార్యాలయాల దగ్గర పిచ్చిమొక్కలు లేకుండా చూడటంవంటి పనులు చేయాల్సి ఉండగా పట్టించుకోవడంలేదు. నగరపాలిక పనులు చేయకుండా కార్మికులను ప్రైవేటు ప్లాట్ల వద్ద శుభ్రం చేసేందుకు, అక్కడున్న చెత్తను తరలించేందుకు ట్రాక్టర్లను వినియోగిస్తుండటంతో దీని ప్రభావం పారిశుద్ధ్య పనులపై పడుతోంది. ప్రైవేటు ప్లాట్లకు జరిమానా వేసి శుభ్రం చేయాల్సి ఉండగా ఎక్కడ కూడా అలా జరగడంలేదు. డివిజన్‌లలోని అంతర్గత వీధులలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరిగేలా జవాన్లతో పర్యవేక్షణ పెంచడం జరుగుతుంది. తనిఖీల సందర్భంగా నిర్లక్ష్యం కనిపిస్తే చర్యలు తీసుకుంటాం.

## అత్యంత భక్తి శ్రద్ధలతో రంజాన్ పర్వదిన వేడుకలు



వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రతినిధి,తెలంగాణ పత్రిక31చిన్నంబావి మండలంలోని వివిధ గ్రామాలలో రంజాన్ పర్వదిన వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.గ్రామాల్లో గల ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనా కార్యక్రమాలు చేపట్టారు.రంజాన్ పండుగ అనేది మానవాళికి హితాన్ని భోదిస్తుందని ముస్లిం లు చాంద్రమాన కాలెండర్ ను అనుసరిస్తారని తొమ్మిదో నెలనే రమాదాన్ అని అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు.రంజాన్ పండుగకు మరో పేరు ఈద్ ఉల్ ఫిత్ర అని కూడా పిలుస్తారు.మండలంలోని అన్ని గ్రామాల్లో ముస్లిం సోదరులు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.మండలంలోని కొప్పునూర్ గ్రామంలో గల ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేపట్టి ఒకరినొకరు పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో మజీద్ కమిటీ చైర్మన్లు,మౌలాలు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా పాత పాల్వంచలో ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన ముస్లింల ఉపవాస దీక్షలు ఆత్మగౌరాన్ని పెంచుతాయి

### రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్, మాజీ చైర్మన్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి మార్చి 31 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.రంజాన్ పర్వదినం సందర్భంగా పాత పాల్వంచలోని ఈద్గా వద్ద, మజీద్ లలో రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్.మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు. ముస్లిం సోదరులను కలుసుకొని రంజాన్ ఈద్ ముబారక్ తెలిపారు. ముస్లింల ఇంటికివెళ్ళి వారి ఆతిధ్యాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ ముస్లింలు ఒక నెల రోజులు కఠినమైన ఉపవాస దీక్షలు ఎంతో నిష్ఠతో చేస్తారన్నారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పర్వదినం అందరిలో సోదరభావం పెంపొందించాలని,కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమాల్లో,కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య, కోండం వెంకన్న, ఎస్ వి ఆర్ కె. ఆచార్యులు, పైడిపల్లి మహేష్, బాలినేని నాగేశ్వరరావు, కాపర్తి వెంకటాచారి, బొశెట్టి సాంబయ్య, వాసుమల్ల సుందర్ రావు, పాకలపాటి రోశయ్య చౌదరి, ముస్లిం మైనారిటీ నాయకులు. తదితరులుహొపాల్గొన్నారు.

## ఏజెన్సీ చట్టాలు తుంగలో తొక్కుతున్న పాలక ప్రభుత్వాలు

### బీ ఎస్ పీ పార్టీ జిల్లా అధ్యక్షులు శివకుమార్



దుమ్ముగూడెం మార్చి 31 (తెలంగాణ పత్రిక) దుమ్ముగూడెం మండల పరిధిలో ఉన్న రేగుబల్లి గ్రామంలో బీ ఎస్ పీ పార్టీ మండల కమిటీ సమావేశం పార్టీ ఇన్చార్జి కొప్పుల నారాయణ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల వెంకటాపురం, వాజేడు మండలాలలో ఏజెన్సీ చట్టాలు తుంగలో తొక్కబడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా పాలిస్తున్నటువంటి పాలక ప్రభుత్వాలు 5వ షెడ్యూల్ తద్వారా చేయబడిన 1/70 ఎల్ టి ఆర్, పిసా, చట్టాలను అమలు చేయకుండా ఇష్టానుసారంగా ప్రైవేటు వ్యక్తులకు భూములు దారా దత్తం చేస్తూ ఆధిపత్య వర్గాల వ్యాపారస్తులకు అవకాశాలు కల్పిస్తూ అనుకూలంగా ఉంటూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నాయన్నారు. బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి రాగానే 5వ షెడ్యూల్ పూర్తిస్థాయిలో అమలుపరిచిన సంపద, భూమి, పరిశ్రమ, ఉద్యోగాలపై పూర్తిస్థాయిలో జనాభా ప్రాతిపదికన ఆదివాసులకు అవకాశం కల్పించి వారిని స్వయంపాలన దిశగా బిఎస్పి నడిపిస్తుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ చరణ్, పార్టీ భద్రచలం నియోజకవర్గం ఇన్చార్జి గుర్రాల దుర్గాభవాని, భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులు కుమ్మరి రామ్, భద్రాచలం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, నియోజకవర్గ కోశాధికారి కొప్పుల నారాయణ, దుమ్ముగూడెం మండల అధ్యక్షులు తుర్రం రాజు, ఉపాధ్యక్షులు జక్కా వెంకట్, ప్రధాన కార్యదర్శి కొండ ప్రవీణ్, కోశాధికారి ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ కొలువు.. స్పందన కరవు!



ఖమ్మం :దుబాయ్‌లో డెలివరీ బాయ్స్‌గా పని చేయాలనుకునే ద్విచక్ర వాహన చోదకులు(బైక్ రైడర్ల)కు చాలా డిమాండ్ ఉంది. పదో తరగతి విద్యార్హత, మూడేళ్ల డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్టు ఉన్న 21 నుంచి 40 ఏళ్లలోపు వారు అర్హులు. ఖమ్మం జిల్లాలో ఆసక్తి ఉన్న వారి కోసం ఉపాధి కల్పన శాఖ గురువారం ఖమ్మం మోడల్ కెరీర్ సెంటర్లో దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం నిర్వహించింది. ఆశావహులు వచ్చినప్పటికీ వీరిలో 9 మందికి మాత్రమే పాస్‌పోర్టులున్నాయి. ఇందులోనూ తుది పరిశీలన వరకు ఎందరు మిగులు తారో వేచి చూడాలి. ప్రభుత్వం టామ్‌కామ్ సంస్థ ద్వారా విదేశాల్లో కొలువులను వెతికి, ఇక్కడి నుంచి వెళ్లేవారికోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. పూర్తి ప్రభుత్వ భద్రత, భరోసాతో అభ్యర్థులను విదేశీ కొలువులకు పంపుతున్నారు. బైక్ రైడర్లు జిల్లాలో చాలామంది ఉన్నారు. ఆహార డెలివరీ సంస్థల్లో వందల మంది పని చేస్తున్నారు. ముందుగా అవగాహన కల్పించి ఉంటే విదేశీ కొలువులకు వచ్చే వారి సంఖ్య పెరిగేదనే చర్చ ఉంది. వచ్చిన అభ్యర్థుల్లో చాలామంది విదేశాల్లో ఇలాంటి అవకాశాలు ఉన్నాయని ముందస్తు సమాచారం ఉంటే అందుకు తగిన విధంగా అన్ని సమకూర్చుకునేవాళ్లమని చెప్పారు. అన్ని అర్హతలు ఉన్నాయి. ఇప్పటికిప్పుడు పాస్‌పోర్టు కావాలంటే రాదు కదా? అని వచ్చిన వారిలో కొందరు నిరాశ వ్యక్తం చేశారు. టామ్‌కామ్ సంస్థ విదేశాల్లో కొలువులు చూపిస్తోందని అంటున్నారు. అందుకు తగిన సమాచారం ఇక్కడ స్థానిక కార్యాలయంలో ఉండటం లేదని, మొత్తం హైదరాబాదులోనే.. ఇక్కడేమీ లేదని చెబుతుంటే కనీస సమాచారం మాకు అందేదెప్పుడని ఒకరిద్దరు ఆవేదన చెందారు. దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని జిల్లా ఉపాధి కల్పన అధికారి మాధవి పర్యవేక్షించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జంగ బీచూపల్లి యాదవ్

వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రతినిధి,తెలంగాణ పత్రిక31చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామానికి చెందిన మేస్త్రీ వెంకటస్వామి కొన్ని రోజుల క్రిందట అనారోగ్యంతో కన్ను మూయడం జరిగింది.అయితే ఖర్చుల నిమ్మితం ఇట్టి విషయమై మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశానుసారం చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బీచుపల్లి యాదవ్ ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్,విష్ణు తదితరులు బాధిత కుటుంబానికి అందచేశారు..

## మెరుగైన వైద్యం కోసం ఎల్ఓసి ని అందజేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా.జిల్లెల చిన్నారెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చ్ 31 తెలంగాణ పత్రిక: శ్రీరంగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కే రంగస్వామి అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. అతని కి మెరుగైన వైద్యం కోసం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రెండు లక్షల ఎల్ఓసి కాంగ్రెస్ నాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంచందర్, గ్రామ వైస్ ప్రెసిడెంట్ రామరాజు, మాజీ వార్డ్ మెంబర్ మద్దిలేటి కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ , వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం సూపర్ బజార్ సెంటర్లో ముస్లిం సోదరులకు సేమియా పంపిణీ

- అలాయి భళాయి కార్యక్రమం నిర్వహించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.- ముఖ్య అతిథిగా హాజరైనా. సేమియా పంపిణీ చేసిన కోనేరు పూర్ణచంద్రరావు. మరియు వై. శ్రీనివాస్ రెడ్డి





కొత్తగూడెం ఆర్ సి మార్చ్ 31 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని. సూపర్ బజార్ సెంటర్ నందు. రంజాన్ పర్వదినాని పురస్కరించుకొని. ముస్లిం సోదరులకు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ పొంగులేటి అన్న, మరియు పార్లమెంటు సభ్యులు శ్రీ రామసహాయం రఘురాం రెడ్డి. ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్తగూడెం సూపర్ బజార్ 3 టౌన్ సెంటర్లో.. ముస్లిం సోదరులకు సేమియా పంపిణీ తో పాటుగా అలాయి బలాయి కార్యక్రమం నిర్వహించి శుభాకాంక్షలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో. వై. శ్రీనివాస్ రెడ్డి ఆళ్ల మురళి. ఎండి మజీద్. సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్. జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవి ప్రసన్న. చిమ్మటి. వెంకటేశ్వర్లు మండే వీర హనుమంతరావు. తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ నాయకులు

పెబ్బేరు మండల్ మార్చ్ 31 తెలంగాణ పత్రిక: ముస్లింల పవిత్ర రంజాన్ నెల రోజులుగా వారు ఉపవాసాలు ఉండి నేడు పండుగగా జరుపుకుంటున్న రంజాన్ ముస్లిం సోదరులకు మండల కాంగ్రెస్ నాయకులుశుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లింల పవిత్ర రంజాన్ పండగ సందర్భంగా పెబ్బేరు మున్సిపాలిటీలో ఈద్గ దగ్గర ప్రార్థన నిర్వహించిన అనంతరం, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా తమ కుటుంబాలు అన్ని విధాలుగా బాగుండాలని ఆశభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు వెంకట్ రాములు మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్, రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేసాగర్, రంజిత్ కుమార్, రాములు యాదవ్, వినయ్, జగదీశ్వర్ రెడ్డి, నరసింహ ఆశన్న, సునీల్ కుమార్, నరేందర్, శివసాయి, అంజి డైరెక్టర్, రాములు, రణధీర్ రెడ్డి, మోతి రాములు, తదితరులు పాల్గొన్నారు



## వనవాసీకి వితరణలో కీలక పాత్రలో చర్ల జవ్వాది కుటుంబాలే

### వనవాసీ విద్యార్దులకు 30 ట్రంకు పెట్టెలను వితరణ-వనవాసీ గౌరవ సలహాదారు బీవీఎస్ఎల్



చర్ల మార్చి 31 ( తెలంగాణ పత్రిక ) : మండల కేంద్రంలో ఉన్న జవ్వాది కుటుంబం సేవా కార్యక్రమాలలో ముందుంటూ పేదలకు సహకారం అందించడం అభినందనీయం మని, విశ్రాంత ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు, వనవాసీ కళ్యాణ పరిషత్ గౌరవ సలహాదారులు బీవీఎస్ఎల్ నర్సింహారావు అన్నారు. ఉగాది పర్వదినం పురస్కరించుకొని జవ్వాది కుటుంబ సభ్యులు హైదరాబాద్ లో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్న జవ్వాది ప్రశాంత్, అతని స్నేహితులు కడారి ముని యుగందర్, త్రిపురాన నాగరాజు, బొడ్డుచర్ల శ్రీనివాస కార్తీక్, వల్లోజు బాగ్యయ్య, సూరి ఆదిత్య కుమార్ ల సహకారంతో వనవాసీ విద్యార్దులకు 30 ట్రంకు పెట్టెలను వితరణ చేసారు. ఈ సందర్భంగా వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బీవీఎస్ఎల్ మాట్లాడుతూ వనవాసీ కళ్యాణ పరిషత్ అనుసరిస్తున్న ధర్మం, సేవాకార్యక్రమాల పట్ల ఆకర్షితులై అనేక వితరణ లను అందచేస్తూ సంస్ధలో కీలక భూమిక పోషించడం గర్వకారణమ న్నారు. గిరిజన పేద విద్యార్థులపై అభిమానంతో ఆ కుటుంబం ఇప్పటికే రూ 30 లక్షల భూమిని వితరణగా అందించడంతో పాటు బియ్యం, పరుపులు, పాదరక్షలు, భోజన ఏర్పాట్లు చేసిన విషయాన్ని గుర్తుచేసారు. గోదావరి వరదల సమయంలోనూ వరద బాధిత కుటుంబాలకు రూ 80 వేల విలువచేసే వంట పాత్రలను అందజేసారని, అనేక మంది పేద విద్యార్దులకు, క్రీడాకారులకు ఆర్ధిక సహాయం అందించిన వీరిని ఆదర్శంగా తీసుకొని పలువురు ముందుకు వచ్చి సంస్దకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు. ఇటువంటి అనేక మంది దాతల సహకారంతో తెలంగాణా రాష్ట్రంలోని అన్ని వనవాసీ విద్యార్ధి నిలయాల కంటే చర్లలోని వనవాసీ విద్యార్ధి నిలయం స్వయం ప్రతిపత్తితో నడుస్తుందన్నారు. ప్రభుత్వ ఉపాద్యాయులు, జవ్వాది కుటుంబ సభ్యుడు నరేంద్రబాబు మాట్లాడుతూ విద్యపై తమకు గల మక్కువతో ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. చదువుకొని అభివృద్దిలోకి వస్తే మీకుటుంబాలు ఆర్దికంగా నిలదొక్కుకుంటాయని అన్నారు. ప్రతి విద్యార్ధి చదువుపై దృష్టి సారించి ఉన్నత స్దితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాల ద్వారావీరు ఆదివాసీ విద్యార్దులకు సహకారమందించడం హర్షనీయమ న్నారు. వనవాసీ సంస్దకు ప్రభుత్వం నుండి కాని కార్పోరేట్ శక్తుల నుండి కాని నిదులు రావని స్పష్టం చేసారు. సంస్ద దాతల సహకారం తో స్వయం ప్రతిపత్తితో నడుస్తుందన్నారు. పేద విద్యార్దల ఉన్నతికి మరింత మంది దాతలు ముందుకురావాలని పిలుపునిచ్చారు. వనవాసీ చర్ల మండల కార్యదర్శి మల్లాది సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దాతలు అందచేదిన వితరణలను సద్వినియోగ పరుచుకొని ప్రతి ఒక్కరూ శ్రద్దగా చదివి ఉన్నత స్దితికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జవ్వాది కుటుంబ సభ్యులు జవ్వాది మురళీకృష్ణ, జవ్వాది శ్రీనివా సరావు, పామర్తి కౌషిక్, నిలయ కమిటీ సభ్యులు గోగికార్ రాంలక్ష్మణ్, వేములపల్లి ప్రవీణ్ బాబు, గొంది ప్రసన్న, పోలిన రమాదేవి, పాశికంటి శ్రీదేవి, శివరాజుల కిషోర్, రాజేష్ కుమార్ పాల్గొన్నారు.

# విద్యార్థులపై లాఠీచార్జిని, క్యాంపస్ భూములను లాక్కోవడాన్ని ఖండిస్తున్నాం.!!

**- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన లో విద్యార్థులను అరెస్టు చేయడం దౌర్జన్యం......**

**- పీ.డీ.ఎస్.యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్.....**



తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం:ప్రజా పాలన పేరుతో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని వాగ్దానం చేసి ఏడో గ్యారెంటీగా తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని నిలబెడతామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నది. దీనిలో భాగంగానే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విలువైన భూములను రేవంత్ ప్రభుత్వం బలవంతంగా తీసుకుంటుంది. ఇది ముమ్మాటికి అప్ప ప్రజాస్వామికమైన చర్య. విశ్వవిద్యాలయాల అభివృద్ధి కోసం విద్యార్థులకు సరైన వసతులు, పరిశోధన కేంద్రాల కోసం వినియోగించుకోవాల్సిన 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూములను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల పేరుతో, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెబుతూ యూనివర్సిటీ భూములను బడా కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేయడం కోసం పూనుకుంది. దీన్ని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యు) ఖమ్మం జిల్లా కమిటీ. తీవ్రంగా ఖండిస్తుంది ఈ చర్య వల్ల భవిష్యత్ లో క్యాంపస్ లో చదివే విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందనీ గత కొంతకాలంగా విద్యార్థులు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయినప్పటికీని ప్రభుత్వం నియంత్రత్వ ధోరణితో పోలీసుల సహకారంతో యూనివర్సిటీలోకి అక్రమంగా చొరబడి జెసిబి లను తీసుకొచ్చి క్యాంపస్ కి సంబంధం లేని పనులు ప్రారంభిస్తున్న సందర్భంగా యూనివర్సిటీ భూముల వేలంకు వ్యతిరేకంగా ఆదివారం విద్యార్థులు,విద్యార్థి సంఘాల నాయకుల ఆధ్వర్యంలో వారి క్యాంపస్ భూముల సంరక్షణకై శాంతియుతంగా జెసిబి లను అడ్డుకుంటూ ఆందోళన నిర్వహించారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి విద్యార్థులపై లాఠీచార్జిని ప్రయోగించారు ,హాస్టల్ గదిల్లోకి అక్రమంగా ప్రవేశించి విద్యార్థినీ,విద్యార్థులతో దుర్భాషలాడుతూ అత్యంత పాషవికంగా నెట్టుకుంటూ భయానక వాతావరణన్ని సృష్టించి అరెస్టు చేశారు. అరెస్టు చేసిన విద్యార్థులందరినీ తక్షణమే విడుదల చేయాలని పీ.డీ.ఎస్.యూ ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. తక్షణమే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రజాస్వామిక వాతావరణాన్ని నెలకొల్పేలా మరియు యూనివర్సిటీలో మొహరించిన పోలీసు బలగాలను వెనక్కి పంపాలని,రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న భూములను వెంటనే హైదరాబాద్ సెంటర్ యూనివర్సిటీ పేరుతో రిజిస్ట్రేషన్ చేసి విద్యార్థులకు ఇవ్వాలని, లాఠీచార్జ్ చేసిన పోలీసులపై కేసు నమోదు చేయాలి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. లేని పక్షాన భవిష్యత్తులో పెద్ద ఎత్తున విద్యార్థి ఉ ద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాము.

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విరమించుకోవాలి

**హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల అక్రమ అరెస్టులు సిగ్గుచేటు అరెస్టు చేసిన విద్యార్థి నాయకులను విడుదల చేయాలి: టీజీఎస్ భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శ్రీనివాస్**



తెలంగాణ పత్రిక మార్చి 31( తెలంగాణ పత్రిక)హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలంకు వ్యతిరేకంగా ఆదివారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూముల వేలాన్ని నిలిపివేయాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులు జేసిబిని అడ్డుకుంటూ విద్యార్థులు చేస్తున్న ఆందోళన చేస్తున్న విద్యార్థులను అక్రమ అరెస్టులు చేయటం హేయమైన చర్య అని అరెస్టు చేసిన విద్యార్థి నాయకులను తక్షణ విడుదల చేయాలని టీజీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శ్రీనివాస్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆక్రమించుకొని వేలం వేసినందుకు సిద్ధమైంది కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుబడిదారుల దాహం తీర్చేందుకే భూముల అమ్మకానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు అడుగులే వేసింది. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం భూమిని ఎర్రగా చూపి ప్రభుత్వ ఆస్తులను ప్రవేట్ వ్యక్తులకు తాకట్టు పెట్టే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు. యూనివర్సిటీల అభివృద్ధికి కృషి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఏకంగా భూములనే కొల్లగొట్టేందుకు సిద్ధమైతే భవిష్యత్తులో యూనివర్సిటీలో ఉనికి ప్రమాదకరంగా మారుతుందని అన్నారు. ప్రభుత్వాల నుండి ఎదురై ప్రమాదకర పరిస్థితులను గమనించి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు భవిష్యత్తులో ప్రయోగశాలకు అవసరమైన భూములు చేజారి పోతే భవిష్యత్ తరాల విద్యార్థులకు యూనివర్సిటీకి ఉనికిని ప్రమాదమని న్యాయబద్ధంగా భూముల రక్షణ కోసం పోరాటాన్ని కొనసాగిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల గొంతు నొక్కి అక్రమ అరెస్టులకు పాల్పడుతుంది. కెసిఆర్ ను తరిపించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుంది. ఇలాంటి నియంత్రత్వ విధానాలను కొనసాగించి విద్యార్థులని అని కూడా చూడకుండా పోలీసులతో దుశ్చర్యాలు లను కొనసాగిస్తుంది. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల అక్రమ అరెస్టులను తెలంగాణ గిరిజన సమైక్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి తీవ్రంగా ఖండిస్తుంది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నుండి పోలీసులను వెనుకకు వచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. భూముల అమ్మకాన్ని విరమించుకోవాలి. లేని పక్షంలో ఉద్యమాలను మరింత ఉ ధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని టి జి ఎస్ నేత భూక్య శ్రీనివాస్ హెచ్చరిస్తున్నామని అన్నారు.

# డి ఎస్పీ అబ్దుల్ రెహమాన్ కు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన పసుపులేటి



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 31 మార్చ్ ( తెలంగాణ పత్రిక)ఈరోజు రంజాన్ పండగ సందర్భంగా కొత్తగూడెం డిఎస్పీ ఆయన ఏఆర్ రెహమాన్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ. కొత్తగూడెం మరియు పరిసర ప్రాంత ప్రజలు సుఖశాంతులతో మరియు శాంతిభద్రలతో ఉంటున్నారంటే దానికి కారణం డిఎస్పీ రెహమాన్ అని కొనియాడారు. అలాగే రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు జరుపుల ఉపేందర్. మరియు మోహన్ నాయక్. లక్ష్మీదేవిపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జల్లారపు ఈశ్వర్ ఓబీసీ జిల్లా కార్యదర్శి పార్టీ మెట్టు సైదుబాబు.ఎన్ఏస్యూఐ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ తలారి మధు. పవన్. సాయి తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు

**- మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, మెచ్చా నాగేశ్వరరావు లతో కలసి పలు కార్యక్రమాలకు హాజరైన మాజీ ఎంపీ నామ**



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చ్ 31): సోమవారం నాడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పర్యటించారు. అందులో భాగంగా అశ్వారావుపేట, సత్తుపల్లి నియోజకవర్గాల్లో జరిగిన పలు కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, మెచ్చా నాగేశ్వరరావు లతో కలసి పాల్గొన్నారు. ముందుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం సూరంపాలెం గ్రామం లో జరిగిన మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు సోదరుడు రమేష్ దశదిన కర్మ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తో కలసి పాల్గొని రమేష్ చిత్రపటానికి పూలు వేసి నివాళ్లు అర్పించి మోరంపూడి అప్పారావు తో పాటుగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం సత్తుపల్లి నియోజకవర్గం, సత్తుపల్లి పట్టణం లో గాదే సత్యనారాయణ, రూరల్ మండలం తాళ్లమడ గ్రామానికి చెందిన మందలపు సుబ్బారావు ఇటీవల మరణించగా వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలసి వెళ్లి పరామర్శించారు. అలానే వేంసూరు మండలం, ధూళ్ల కొత్తూరు గ్రామానికి చేరుకొని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పలపాటి సుబ్బారావు దశదిన కర్మ కార్యక్రమం లో స్థానిక మండల నాయకులతో కలసి పాల్గొని సుబ్బారావు చిత్రపటానికి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, అవినేని శేషయ్య, కనకమేడల సత్యనారాయణ, వైరా మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మధిర టౌన్ నాయకులు, మొండితోక జైకర్, రంగశెట్టి కోటేశ్వరరావు, కొఠారి రాఘవరావు, గొడ్డేటి మాధవరావు,తన్నీరు రవి,బిఆర్ఎస్ నాయకురాలు వగ్గెలా పూజ, ములకలపల్లి మాజీ ఎంపీపీ మట్ల నాగమణి, చంద్రుగొ%శీ%డ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దారా వెంకటేశ్వరావు(బాబు), అన్నపురెడ్డిపల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్, మాజీ వైస్ ఎంపీపీ నరకుళ్ల సత్యనారాయణ, చంద్రుగొండ టౌన్ పార్టీ అధ్యక్షులు సురా వెంకటేశ్వరరావు, మండల నాయకులు, భూపతి రమేష్, వంకాయల పాటి బాబురావు, పోషం హనుమంతరావు, నల్లమల వెంకట నారాయణ,నరకుళ్ల వాసు, సిహెచ్ రామరాజు, అన్నపురెడ్డిపల్లి మండల నాయకులు భారత రాంబాబు, వీరబోయిన వెంకటేశ్వర్లు, కొత్తూరు వెంకటేశ్వరరావు, వీరబోయిన అప్పారావు, దమ్మపేట మండల కార్యదర్శి దొడ్డా రమేష్, మండల నాయకులు చీకటి రామయ్య, బేతిని నాగేశ్వరావు, మన్నెం అప్పారావు, తాటి బొజ్జి, బాల శ్రీనివాసరావు, దొడ్డా శ్రీరామ్ మూర్తి, అశ్వారావుపేట మండల బిఆర్ఎస్ నాయకులు కాసాని చంద్రమోహన్, మందపాటి రాజమోహన్ రెడ్డి కోటూరి మోహన్ యూఎస్ ప్రకాష్ రావు, సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కూసంపూడి మహేష్, యాగంటి శ్రీనివాసరావు, సత్తుపల్లి మాజీ జెడ్పీటిసి కూసంపూడి రామారావు, నాయకులు మల్లూరి అంకం రాజు, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, వినుకొండ వెంకటేశ్వరరావు, గాదే సురేష్ , వేంసూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పాల వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ పొగుట్ల వెంకటేశ్వరరావు, మారోజు సురేష్, మాజీ వైస్ ఎంపీపీ దొడ్డ వెంకట కృష్ణారెడ్డి, పుచ్చకాయల శంకర్ రెడ్డి, కంటే వెంకటేశ్వరరావు, మిరియాల ప్రసాద్, కూరపాటి చెన్నారావు మేడా వెంకటేశ్వరరావు, మందడపు అశోక్ కుమార్, లగడపాటి శ్రీను, కర్నాటి సీతారాములు, చిత్తారు ఇందుమతి, భూక్య జ్యోతి, నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, దుగ్గిదేవర యుదిస్టర్ పాల్గొన్నారు.

# పల్లెబోయిన, ధనియాకుల కుటుంబాలకు - మాజీ నామ పరామర్శ



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చ్ 31): రఘునాథపాలెం మండలం బూడిదెంపాడు గ్రామానికి చెందిన స్వతంత్ర సమరయోధులు స్వర్గీయ శేషయ్య సతీమణి పల్లె బోయిన పుల్లమ్మ పెద్దకర్మకు బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్లెబోయిన చంద్రం, వాకదాని కోటేశ్వరరావు, వాకదాని పుల్లారావు తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కామేపల్లి మండలం కొమ్మినేపల్లి పండితాపురం గ్రామానికి చెందిన ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు తండ్రి వీరయ్య ఇటీవల చనిపోయారు. ఈ సందర్భంగా నామ సోమవారం నాడు వారి స్వగృహానికి వెళ్లి వీరయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరు జీవన్ కుమార్, గొడ్డేటి మాధవరావు, రఘునాథ్ పాలెం మండలం టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వీరు నాయక్, వల్లభనేని వెంకట అప్పారావు, కాకనబోయిన నాగేశ్వరరావు, మందా రామకృష్ణ, కొత్తపల్లి వీరభద్రం, తుమ్మలపల్లి వెంకటప్పయ్య, షేక్ పాషా, మంద గురవయ్య, మల్లాది ఉదయ్ కుమార్, మంద సురేష్, కామేపల్లి మండలంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు మూడు కృష్ణ ప్రసాద్, కామేపల్లి పిఏసిఎస్ మాజీ చైర్మన్ తీర్థాల చిదంబరం, వడియాల కృష్ణారెడ్డి, మల్లంపాటి శ్రీనివాసరావు, లకావత్ భీమా, యలమద్ది అప్పారావు, చల్లా హరి, దండగల దేవేందర్ తో పాటు నామ సేవ సమితి పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా వృషభ రాజముల బండ లాగుడు పోటీలు



వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రతినిధి తెలంగాణ పత్రిక 31ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామంలో గ్రామ ఒంగోలు జాతి పశు పోషణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ స్థాయి వృషభరాజముల బండలాగుడు పోటీలు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.వ్యవసాయ సాగుకు వినియోగించే ఎద్దులతో పోటీ నిర్వహించగా గ్రామ రైతులు,పెద్దలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉల్లాసంగా ఉత్సాహ భరితంగా సాగిన పోటీలలో మొత్తం 14జట్లు పాల్గొనగా ,పొలమోని వెంకటస్వామి ఎడ్ల జత 3500 ఫీట్లు లాగి మొదటి బహుమతి గెలుపొందగా,ఛత్రపతి శివాజీ యూత్ క్లబ్ దాతలు తరపున పదివేల రూపాయలు అందించారు.ముంత కురుమయ్య ఎడ్ల జత 3459 ఫీట్లు లాగి రెండవ బహుమతి గెలుపొందగా ఒంగోలు జాతి పశు పోషణ కమిటీ ఎనిమిది వేల రూపాయలు అందచేశారు.మండ్ల వెంకటేశ్వర్ రెడ్డి ఎడ్ల జత 3297 ఫీట్లు లాగి మూడవ బహుమతి గెలుపొందగా ఉలుపాల రాఘవ రెడ్డి అయిదువేల రూపాయలు అందించారు.నంది మధుసూదన్ రెడ్డి ఎడ్ల జత3259 ఫీట్లు లాగి నాల్గవ బహుమతి గెలుపొందగా దొడ్ల కిరణ్ కుమార్ రెడ్డి మూడు వేల రూపాయలు అందించారు.లొడ్డ బాలస్వామి ఎడ్ల జత 3250 ఫీట్లు లాగి ఐదవ బహుమతి గెలుపొందగా శ్రీ కృష్ణ అగ్రికల్చర్ డ్రోన్స్ వారు రెండు వేల రూపాయలు అందచేశారు. కార్యక్రమానికి సహకరించిన దాతలకు ఒంగోలు జాతి పశు పోషణ కమిటీ వారు కృతజ్ఞతలు తెలియచేశారు.గ్రామంలోని పెద్దలు రైతులు యువకులు పాల్గొని కార్యక్రమాన్ని వీక్షించారు..

# ఏడు మంది కలిసి వివాహితపై గ్యాంగ్ రేప్

**- సామూహిక అత్యాచారానికి పాల్పడ్డ వారిపై కేసు నమోదు-విచారణ జరుపుతున్న పోలీసులు - ఘటన స్థలాన్ని పరిశీలించిన నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ, అడిషనల్ ఎస్పీ, సీఐ**





ఊరుకొండ మార్చ్ 31 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామ శివారులో గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ పరిసరాల్లో గోరం చోటు చేసుకుంది.

ప్రథమ సమాచారం ప్రకారం ఆలయ దర్శన నిమిత్తం మహబూబ్ నగర్ జిల్లా బూత్పూర్ మండలంకు చెందిన యువతి శనివారం రోజు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం దగ్గరకు రావడంజరిగింది అలాగే సాయంత్రం ఆలయంలోనే నిద్రించాలని అనుకు న్నారు. కాలకృత్యాల నిమిత్తం సమీపంలో ఉన్న గుట్ట దగ్గరికి వెళ్లడం జరిగిం ది అక్కడే ఉన్న ఏడు మంది యువతిపై బలవంతంగా అత్యాచారానికి పాల్పడ్డారని. యువతితో ఉన్న అనుచరుడుని కఠినంగా కొట్టి కట్టేసి ఆ ఏడుగురు ఆ యువతిపై అత్యాచారానికి పాల్పడ్డారని. విషయం తెలుసుకున్న పోలీసులు ఆ ఏడుగురిని అదుపులోకి తీసుకొని విచారణ జరుపుతున్నారని చెప్పారు. ఘటనా స్థలాన్ని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ, అడిషనల్ ఎస్పీ, సిఐ సందర్శించడం జరిగింది. అలాగే జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆ ఏడుగురే కాక ఇంకెవరైనా ఉన్నా గాని వారిని కూడా అదుపులో తీసుకుంటామని జిల్లా ఎస్పీ అన్నారు.అలాగే యువతి యొక్క బంగారం కూడా లాక్కున్నారని కంప్లైంట్ ఇచ్చారని. విచారణ జరుగుతుందని నిజ నిజాలు ముందు తెలుస్తాయని ఆయన అన్నారు.

# అభివృద్ధికి నోచని దళితకాలనీ

హనుమంతునిపాడు : మండల పరిధిలోని వీరరాంపురం దళితకాలనీ దశాబ్ద కాలంగా అభివృద్ధికి నోచలేదని సిపిఎం మండల నాయకుడు బడుగు వెంకటేశ్వర్లు తెలిపారు. దళితకాలనీ అభివృద్ధి గురించి నాయకులు, అధికారులు కూడా పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా బురదమయంగా మారిన వీరరాంపురం దళిత కాలనీలో స్థానికులతో కలిసి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా దళితవాడకు వెళ్లే రహదారి గుంతల మయంగా మారినట్లు తెలిపారు. చిన్నపాటి వర్షాలకే రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు తెలిపారు. రహదారిపై రెండు నుంచి మూడు అడుగుల లోతున గుంతలు ఏర్పడినట్లు తెలిపారు. రోడ్డు అభివద్ధికి పది సంవత్సరాల క్రితం శంకు స్థాపన చేసినట్లు తెలిపారు. ఐదు సంవత్సరాల క్రితం చిప్స్ తోలి వదిలేసినట్లు ఆయన తెలిపారు. కాలనీలో డ్రైనేజీ సౌకర్యం కూడా లేకపోవడంతో ఇళ్ల మధ్యలోనే నీరు నిలబడి మురికి కూపంగా తయారైనట్లు తెలిపారు. మురుగు నీరు పేరుకు పోవడంతో దుర్వాసన వెదజల్లుతున్నట్లు తెలిపారు. దోమల వ్యాప్తి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. గతంలో దళిత కాలనీకి ఆర్టిసి బస్సు వచ్చేదని, రహదారి అధ్వానంగా మారడంతో బస్సు సర్వీసు కూడా రద్దు చేసినట్లు తెలిపారు.

# తెగుళ్ల నివారణపై అవగాహన పెంచుకోవాలి

సిఎస్ పురం: పంటలపై సోకే తెగుళ్ల నివారణపై రైతులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని వ్యవసాయ శాఖ ఏడిఏ ఇవి రమణ తెలిపారు. మండలంలోని వెంగనగుంట, ఆర్కె పల్లి పంచాయతీల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో వరి పంటలో ఆకు ముడత, కాండం తొలుచు పురుగు, అగ్గి తెగులు నివారణ వంటి వాటిపై రైతులకు పూర్తి అవగాహన కల్పించారు. కంది, మినుము పంటలపై సోకే తెగులు గురించి, విత్తన శుద్ధి గురించి రైతులకు వివరించారు. సకాలంలో పురుగు మందులు వాడినట్ల యితే తెగుళ్లబారి నుంచి పంటను కాపాడుకోవచ్చునన్నారు. ముఖ్యంగా విత్తనాలు వేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది శ్రీనివాసులు, ఎం వెంకటరెడ్డి, ఏ వెంకటేశ్వర్లు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు. పీసీపల్లి: పండ్ల తోట రైతులు ప్రభుత్వం అందించే సబ్సిడీని ఉపయోగించుకోవాలని పిసిపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి షేక్ షారుఖ్ అన్నారు. మంగళ వారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని పెదఇర్లపాడు, వెంగళాయపల్లెలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షారుక్ మాట్లాడుతూ శనగ విత్తనాలు అవసరమైనవారు రైతు సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఉద్యానవన శాఖ అధికారి కుసుమ మాట్లాడుతూ 40 శాతం సబ్సిడీపై పండ్ల తోటలు, పూల మొక్కల పెంపకానికి ప్రభుత్వం రాయతీ ఇస్తుందని అన్నారు. 90 శాతం సబ్సిడీపై డ్రిప్పు అందిస్తున్నామన్నారు. రైతులు వ్యక్తిగత నీటి కుంటలు తవ్వుకునేందుకు 50 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు.

# ఉద్యోగులు-మానసిక ఆరోగ్య ప్రాధాన్యత

'ఆరోగ్యం అంటే పూర్తిగా శారీరక, మానసిక దృఢత్వం. సామాజిక శ్రేయస్సు కలిగి ఉండటం. అంతే కానీ కేవలం వ్యాధి, బలహీనత లేకపోవటం కాదు' అని ప్రపంచ ఆరోగ్య సంస్థ మొదటి డైరెక్టర్ జనరల్, ప్రఖ్యాత మానసిక శాస్త్రవేత్త, వైద్యుడు జార్జ్ బ్రోక్ చిషోల్మ్ చెప్పారు. నేటి సమాజ పరిస్థితులకు అద్దం పట్టే వాక్యమిది. చాలా మందికి శారీరక వ్యాధులకు సంబంధించిన లక్షణాలు, చికిత్సా ఎంపికలు తెలిసినప్పటికీ, వారి మానసిక ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో తెలియదు.

ప్రతి వ్యక్తీ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలి. తద్వారా పటిష్టమైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంచుకోగలుగుతారు. ఇది ఒక అంశమైతే, మానసిక ఆరోగ్యం ప్రధాన మానవ హక్కు. మానవ మనుగడలో, సామాజిక, ఆర్థిక, వ్యక్తిగత అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది.

ప్రపంచ జనాభాలో 60 శాతం మంది ఉద్యోగ రంగంలో ఉన్నారు. ఈ మేరకు ఉద్యోగ ప్రదేశాలలో మానసిక ఆరోగ్య ప్రమాదాలను గుర్తించి, నివారించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ అందరినీ హెచ్చరిస్తోంది. గత సంవత్సరం, ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి "జాతీయ పురోగతి" కోసం యువత వారానికి 70 గంటలు పని చేయాలని సూచించారు. అమెరికాలో టెస్లా వ్యవస్థాపకుడు ఎలాన్ మస్క్ మనిషి తన వృత్తిలో విజయవంతం కావడానికి వారానికి 100 గంటలు పని చేయాలని సూచించారు. కానీ దీర్ఘ కాలం విశ్రాంతి లేకుండా పని చేయటం వాస్తవానికి మానసిక, శారీరక ఆరోగ్యానికి ప్రతికూలమైనదని మానసిక శాస్త్రవేత్తల పరిశోధనలో వెల్లడైంది.

దానికి తార్కాణం ఈ మధ్య ఎర్నెస్ట్ యంగ్ కంపెనీలో ఛార్టర్డ్ అకౌంటెంట్‌గా పని చేస్తున్న 26 ఏళ్ల అన్నా సెబాస్టియన్ పెరైల్ పని ఒత్తిడి వలన మరణించటం దేశమంతా సంచలనం కలిగించింది. అదే విధంగా, మరో సంఘటనలో ఉద్యోగిని బ్యాంకులో పని చేస్తుండగా కుప్పకూలి మృతి చెందిన సంఘటన ఉత్తరప్రదేశ్ లక్నోలో జరిగింది. ఈ సంఘటనపై ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ తన ట్విట్టర్‌లో విచారం వ్యక్తం చేశారు. ప్రస్తుతం కార్పొరేటు విధానాలతో ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని విమర్శించారు. పని ఒత్తిడి గురించి ప్రభుత్వాలు, కంపెనీలు తీవ్రంగా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. నిజానికి మానవ వనరులు కోల్పోవడమనేది పూడ్చలేని లోటు. దీర్ఘకాల పని గంటలు, ఉద్యోగ సంస్థలలో అభద్రతా వాతావరణం, అణచివేత లాంటి కారణాలు ఉద్యోగుల మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి.

వ్యక్తిగత, జాతీయ అభివృద్ధికి మానసిక ఆరోగ్యం ప్రధానమైన, ప్రభావవంతమైన చోదక శక్తిగా నేషనల్ మెంటల్ హెల్త్ సర్వే (ఎన్.ఎం.హెచ్.ఎస్) భావిస్తోంది. ఎన్.ఎం.హెచ్.ఎస్ 2015-16 నివేదిక ప్రకారం, భారతదేశంలో 10.6 శాతం పెద్దలు మానసిక రుగ్మతలతో బాధపడుతున్నారు. ఇతర రుగ్మతలకు, మానసిక రుగ్మతలకు చికిత్స వ్యత్యాసం 70 శాతం నుండి 92 శాతం మధ్య ఉందని సర్వే పేర్కొంది. గ్రామీణ ప్రాంతాలు (6.9 శాతం), పట్టణేతర మెట్రో ప్రాంతాలు (4.3 శాతం)తో పోలిస్తే పట్టణ మెట్రో ప్రాంతాల్లో (13.5 శాతం) మానసిక రుగ్మతల ప్రాబల్యం ఎక్కువగా ఉంది. ఒత్తిడితో కూడిన జీవన పరిస్థితులు, ఆర్థిక అస్థిరత, ఎదిగే అవకాశాలు లేకపోవడం వల్ల పేదరికం మానసిక ఆరోగ్య ప్రమాదాన్ని ప్రభావితం చేస్తుంది. ఇవి మానసిక క్షోభను పెంచడానికి దోహదం చేస్తాయి. మానసిక ఆరోగ్యం మొత్తం శ్రేయస్సుకి ప్రాథమిక అంశం వంటిది. జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం, క్షేత్ర స్థాయిలో మానసిక ఆరోగ్య సంరక్షణలో చేసిన మెరుగుదలలను వేగవంతం చేయడానికి, వాటి ప్రభావాన్ని పెంచడానికి ప్రస్తుత కార్యక్రమంలో అంతరాలను పరిష్కరించడానికి పూనుకోవాలని సర్వే నొక్కి చెప్పింది. విధానపర మైన కొన్ని ముఖ్యమైన సిఫార్సులు కింది విధంగా ఉన్నాయి.

ప్రతి లక్ష జనాభాకు 0.75 మంది సైకియాట్రిస్టుల నుంచి ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణానికి అనుగుణంగా లక్ష జనాభాకు మానసిక వైద్యుల సంఖ్యను మూడుకు పెంచే ప్రయత్నాలను రెట్టింపు చేయాలి. ఎక్సలెన్స్ సెంటర్ల సేవలతో పాటు మానసిక ఆరోగ్య సంరక్షణ నిపుణులు, యూజర్లు తమ అవసరాలను అర్థం చేసుకోవడానికి సమగ్ర మార్గదర్శకాలను రూపొందించాలి. పీర్ సపోర్ట్ నెట్‌వర్క్‌లు, స్వయం సహాయక బృందాలు, కమ్యూనిటీ ఆధారిత పునరావాస కార్యక్రమాలను పెంపొందించడం మొదలైనవి మానసిక రుగ్మతల కుంగుబాటును తగ్గించడానికి, తమదనే భావనను పెంపొందించడానికి సహాయపడతాయి. నిర్ణయాలు తీసుకోవడం, సేవా ప్రణాళికలు, సలహా ప్రయత్నాలలో%ొ%మానసిక ఆరోగ్య సమస్యలతో వ్యక్తిగత అనుభవం ఉన్న వారిని భాగస్వాములను చేయడం ద్వారా మానసిక ఆరోగ్య సేవల వ్యక్తి-కేంద్రీకృత, రికవరీ ఓరియెంటేషన్‌ను మెరుగు పరచవచ్చు. మానసిక ఆరోగ్యం, పని దగ్గర సంబంధం కలిగి ఉండటం వలన సహాయక పని వాతావరణం మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ప్రయోజనం, స్థిరత్వాన్ని అందిస్తుంది.

మానసిక అనారోగ్యంతో వున్న వారికి సరైన మద్దతు లేకపోవడం వలన వారి ఆత్మవిశ్వాసం, పనిలో ఆనందం, పని సామర్థ్యం, ఉపాధి పొందే సామర్థ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. పేలవమైన మానసిక ఆరోగ్యం, కుంగుబాటు, ఆందోళన అనేవి%ొ% పని తీరు తగ్గడానికి, పనికి దూరంగా ఉంటానికి కారణమౌతాయి. సిబ్బంది టర్నోవర్‌పై ప్రభావం వేస్తాయి.

కార్యాలయంలో ఉద్యోగుల మానసిక ఆరోగ్య పరిస్థితులు తెలుసుకోవటం, అవగాహన కార్యక్రమాలు రూపొందించటం, సహేతుకమైన వసతిని, సాధారణ సహాయక సమావేశాలను నిర్వహించటం, తరచుగా విరామాలను షెడ్యూల్ చేయడం, లాంటి చర్యలు యాజమాన్యం తీసుకోవాలి.

కార్యాలయంలోని ఒత్తిడిని గుర్తించి వాటిని పరిష్కరించేందుకు యజమానులు నిర్వాహకులకు శిక్షణ అందించాలి. శిక్షణ పొందిన నిర్వాహకులు తమ బృందాలకు సమర్థవంతంగా మద్దతు ఇవ్వగలరు. మానసిక ఆరోగ్య ప్రమాదాలను నిరోధించే విధానాలను రూపొందించడానికి, శ్రేయస్సును ప్రోత్సహించడానికి,

మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యతనిచ్చే సహాయక కార్యాలయాలను రూపొందించడానికి ప్రభుత్వాలు, యజమానులు, ప్రతినిధి సంస్థలు కలిసి పని చేయాలి. ప్రతి ఉద్యోగి తామ స్వంత శ్రేయస్సుకు మద్దతు ఇవ్వడానికి చర్యలు తీసుకోవచ్చు. ఒత్తిడిని నిర్వహించడానికి, మానసిక ఆరోగ్యంలో మార్పులను గుర్తుంచుకోవడానికి పద్ధతులను నేర్చుకోవాలి. విశ్వసనీయ స్నేహితుడు, అవసరమైతే కుటుంబ సభ్యుడు, సహోద్యోగి, సూపర్‌వైజర్, ఆరోగ్య నిపుణుల నుండి మద్దతు కోసం సంప్రదించాలి. పని ప్రదేశం ఎప్పుడు నిశ్శబ్దాన్ని ఛేదించి, ఉద్యోగులకు మద్దతు ఇచ్చే పవిత్ర క్షేత్రం అవుతుందో, మానసిక ఆరోగ్యం గురించి సంభాషణలు జరుగుతాయో, అప్పుడు ప్రపంచ మానసిక ఆరోగ్య సమాఖ్య వారు నినదించిన "పని ప్రదేశంలో మానసిక ఆరోగ్య ప్రాధాన్యత" సందేశానికి సార్థకత చేకూరుతుంది.

## ఆహార భద్రత కాంగ్రెస్ కే సాధ్యం

# శాశ్వతంగా సన్న బియ్యం పథకం

### - కడుపునిండా అన్నం పెట్టడమే కాంగ్రెస్ సంకల్పం -



వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చ్ 31 తెలంగాణ పత్రిక: తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం బడుగుల పార్టీగా ఇందిరమ్మ పాలన నుంచి మొదలుకుంటే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రాష్ట్ర ప్రజలకు శాశ్వతంగా ఆహార భద్రత పథకాన్ని ప్రవేశపెట్టి రేషన్ షాపుల ద్వారా ఉచితంగా ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం చరిత్రలో నిలిచిపోయిందని వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ అన్నారు, రాష్ట్రవ్యాప్తంగా నిరుపేదలకు పిడిఎఫ్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఉగాది పండుగ రోజు హుజూరాబాద్ లో ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టి ఏప్రిల్ ఒకటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా దాదాపు మూడు కోట్ల మంది తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు దొడ్డు బియ్యం బదులు సన్న బియ్యం పంపిణీ చేయడం అదృష్టంగా భావిస్తున్నామని ఆయన ఆనందాన్ని హర్షం వ్యక్తం చేశారు, రాష్ట్రంలో మొత్తం 89. 73 లక్షల తెల్ల రేషన్ కార్డులు కలిగిన దాదాపు 2,8 కోట్ల మంది లబ్ధిదారులు అదేవిధంగా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 30 లక్షల కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయడం వల్ల మొత్తం సంఖ్య 3,10 కోట్లకు చేరిందని వీరికి అందరికీ ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ జరుగుతుందని ఆయన పేర్కొన్నారు, ముఖ్యంగా ఈ పథకం శాశ్వతంగా కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తుందని శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు, అంతేకాక గతంలో పది సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు దొడ్డు బియ్యంతో దోపిడీ చేసిందని రేషన్ షాపుల్లో దొడ్డు బియ్యం అక్రమంగా బ్లాక్ మార్కెట్కు తరలిపోయిన కూడా పట్టించుకోలేదని కిలో పది రూపాయల నుంచి 20 రూపాయల వరకు అప్పటి ప్రభుత్వంలో దొడ్డు బియ్యం బ్రోకర్లు దళారులు కొనుగోలు చేసి రైస్ మిల్లు లో రీసైక్లింగ్ చేసిన ఘనత టీఆర్ఎస్ పార్టీకి దక్కి అన్నారు, అప్పటి దొడ్డు బియ్యం పంపిణీ వల్ల ప్రతినెల పదివేల కోట్ల రూపాయల నష్టం ప్రభుత్వానికి వాటిల్లుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం గమనించి ధనవంతులు శ్రీమంతులు తింటున్న సన్నబియాని పేద ప్రజలకు ఎందుకు ఇవ్వకూడదని పేద ప్రజల కష్టాలు నష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర ఎక్సైజ్ పర్యటక శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు తో పాటు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి రాష్ట్రంలోని మంత్రివర్గం లోని ప్రతి నియోజకవర్గంలోని శాసనసభ్యులు ప్రజలకు దొడ్డు బియ్యం పూర్తిగా రద్దు చేస్తూ సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నరని ఆయన పేర్కొన్నారు, యాసంగి కాలంలో సన్న వరి ధాన్యాన్ని పండించాలని రైతులను ప్రోత్సహించి పండించిన సన్న వడ్లకు గిట్టుబాటు ధరతో పాటు అదనంగా క్వింటాలకు 500 రూపాయల బోనస్ చెల్లించి సన్నరకం వడ్లను పండించడం వల్ల దాదాపు రాష్ట్రవ్యాప్తంగా 24 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని ప్రభుత్వం స్వీకరించిందని ఆయన పేర్కొన్నారు, వరి ధాన్యం పంట రాష్ట్రంలో విపరీతంగా రైతులు పండించడం వల్లనే సన్న బియ్యం పంపిణీ ప్రభుత్వం చేపట్టిందని ఈ పథకాన్ని శాశ్వతంగా అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతిపక్ష పార్టీలు స్వీకరించి ప్రభుత్వానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు, సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో పాటు వనపర్తి శాసనసభ్యులు పూడి మెగా రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,

# బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి గద్వాల్ జిల్లాలో నిప్పు పెట్టటం చాలా బాధాకరం దుండగులను వెంటనే శిక్షించాలి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చ్ 31):-తెలంగాణ రాష్ట్రంలో గద్వాల జిల్లాలో కేటీ దొడ్డి మండలం తీర్పు చేయడం గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు చేసేందుకు దళిత వర్గం ప్రయత్నం చేయగా మరొక వర్గం ఇక్కడ విగ్రహం పెట్టొద్దని అడ్డుకున్నారు అంబేద్కర్ విగ్రహం లో మాకు ఇబ్బంది అని గ్రామస్తులు అంబేద్కర్ విగ్రహంపై పెట్రోల్ పోసి నిప్పంటించారు ఈ ఘటనలో విగ్రహంతో పాటు ఎస్సైకి కూడా నిప్పుకోవడం బాధాకరమైన విషయం ఈ సంఘటన ప్రతి ఒక్కరు ఖండించాలనిమాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి పేరం మల్లయ్య ఖండించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం అడ్డుకోవడం అవివేకం ప్రపంచమంతా గర్విస్తున్న సమయంలో ఆ మేధావులు కొనియాడుతుంటే కొంతమంది మూరు?లు వికృత చేష్టలు చేస్తున్నారు ఇలాంటి సంఘటనలు చేసేవారిని కఠినంగా శిక్షించాలని ఇలాంటివి మరల పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్



చేశారు మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శ పేరం మల్లయ్య, దుండగులను వెంటనే శిక్షించాలని కరాటే వేణు ఇటువంటివి మరోసారి జరగకుండా ఉండాలని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నారు

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలి..

### - నియంతలాగా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి నిర్బంధాన్ని ప్రయోగిస్తూ అక్రమ అరెస్టులు చేస్తే ఊరుకునేది లేదు..- వేలం వేస్తున్న భూములలో జేసీబీలను, బుల్డోజర్లను వెనక్కి పంపాలి- ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బయ్యా అభిమన్యు డిమాండ్

కొత్తగూడెం టౌన్ మార్చి 31( తెలంగాణ పత్రిక) భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హెచ్ సి యు లో విద్యార్థుల అరెస్టులను వ్యతిరేకిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయ్యా అభిమన్యు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామ్ చరణ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని లేకుండా చేసిందని, నియంతృత్వాన్ని, అహంకారాన్ని ప్రదర్శించిందని ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు అంతకంటే ఎక్కువగా తెలంగాణ రాష్ట్రంలో నిర్బంధాన్ని , అహంకారన్ని ప్రదర్శిస్తున్నారు. దానిలో భాగంగానే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములని కర్పొరేట్ సంస్థలకు వేలం వేయాలనే నిర్ణయాన్ని తీసుకున్నారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గత పది రోజులుగా విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారు. ఈ ఆందోళనలు చేస్తున్న విద్యార్థుల పట్ల అలాగే యూనివర్సిటీ భూములు తీసుకోవద్దని డిమాండ్ చేస్తున్న సమాజం పట్ల అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు అత్యంత దురుత్సాహకరమైన రీతిలో వ్యవహరించి వాఖ్యలు చేశారు. ఈ రోజు ఆ నాలుగు వందల ఎకరాలలో ఏమీ లేదని నిరూపించుకోవటం కోసం అక్కడున్న ఫారెస్టును తొలగించి భూములన్నింటినీ హద్దులు లేకుండా చెరిపివేయాలనే పేరుతో జీవవైవిద్యాన్ని దెబ్బతీసేందుకు, మొక్కలను తొలగించటం కోసం జేసీబీలను బుల్డోజర్లను తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా పోలీసు బలగాలను దింపి, బారీగేట్లను ఏర్పాటు చేయటంతో విద్యార్థులు తమ భూములను కాపాడుకోవటం కోసం ఆందోళన చేస్తున్న వారిని అరెస్టు చేసి సుమారు 60 మందికి పైగా రాయ్‌దుర్గ్, మాధాపూర్, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లకు తరలించారు. వారితో పాటు మరో 200 మందిని అరెస్టు చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇది అత్యంత అవమానకరమైన ఘటన. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని ఎవరైనా వచ్చి ముఖ్యమంత్రిని కలిసి సమస్యలు చెప్పుకోవచ్చని



అసెంబ్లీలో ప్రకటించిన రేవంత్ రెడ్డి ఈ రోజు విద్యార్థులని చూడకుండా అమ్మాయిలని చూడకుండా గాయాలు చేసి, లాక్కుని పోయి, నిర్బంధాన్ని ప్రయోగిస్తూ పోలీసులు పిడిగుద్దులు గుద్దుతూ వ్యాన్లలో ఎత్తేవేస్తూ అరెస్టు చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈచర్యలు చేయటమంటేనే ప్రజాస్వామ్యం లేకుండా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నట్లు అనిపిస్తుంది. తక్షణమే ఈ చర్యలను రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి. యూనివర్సిటీలో దింపిన పోలీస్ బలగాలను వెనక్కి పిలిపించాలి. జేసీబీ, బుల్డోజర్లను అక్కడి నుండి ఖాళీ చేయించాలి. హెచ్‌సీయూకు చెందిన భూముల వేలాన్ని అపాలని డిమాండ్ చేస్తున్నాము. తక్షణమే అరెస్టు చేసిన విద్యార్థులను బేషరతుగా విడిదల చేయాలని లేని పక్షంలో విద్యార్థుల తరపున ముఖ్యమంత్రి ఇంటిని కూడా ముట్టడిస్తామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము. ఈ ఘటనలనీ, నిర్బంధాలనీ, నియంతృత్వాన్ని ప్రజాస్వామికవాదులు, మేధావులు, విద్యార్థులు ఖండించాలని కోరుతున్నాము... ఈ కార్యక్రమంలో కొత్తగూడెం స్థానిక ఎస్ఎఫ్ఐ నాయకులు ఉదయ్, తనుజ్, బాలకృష్ణ, వేణు, దిలీప్, వంశీ, రవి, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్పత్తి వ్యయం.. సింగరేణిపై భారం

భూపాలపల్లి:కేటీకే 5వ గని ఆవరణలో రవాణాకు సిద్ధంగా సింగరేణి బొగ్గు సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి వ్యయం రోజురోజుకు పెరుగుతోంది.. కోల్ ఇండియా సంస్థలైన మహానది కోల్‌ఫీల్డ్స్(ఒడిశా),వెస్టర్న్ కో ల్‌ఫీల్డ్స్ (మహారాష్ట్ర) కన్నా సింగరేణిసంస్థలో ఉత్పత్తిచేసే బొగ్గు ధర అధికంగా ఉంటోంది. రవాణా ఛార్జీల భారం కారణంగా రాష్ట్రంతో పాటు పలు దక్షిణాది విద్యుత్తు సంస్థలు సింగరేణిపైనే ఆధారపడుతున్నాయి. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోకుంటే భవిష్యత్తులో సింగరేణి మనుగడపై ప్రభావం పడొచ్చనే అభిప్రాయం సంబంధిత అధికారవర్గాల్లో వ్యక్తమ వుతోంది. దీంతో పాటు గనుల్లోకి త్వరలో ప్రైవేటు సంస్థలు ప్రవేశించనున్న తరుణంలో సింగరేణికి మరింత పోటీ ఎదురుకానుంది.

వచ్చే ఐదారేళ్లలో ఉత్పత్తి వ్యయాన్ని గణనీయంగా తగ్గించుకోక తప్పదనే వాదన వినిపిస్తోంది.. ప్రస్తుతం ఈ అంశం అన్ని కోల్‌బెల్ట్ ఏరియాల్లో చర్చనీయాంశంగా మారింది. కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు బొగ్గు బ్లాకులను కట్టబెట్టే అంశం కార్మికుల అభద్రతాభావానికి కారణమవుతోంది. ఈ క్రమంలోనే అన్ని కోల్ బెల్ట్ ఏరియాల్లో కార్మికులు, అధికారులు నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని ఇటీవల సింగరేణి ఎండీ బలరాం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.



# ప్రజారోగ్యంతో చెలగాటం..




భద్రాద్రి: వాటర్ శుద్ది ప్లాంట్ నుంచి కొనుగోలు చేస్తున్న త్రాగునీటి వినియోగం నేడు సర్వసాధారణమైంది ఆరోగ్య రక్షణ దృశ్య ప్రజలు తమ దైనందిన జీవితంలో దీన్ని భాగంగా చేసుకుంటున్నారు దాదాపు ప్రతి పల్లెలో కూడాప్లాంట్ వెలిశాయి కొన్నిచోట్ల నీటితోపా టు అనారోగ్యాన్ని కొనుక్కొని వస్తున్నామని విషయాన్ని ప్రజలు గ్రహించడం లేదు మండలంలో కొందరు నిర్వాహకులు నిబంధనలు తెలియదు ప్రజారోగ్యంతో చెలగాట మాడు తున్నారు నిబంధనలు పాటించకుండా వ్యాపారం చేస్తున్నారు వేసవిలో మంచి నీటి వినియోగం ఎక్కువగా ఉండడంతో మణుగూరు పరిసర ప్రాంతాల్లో ప్రస్తుత నీటి వ్యాపారం జోరుగా సాగుతుంది డబ్బాను పట్టణంలో పల్లెల్లో10 నుంచి 15 రూపాయల వరకు విక్రయిస్తున్నారు మణు గూరులో సుమారు 25 కు పైగా మినరల్ వాటర్ ప్లాంట్ లు ఉ న్నాయివీటిల్లో చాలా వాటికి అనుమతులు లేవు గతంలో నిర్వాహ కులే ఇంటింటికి క్యాన్లు సరఫరా చేసేవారు అలవాటు పడిన తర్వాత చాలాచోట్ల ప్రజలే ప్లాంట్ల వద్దకు వెళ్లి మంచినీరును తీసుకొచ్చుకుం టున్నారు. తాగునీటి సిద్ది ప్లాంట్ నిర్వాహకులు శుద్ధ జలం ప్లాంట్లు ఏర్పాటుకు బి ఐ ఎస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్) అనుమతి తప్పనిసరి క్రమబద్దీకరించుకోవాలి ప్లాంట్ ఏర్పాటు కోసం పక్కా భవనం ఉండాలి ఎటు చూసినా 15 అడుగుల వైశాల్యంతో విశాల గది ఏర్పాటు చేసుకోవాలి నిత్యం గోరువెచ్చని నీటితో క్యాన్లను శుభ్రం చేయాలి నీటిని నింపేందుకు శుద్ధికి వేరువేరు యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలి శుద్ధి కోసం రసాయనాలు మోతా దుని కలిపేందుకు రెండు ప్రయోగశాలలో తప్పనిసరి ఇందులో రసాయన శాస్త్రం,మైక్రో బయాలజీలో పీజీ పూర్తి చేసిన ఇద్దరు నిపుణులు ని యమించాలి ప్రత్యేక రిజిస్టర్ నిర్వహిస్తూ అందులో నీటి పరీక్ష వివరాలు పొందపరచాలి ఆరు నెలలకోసారి ప్రయోగశా లలో శుద్ధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి కానీజిల్లాలో వేళ్ళ మీద లెక్కించగలిగే సంఖ్యలో ప్లాంట్లకే బిఎస్ఐ అనుమతులు ఉన్నాయి చాలా చోట్ల ఒకే గదిలో ప్లాంట్ నిర్వహిస్తున్నారు మండలం లో ఎక్కడ కూడా గోరువె చ్చనిటిని శుభ్రతకు ఉపయోగించడం లేదు ఫిల్లింగ్ ప్యూరిఫైడ్ కు అన్నిచోట్ల రెండుట్యాంకులు ఉన్నాయి ప్రయోగశాల నిపుణుల మాట నుంచి చేతికిఅందినంత పరిమాణంలో రసాయనాలు కలుపుతున్నారు రిజిస్ట ర్లు నిర్వహణ ఎక్కడ అమలు కావడం లేదు. పర్యవేక్షణ కొరడంటం తో ఆరు నెలలకు ఒకసారి పరీక్షలు జాడే కరువైంది.

# కాలం అనంతం.. భూమి విశాలం



ఆధునిక మానవుడు అవనీతలంపై అవతరించిన నాటి నుండి కాలానికి ఎదురీదాలని ఎన్నెన్ని సాహసాలు చేస్తూ వచ్చాడో చెప్పలేము. ఎక్కడో తూర్పు ఆఫ్రికా నుంచి తెరలు తెరలుగా, గుంపులు గుంపులుగా మహా నదీనదాలు, సాగరాలు దాటుకుంటూ భూమండలం అంతా విస్తరించిన అతని తెగువనూ, పట్టుదలనూ తలచుకుంటే మనల్ని సంభ్రమాశ్చర్యాలే కాదు, ఉత్తేజోద్వేగాలూ చుట్టుముడతాయి. ఆధునిక మానవుడి ఊహకైనా అందని విషయమిది. చాలామందికి ఒప్పుకో బుద్ధెయ్యదు గానీ వాస్తవం వాస్తవమే! అక్షరాలా ఆఫ్రికా మనందరికీ పుట్టిల్లు!

మూడు లక్షల ఏళ్ల నుంచి మన హోమోసేపియన్ల ప్రయాణం ఇలా ఎక్కడి నుంచి ఎక్కడెక్కడికో కొనసాగుతూనే వుంది. ఇప్పటికీ ఒక్క మన దేశం నుంచే 1.40 కోట్ల మంది విదేశాల్లో పని చేస్తున్నారంటే ఈ ఒరవడి ఎంత తీవ్రమైందో, సహజమైందో చెప్పనక్కరలేదు. గత పదేళ్లలో పద్దెనిమిది లక్షల మంది దేశ పౌరసత్వం వదులు కొన్నారంటే లోకం ఎటువైపు పయనిస్తోందో తెలుస్తూనే వుంది. మధ్యలో ఎన్ని అవాంతరాలో, వాటి నుంచి ఎన్ని అనుభవాలో ఎన్ని సాహసాలో, వాటి వెంట ఎన్ని విజయాలో, విలయాలో ఇవిగాక ఎన్ని ప్రాకృతిక విపత్తులో సామాజిక విప్లవాలో దీన్నంతా "చరిత్ర" అనుకుంటే ఇందు నుంచి ఏ ఒక్కరిని విడదీసి చూడలేము. గుంపులని, తెగలని, జాతులని, కులాలని, మతాలని, సంస్కృతులని, దేశాల్ని మనల్ని మనం ఎంత విడదీసుకున్నా లోతుల్లోకి పోతే మనమంతా కలిసే ఈ చరిత్రను నిర్మించుకున్నాం. మనలో ఒకరు భీరులూ లేరు, మరొకరు మహా వీరులూ లేరు. ఒకరు పరాజితులు, ఇంకొకరు విజేతలు కూడా లేరు. విస్తరణలో, వెతుకులాటలో తప్ప వీటిలో ఆక్రమణలూ లేవు అధిపత్యాలూ లేవు. ఏది మంచో ఏది చెడ్డో విడదీయలేము. ఏది పురోగమనమో, ఏది తిరోగమనమో చెప్పలేము. ఏది అభివృద్ధో, ఏది కాదో తీర్పునివ్వ లేము. మనం స్తబ్దంగానే వున్నామో, పరిగెత్తుతున్నామో అర్థం కాదు. మన కళ్ళ ముందే మహా నాగరికతలు కనుమరుగయ్యాయి. నియంతలూ, చక్రవర్తులూ అనామకులయ్యారు. తత్వవేత్తలు కాలం చెల్లిన వాళ్ళయ్యారు. వాస్తవంగా గోచరిస్తున్నది ఒక్కటే కాల ప్రవాహం! అన్నిటినీ, అందరినీ గర్భస్థం చేసుకోగల అనంత కాల ప్రవాహం. ఈ మహా ప్రయాణంలో అక్కడక్కడ మజిలీలు. అప్పుడప్పుడు మలుపులు. ఇవే మనకు మిగిలిన కొండ గుర్తులు. వాటి చుట్టూనే మనం భ్రమిస్తుంటాం. అడపాదడపా ఆవేశపడుతుంటాం. మధ్య మధ్యలో నిరాశ చెందుతుంటాం. ఉత్తేజాల నిర్వేదాల ఉయ్యాలలో ఈ చివరకు ఆ చివరకు ఊగుతుంటాం. "ఏవి తల్లీ నిరుడు కురిసిన హిమ సమూహములు" అంటూ వేదనా గీతికలు పాడుతుంటాం. అయినా మనిషికి అంతర్గతంగా ఏ ప్రాణికి లేని అవసరాలున్నాయి. జ్ఞాన తృష్ణ వుంది. అన్వేషణా దాహం వుంది. వాటికి తోడుగా సాహసాలు, త్యాగాలు వున్నాయి. అన్నిటి కంటే మించి అత్యద్భుతమైన ఉమ్మడితనం వుంది. ఇచ్చి పుచ్చుకోవడాలున్నాయి. శాస్త్ర సాంకేతిక రంగాల్లో విప్లవం విస్తరిస్తున్న కొద్దీ, మనిషి జోక్యానికి హద్దులు అంతరిస్తున్న కొద్దీ మానవుడిలో కాలాన్ని సవాలు చేయగల నన్న ధీమా పెరుగుతోంది.